ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

గురువారము, మార్చి 21, 2002

11శా. స. VII స. వాల్యూం -- IV నంబరు -- 4

శకసంవత్సరము - 1923, ఫాల్గుణం - 30

## THURSDAY, THE 21st MARCH, 2002

**11 L.A. VII S. VOL-- IV No. - 4**

30 - PHALGUN , 1923 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్  శాసనసభ
# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి  బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ కె. జయరాం |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ కె. హరిబాబు |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ  ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ డి . నరసింహులు |
| | | శ్రీ జి . నారాయణరెడ్డి |
| | | కుమారి బి.కె.ఆర్.లక్ష్మి |
| | | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ యం .పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( ఏడవ సమావేశము : ఇరవై రెండవ రోజు )

**గురువారము, మార్చి 21, 2002**

సభ ఉ. గం. **8 .30** ని. లకు సమావేశమైంది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

విషయ సూచిక


1. నక్షత్ర పు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

3. జీరో అవర్

4. అర్జీల సమర్పణ

5. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయము
   చిత్తూరు సహకార పాలడైరీ మూసివేత గురించి

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### గిరిజన కుటుంబాలకోసం అభివృద్ధి

ప్రశ్న నెం .207(4214)

శ్రీ డి.ఉమామహేశ్వరరావు(నందిగామ) - గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా?

అ. అటవీ ప్రాంతాలలో నివసుస్తూ తమ జీవనోపాధికోసం అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు ఉపాధిని కోల్పోయే ప్రమాదాన్ని ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;
ఆ. ఇటీవల కాలంలో అటవీ ఉత్పత్తుల సేకరణను దాదాపుగా నిలిపివేయడంవల్ల వేలాది గిరిజన కుటుంబాలు అడవులను తప్పనిసరిగా వదిలి వెళాల్సి రావడంతో గిరిజన కుటుంబాలు పట్టణాలకు వలస పోవల్సి వస్తున్న విషయం వాస్తవమేనా;
ఇ. అయినచో, గిరిజన కుటుంబాలకు సహాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలేవి?

**గిరిజన సంక్షేమ శాఖ మాత్యులు ( శ్రీమతి ఎం . మణికుమారి)**

అ. లేదండీ.
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు(ఎల్లవరం): అధ్యక్షా, ఈ అటవి ఉత్పత్తుల విషయానికి వచ్చినప్పుడు గిరిజనుల దగ్గర నుంచి కొనుగోలు చేయవలసిన అవసరం వుంది. 2000-2001, 2001-2002 అటవి ఉత్పత్తిలు ఎన్ని కోట్ల రూపాయలు విలువవైన చింతపండు కొనుగోలు చేశారు. కోల్డు స్టోరేజిలో మీరు ఎక్కడ నిలవచేశారు. గోడౌన్సుకు అద్దె రూపేణా ఎంత చెల్లిస్తున్నారు? కొండచీపుర్లు, తేనే, విప్పపువ్వు ఈ అటవి ఉత్పత్తులు కొనుగోలు చేసి మార్కెటింగ్ చేయవలసిన అవసరం వుంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం చింతపండు కొనుగోలు చేసి అది అమ్మకుండా గోడౌన్సులో నిలవ చేసి కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారు. గౌరవ మంత్రి మణికుమారి గారు 4 కోట్ల రూపాయలు చింతపండులో నష్టంవచ్చిందని ఒక పేపరు స్టేటుమెంటు ఇచ్చారు. ( సభలో పత్రికా ప్రకటన చూపించారు) ఆ ప్రక్కనే విద్యాసాగరరావు, ఎం .డి. నష్టం 2 కోట్ల రూపాయలు వచ్చిందని వారు కూడా స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. 1994-95 లో 22 వేల క్వింటాళ్ల చిల్లగింజలు కొని గోడౌన్సులో పెట్టారు. అటవి ఉత్పత్తులు కొనుగోలు చేసి గోడౌన్సులో నిల్వచేసి, గోడౌన్సు, కోల్డు స్టోరేజి యజమానులకు విపరీతంగా సొమ్ము చెల్లిస్తున్నారు, తప్ప మార్కెటింగ్ చేయడం లేదు. ఈ సంవత్సరం చింతపండు సీజన్ వచ్చింది గిరిజన కార్పొరేషన్ కూడా కొనలేదు. దీనివల్ల గిరిజనులు చాలా నష్టపోతున్నారు. ఈ నష్టాలను అధికమించడానికి ఏ రకమైన చర్యలు తీసుకొంటారో స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం):అధ్యక్షా, గిరిజనులకు అటవి ఉత్పత్తుల మీద జీవనాధారం తప్ప ఎటువంటిది లేదు. అటవి ఉత్పత్తులు 26 వస్తువులు వుంటే సేకరణ రేట్లు గత రెండు సంవత్సరాల నుంచి ఉన్న రేట్లు తప్ప కొత్తగా ఏమి లేదు.ఈ రోజు చింతపండు బయట 26 రూపాయలకు అమ్ముతుంటే 8, 10, 12 రూపాయలకు కూడా జిసిసి కొనడం లేదు. ఇట్లా ఇప్పబద్ద చూస్తే 4,6 రూపాయలకు కొంటే ప్రయివేటు వ్యాపారస్థలు 10 రూపాయలకు అమ్మే పరిస్థితి వుంది. గిరిజనులు సేకరించే అటవి ఉత్పత్తులు దళారులపాలై అయ్యే పరిస్థితి వుంది. ఇవాళ అడవితల్లిని నమ్ముకొని జీవిస్తున గిరిజనులు జీవనోపాధి ప్రధానంగా అటవి ఫలసాయం మీదే. గిరిజనులు దుంపలు, తేనే, పుట్టతేనె ఇప్పపువ్వు సేకరించేటప్పుడు అటవి జంతువుల బారినపడి చనిపోయిన వారికిఇంతవరకు ప్రభుత్వం సహాయం చేయలేదు. రెక్కాడితేగాని డొక్కాడని అటువంటి

గిరిజనులు అటవి ఉత్పత్తుల సేకరణలో వన్యమృగాల బారినపడి 10 మంది చనిపోయారు. అటవి ఉత్పత్తులకు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రేట్లు పెంచడంలో ప్రభుత్వం వైఫల్యం చెందుతుంది. వాటిని ఖచ్చితంగా పెంచాలి. కొనుగోలు కూడా సక్రమంగా జరగడం లేదు. నా నియోజకవర్గంలో జీడికుప్పలలో ఉన్నటువంటి కొండరెడ్లు 30,40 కిలోమీటర్లు లాంచీలలో తీసుకొని వెళ్ల అమ్మే పరిస్థితి వుంది.

శ్రీ జి.జైపాల్‌యాదవ్(కల్వకుర్తి): అధ్యక్షా, మాది నల్లమల అటవీ ప్రాంతానికి సంబంధించినది. కొల్లాపూర్, నాగర్‌కర్నూలు, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలలో ఎక్కువ సంఖ్యలో గిరిజనులు, చెంచులు చిన్న చిన్న గ్రామాలలో (అక్కడ పెంటలు అంటారు) ఏర్పాటు చేసుకొని అటవి ఉత్పత్తులపైనే జీవనం కొనసాగిస్తున్నారు. వారికి వేరే వ్యవసాయం లాంటి వృత్తులు లేవు, చింతపండు, కుంకుడుకాయలు, తేనే, ఇప్పపువ్వు, అటవి ఉత్పత్తులు దొరుకుతాయి. మున్ననూరులో మాడా ఆఫీసు ఉన్నది . అక్కడ వారికి స్టోరు, ప్రొక్యూరుమెంటు సెంటర్సు ఏర్పాటు చేసి వారు సేకరించిన వస్తువులను అమ్ముకొనే పరిస్థితి కల్పించాలి. లేకపోతే మధ్యదళారీలు వారి వస్తువులను సగం ధరకు కూడా కొనకుండా మోసం చేసే పరిస్థితులు చాలావరకు ఉన్నాయి. గిరిజనుల కొరకు ఏర్పాటు చేసిన ప్రొక్యూరుమెంటు సెంటర్సును బలోపేతం చేయాలి. గిరిజనులకు సక్రమమైన రేటు వచ్చే విధంగా వారికి అవకాశం కల్పించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావు(బుగ్గారం): అధ్యక్షా, మా ప్రాంతంలో అడవులు విపరీతంగా ఉన్నాయి, ఇప్పుడు గిరిజనుల దగ్గర వస్తువులు కొంటున్నారు. వారు కోల్డు స్టోరేజిలో పెట్టిన నిల్వలు ఎంత? వీళ్ల ఇచ్చిన డబ్బు ఎంత? ఆ వివరాలు అన్నీ చెప్పాలి, గిరిజనులు లక్క తీసుకొనివస్తే , దళారులు కొంటున్నారు. లక్క కొనే దానికి కూడా ప్రయత్నం చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం):అధ్యక్షా, సీతంపేట , పార్వతిపురం, ఐటిడిఏలు, గత 2,3 సంవత్సరాల నుంచి గిరిజనుల యొక్క అటవి ఉత్పత్తులు కొని నిల్వ చేశారు. ఇంతవరకు బయట వ్యాపారస్థులకు అమ్మకపోవడంవల్ల గిరిజనులకు సకాలంలో డబ్బులు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. గిరిజనులకు ఎంత డబ్బు బకాయిలు ఉన్నారు. ఈ సంవత్సరం మళ్లీ అటవి ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ఈ సంవత్సరం కొనుగోలు చేసే ఆలోచన వుందా? కొనుగోలు చేస్తే ఎప్పటి నుంచి ప్రారంభిస్తారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీమతి ఎం .మణికుమారి: అధ్యక్షా, 11 కోల్డు స్టోరేజిలలో చింతపండు నిల్వవుంచడం జరిగింది. లక్షా 46 వేల క్వింటాళ్లు పిక్క తీసిన చింతపండు కొనడం జరిగింది. అదే విధంగా 31 వేల 283 క్వింటాళ్లు అమ్మడం జరిగింది. మార్కెటులో తక్కువ రేటు ఉండడంవల్ల ఎక్కువ చింతపండును అమ్మలేకపోయాము అని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. విప్పగింజలు 6,10 రూపాయలకు అమ్మడం జరుగుతుంది. విప్పపువ్వు కిలో 479 పైసలు కొని 489 పైసలకు అమ్మడం జరుగుతుంది. 1999-2000 లో చింతపండును 750 పైసలకు తీసుకోవడం జరిగింది. దానిని మార్కెటులో 4, 6 రూపాయలకు అమ్మడం జరిగింది. అదే విధంగా 2001-02, 6 రూపాయల చొప్పున తీసుకున్నాము, 2002-03లో 350, 4 రూపాయలకు చొప్పున కొనడం జరుగుతోంది. ఇప్పటికే 12 కోట్ల రూపాయల విలవగల అటవి ఉత్పత్తులు కొనుగోలు చేయడం జరిగింది.
ఉ.8.40

అడవులలో చనిపోయిన గిరిజనులకు రూ.50,000 చొప్పున ఇవ్వటం జరుగుతోంది. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తులను సరసమైన ధరకు తీసుకోవటం జరుగుతోంది. గిరిజన సహకారసంఘాల ద్వారా గిరిజనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయటం జరుగుతోంది.

# టి.టి.డి. ఆధ్వర్యంలో ప్రజాసేవా కార్యక్రమాలు

ప్రశ్న నెం.208 (4698)

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల)- గౌరవనీయులైన దేవాదాయశాఖామంత్రిగారు, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఏవేని ప్రజా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందా?
ఆ) ఈ కార్యక్రమాలను రాష్ట్రమంతటా విస్తరింపచేయడమవుతుందా? లేదా వాటిని నిర్దిష్ట ప్రదేశానికే పరిమితం చేయడం జరుగుతుందా?
ఇ) వాటికి సంబంధించిన వివరాలు, వాటికి కేటాయించాలని అనుకుంటున్న మొత్తం ఎంత?

**దేవాదాయశాఖామంత్రి (శ్రీ డి. శివరామరాజు) :**

అ) అవునండి.
ఆ) పరిశీలనలో ఉన్నది.
ఇ) ఆవశ్యకతకు లోబడి నిధుల కేటాయింపు ఉంటుంది.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: తిరుమల తిరుపతి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకునే భక్తుల అన్నదానం కోసం ఈనాటివరకు రూ.90 కోట్ల మూలధనాన్ని సేకరించి అన్నదాన ట్రస్ట్‌ను ఏర్పాటుచేసినట్లే లైఫ్ త్రెటెనింగ్ డిసీజెస్ చికిత్స కొరకు ప్రాణదాత ట్రస్ట్ ఏర్పాటుచేశారా? అది వాస్తవమా? ఇందుకోసం ఎంత మూలధనాన్ని సేకరించాలనుకున్నారు? దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న వెంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ స్విమ్స్ నిర్వహణ కోసం ఏటా ఎంత ఖర్చుపెడుతున్నారు? అందులో ప్రతియేడు దరిదాపు ఎంతమంది రోగులు చికిత్స పొందుతున్నారు? బాలాజీ వికలాంగుల సేవా సంస్థ (బర్డ్)లో ప్రతియేడు రమారమా ఎంతమంది వికలాంగులు చికిత్స పొందుతున్నారు? వీటికోసం ఎంత ఖర్చుపెడుతున్నారు? తిరుపతిలోని అక్కరాయపల్లిలోని లెప్రసి హోమ్ సక్రమంగా నిర్వహించబడుతున్నదా? రాష్ట్రంలోగాని, రాష్ట్రేతర ప్రాంతాల్లోగాని దేవస్థానంవారి ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎన్ని ఉన్నాయి? వాటి నిర్వహణ కోసం ఏటా ఎంత ఖర్చుపెడుతున్నారు? ధర్మప్రచార కార్యక్రమాలతోపాటు భవిష్యత్తులో దేవస్థానంవారు ఏవైనా ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టబోతున్నారా? అవి ఏమిటి? నా ఉద్దేశ్యంలో దైవభక్తి, దైవభీతి కలిగినవారినే దేవదాయశాఖామంత్రిగా నియమిస్తారు. గౌరవ మంత్రిగారు నేను ఇప్పుడు చెప్పబోయే నగ్న సత్యాన్ని అంగీకరిస్తారా? స్వామివారి కొలువులో దరిదాపు 13,500 మంది రెగ్యులర్ ఉద్యోగస్తులు ఉన్నారు. నాకు తెలిసి వారివారి కేడర్‌లనుబట్టి భక్తులు సమర్పించిన స్వామివారి సొమ్ముతో ప్రభుత్వోద్యోగులకంటే ఎక్కువ జీతాలు వారు తీసుకుంటున్నారు. పుట్టపర్తిలో వాలంటీర్లు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అత్యంత క్రమశిక్షణతో పనిచేస్తుంటే టి.టి.డి. ఎంప్లాయీస్ అధిక మొత్తాలలో జీతాలు తీసుకుంటూ స్వామివారి సేవచేయకుండా ధార్మిక, ఆధ్యాత్మిక చింతనను కోల్పోయి భక్తులపట్ల అభ్యంతరకరంగా ప్రవర్తిస్తూ విధి నిర్వహణలో ఏమాత్రం డెడికేషన్, ఇన్‌వాల్వ్‌మెంట్ లేకుండా ప్రవర్తిస్తున్నారు. దీనినే "volunteer acts, employee reacts" అంటారు. దీనికి గౌరవ మంత్రిగారి సమాధానం ఏమిటి?

శ్రీ డి. శివరామరాజు: గౌరవసభ్యులు దాదాపు 13 వివరణలు అడిగారు. ప్రాణదాత, అన్నదాతల గురించి అడిగారు. ప్రాణదాతకు ఒక నిధిని ఏర్పాటుచేయటం జరిగింది. ఆ నిధిని ఇప్పుడే క్రొత్తగా పెట్టాము. దీనికి రూ.70 లక్షలు నిధి రూపంలో వచ్చింది. దానికి మేము 50% కలిపి సుమారు కోటిరూపాయలతో హార్ట్ అండ్ అదర్ సర్జరీస్ ఫ్రీగా చేయటం జరుగుతోంది. ఈ

సంవత్సరంనుండి 100 మందికి ఉచితం గా హార్ట్ ఆపరేషన్స్, ఇతర ఆపరేషన్స్ చేయటానికి ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీచేశారు. ఆ కార్యక్రమం మొదలైనది. అన్నదానం కార్యక్రమం క్రింద భక్తులు ఇచ్చిన ఎమౌంట్‌కు 50% టి.టి.డి. దేవస్థానంవారు మ్యాచింగ్ గ్రాంట్ కలిపి దానిపై వచ్చే ఇంట్రెస్ట్‌తో నిత్యాన్నదానం చేపట్టడం జరుగుతోంది. ఒక్కొక్క రోజు 30,000 మందికి చాలా పకడ్బందీగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతోంది. మెడికల్ సైన్సెస్ గురించి చెబుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో స్విమ్స్, బర్డ్, ఆయుర్వేద కాలేజ్ అండ్ హాస్పటల్, అశ్వని హాస్పటల్, సెంట్రల్ హాస్పటల్, లెప్రసి హోమ్‌లు నడుపబడుతున్నాయి. ప్రభుత్వం ఒక జి.ఓ. ద్వారా మెడికల్ కాలేజ్, తిరుపతి అదేవిధంగా రుయా హాస్పటల్, తిరుపతికి కేటాయింపులు చేస్తారు. అవి కూడా తిరుమల తిరుపతి హాస్పటల్ యాజమాన్యానికి అప్పగించటం జరిగింది. తిరుపతి పట్టణంలో బర్డ్ హాస్పటల్ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా చాలా అద్భుతంగా నిర్వహించటం జరుగుతోంది. ఆ హాస్పటల్‌లో ఉచిత భోజనం, ఉచిత చికిత్స, ఉచిత ఎకామడేషన్‌లతో చాలా పకడ్బందీగా నడుస్తోంది. నేను స్వయంగా ఆ హాస్పటల్‌ను విజిట్ చేశాను. లెప్రసి హాస్పటల్‌గురించి గౌరవసభ్యులు ప్రస్తావించారు. ఆ ఒక్క హాస్పటల్‌నే నేను విజిట్ చేయలేదు. సభ దృష్టికి వచ్చింది కాబట్టి ఆ హాస్పటల్‌ను కూడా నేను స్వయంగా పర్యవేక్షించి లోపాలు ఏమైనా ఉంటే సరిచేయటం జరుగుతుందని సవినయంగా మనవిచేస్తున్నాను. ఖర్చు విషయానికొస్తే స్విమ్స్‌కు సంవత్సరానికి రూ.8 కోట్లు, బర్డ్‌కు రూ.4.25 కోట్లు, ఆయుర్వేదముకు రూ.1.26 కోట్లు, అశ్వని హాస్పటల్‌కు రూ.79 లక్షలు, సెంట్రల్ హాస్పటల్, తిరుపతికి రూ.80 లక్షలు, లెప్రసి హాస్పటల్‌కు రూ.78 లక్షలు, మొత్తం హాస్పటల్స్‌లో వైద్యరీత్యా రూ.15.88 కోట్లు ఖర్చుచేస్తున్నాము. దీనికితోడు అనేక విద్యాసంస్థలు, యూనివర్సిటీలు చాలాచాలా ప్రదేశాల్లో నడుపబడుతున్నాయి. డిగ్రీ కాలేజీలు 6, జూనియర్ కాలేజ్‌లు 2, హైస్కూల్స్ 6, ప్రైమరీ స్కూల్స్ 4, డెఫ్ అండ్ డంబ్ స్కూల్స్ 3, యోగ కేంద్రం 1, మ్యూజిక్ అండ్ డాన్స్ సెంటర్ 1 దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి(మలక్‌పేట): చెప్పింది చాలు, పాయింట్‌కు వచ్చి చెప్పండి.
ఉ.8.50

శ్రీ డి. శివరామరాజు: గౌరవసభ్యులు ధర్మ ప్రచార కార్యక్రమాలగురించి అడిగారు. కీసరగుట్టలో ఒకటి, తిరుమలలో ఒకటి, మొత్తం రెండు వేదపాఠశాలలు నడుపుతున్నాము. ధర్మప్రచారక విధానం ఈ రాష్ట్రంలో ఒక్క తిరుమల తిరుపతి దేవస్థానమే అవలంభిస్తున్నది, మరేవి చేయటంలేదు. అర్చకుల కొరత ఉన్నది. పెళ్లిళ్లు చేయటాకని, కర్మకాండలు నిర్వహించటానికి కూడా అర్చకులు దొరకటంలేదు. వేద, ఆగమ పాఠశాలలు పెంచే ఆలోచనలో ఉన్నాము, అది కూడా చేస్తాము. ఉద్యోగులగురించి చెప్పారు. ఈలోపల ఇంద్రసేనారెడ్డిగారు చెప్పింది చాలనే అభిప్రాయంలో ఉన్నారు. ఇన్‌స్టిట్యూషన్స్ అంటే అర్థం ఏమిటండీ ఇంద్రసేనారెడ్డిగారూ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: దేవాదాయ, ధర్మాదాయశాఖకు సంబంధించి మీ ఇష్టం వచ్చినట్లు ఖర్చుపెట్టటం కాదు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలి.

శ్రీ డి. శివరామరాజు: కూర్చోండి. ఇది మేము పెట్టింది కాదు, చాలా సంవత్సరాల ముందే వచ్చింది. ఇన్ని ఇన్‌స్టిట్యూషన్స్‌కు రూ.25 కోట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఖర్చుపెడుతున్నది. అందులో రూ.9 కోట్లు మాత్రం ప్రభుత్వం గ్రాంట్-ఇన్-ఎయిడ్‌గా ఇస్తున్నది. మా పాఠశాలలు, కళాశాలలకు కూడా ఎయిడ్ ఉన్నది. స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్‌వారికి నా మనవి ఏమంటే ఇతరులకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తున్నారు. అయితే ఈ ఇన్‌స్టిట్యూషన్స్ అన్నీ తిరుమల తిరుపతి దేవస్థానంవారే మెయింటైన్ చేస్తున్నారు. అన్నవరం, కందుకూరి వీరేశలింగం పంతులుగారి రాజమండ్రి, మసురలలో మేము రన్ చేస్తున్నాము. వీటన్నింటి కొరకు రూ.25 కోట్లు ఖర్చుపెడుతున్నాము. ఆయా విద్యాసంస్థలకు ఖర్చుపెట్టింది

విద్యాశాఖ గ్రాంట్‌గా మాకు ఇవ్వాలి. బి.జె.పి. సభ్యులు చక్కగా మాట్లాడుతున్నారు. మీరు తప్పకుండా సహకరించండి. మీరు చెప్పే అభివృద్ధి, rennovation of temples, ధూపదీప నైవేద్యాలు ఇస్తాము.

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): గోవిందా, గోవిందా.

శ్రీ డి. శివరామరాజు: వీటన్నింటికీ గ్రాంట్-ఇన్-ఎయిడ్ వచ్చేట్లు మీరు కూడా ప్రయత్నం చేయండి. నాగేందర్ యాక్షన్ చేస్తున్నాడు, కాబట్టి ముగిస్తున్నాను.

శ్రీ చల్లా రామకృష్ణారెడ్డి: లాస్ట్ క్వశ్చన్‌కు సమాధానం చెప్పమనండి. తిరుమల తిరుపతి దేవస్థాన ఉద్యోగుల ప్రవర్తనగురించి చాలా చక్కగా చెప్పాను, సమాధానం చెప్పాలి.

శ్రీ డి. శివరామరాజు: ఈ డిపార్ట్‌మెంట్ సెక్యులర్, అండ్ రెలిజియస్. మన వద్ద సెక్యులర్ ఉద్యోగులు ఉన్నారు. గతంలో మహానుభావులు ఎంతో శ్రమకోర్చి గుళ్లు, గోపురాలు కట్టించారు. తమ యావత్ ఆస్తిపాస్తులు దానంచేసి అర్చకులకు, బాజాభజంత్రీలకు లోటులేకుండా చేశారు. ఆనాడు వారు ఇనాం ఇచ్చేవారు. రెలిజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ మనుగడ కొరకు మహానుభావులు పెద్దపెద్ద గుళ్లు కట్టారు. సెక్యులర్స్‌గా వచ్చిన ఇ.ఓ.లు, ఇతర ఉద్యోగులు లేకపోతే గుళ్లలో కార్యక్రమాలు ఆగిపోవు, కాని అర్చకులు లేకపోతే కార్యక్రమాలు ఆగిపోతాయి. అర్చకులు లేకపోతే పూజ జరగదు, నైవేద్యం దొరకదు. టి.టి.డి.లో సుమారు 30,000 మంది ఉద్యోగులు ఉన్నారు. దానిని తప్పకుండా లిమిట్ చేస్తాము. సెక్యులర్ ఉద్యోగులను ఖచ్చితంగా తగ్గించుకోవాలి, అర్చకులను పెంచుకోవాలి, వారి మనుగడను కాపాడాలి. మీరందరూ సహకరిస్తే సిన్సియర్‌గా, ఆనెస్ట్‌గా దేవాదాయశాఖను ఒక ఒడ్డుకుతీసుకువచ్చి అన్ని దేవాలయాల్లో ధూపదీప నైవేద్యాలు జరిగేట్లు చూస్తాను. చిన్న గ్రామమైనా అక్కడ రామాలయ నిర్మాణం జరిగేట్లు ప్రయత్నం చేస్తానని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: మంత్రిగారు చక్కగా సమాధానం చెప్పినందుకు ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెడితే బాగుంటుంది.

## నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వ్యవస్థ ఆధునికీకరణ

ప్రశ్న నెం . 209(3832)

శ్రీ ఎం .పెదరత్తయ్య(ప్రత్తిపాడు), డి.నరేంద్ర కుమార్(పొన్నూరు), వి.యలమందారావు(వినుకొండ), వై.వి.ఆంజనేయులు(సత్తెనపల్లి), ఎస్.ఎం . జియావుద్దీన్(గుంటూరు-1),ఎం .సుబ్బయ్య - గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రిగారు, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) నాగార్జునసాగర్ క్రిందగల మొత్తం ఆయకట్టు విస్తీర్ణం ఎంత?
ఆ) సదరు ఆయకట్టునుండి ఏడాదికి వస్తున్న రాబడి మొత్తం ఎంత?
ఇ) నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వ్యవస్థనంతటినీ ఆధునీకరించటానికి అంచనావేసిన మొత్తం వ్యయం ఎంత?
ఈ) సదరు ఆదునికీకరణ కారణంగా పెరిగే రాబడి మొత్తం ఎంత?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ కడియం శ్రీహరి):**

అ) నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రిందగల మొత్తం స్థానికి ఆయకట్టు విస్తీర్ణం 21 లక్షల ఎకరాలు.
ఆ) వసూలు చేసే నీటి తీరువ ఆదాయం సుమారుగా ఏడాదికి రూ.29.50 కోట్లు.
ఇ) ఆధునికీకరణ కోసం సుమారు రూ.1500 కోట్లు ఖర్చుకాగలదని అంచనా.
ఈ) నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రిందగల మొత్తం పరీవాహక ప్రాంతాన్ని స్థిరీకరించడంతోపాటుగా 65,000 ఎకరాల నీరు అందని చిట్టచివరి ప్రాంతాలకు తగినంత నీటి సదుపాయం కల్పించడం, నాగార్జునసాగర్ రిజర్వాయరులోకి వచ్చే నీటి ప్రవాహం తగ్గిన దృష్ట్యా సీపేజి నష్టాలను తగ్గించడం ద్వారా నీటిని ఆదా చేయడం వ్యవస్థ ఆధునికీకరణ లక్ష్యం.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య: అధ్యక్షా, మోడ్రనైజేషన్‌కు నిధులు ఏవిధంగా సేకరిస్తారు? ఎప్పటిలోగా పనులు మొదలుపెడతారు? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? ఈ ప్రాజెక్ట్ ఒరిజినల్ ఎస్టిమేషన్ ఎంత? ఇప్పటివరకు ఎంత అయినది? ఎంతకాలంలో పూర్తిచేయాలని అప్పుడు అనుకున్నారు? ఇప్పుడు ఎంత పూర్తయినది? ఎక్కడైనా ఇరిగేషన్ సిస్టమ్‌తోపాటు డ్రైనేజ్ సిస్టమ్ కూడా డెవలప్ చేస్తారు. ఎన్.ఎస్.పి.కి డ్రైనేజ్ సిస్టమ్ లేకుండా ఇరిగేషన్ సిస్టమ్ మాత్రమే పెట్టారు. దీనిని ఏవిధంగా సరిచేస్తారు?

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, ప్రభుత్వంయొక్క ప్రాథమిక పరిశీలనలో మోడ్రనైజేషన్ వర్క్స్ ఉన్నాయి. ఎన్.ఎస్.పి. ఇరిగేషన్ సిస్టమ్‌ను మోడ్రనైజ్ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. దానికి సంబంధించి ఇంకా డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ తయారుచేయలేదు. టెంటేటివ్‌గా రూ.1500 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేయటం జరిగింది. ఇరిగేషన్ సిస్టమ్‌తోపాటు డ్రైనేజ్ సిస్టమ్ కూడా డెవలప్ చేయాలని గౌరవసభ్యులు కోరారు. అది కూడా ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ కె. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో ఈమారు మూడు పర్యాయాలు కెనాల్ తెగిపోయింది. కొంజర్ల మండలంగుబ్బగుర్తి గ్రామంలో, ఏటుకూరి మండలం లింగన్నపేట వద్ద కెనాల్స్ తెగిపోవటం జరిగింది. మంత్రిగారు కూడా వచ్చారు. తాత్కాలికంగా పనులు చేశారు, పర్మనెంట్‌గా చేయాలి. జిల్లాలో ఉన్న యు.టి.లు టోటల్‌గా అధ్వాన్నంగా ఉన్నాయి. వాటిని కూడా రిపెయిర్ చేయాలి. రూ.1500 కోట్ల అంచనాలు వేశామని అన్నారు. బడ్జెట్‌లో ఏమైనా కేటాయించారా, లేదా? వీటిపై మంత్రిగారు వెంటనే సమాధానం చెప్పాలి.

శ్రీ వి. యల్లమందారావు: స్పీకర్ మేడమ్, చాలా సంతోషం. నాగార్జునసాగర్ డ్యామ్ ఆధునీకరించాలనే ఆలోచన మంత్రిగారికి రావటం నిజంగా చాలా సంతోషదాయకం. రూ.1500 కోట్లు ఇందుకొరకు అవసరమవుతాయని మంత్రిగారు చెప్పారు.

ఉ. 9.00

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చెయ్యడానికి రు. 15 వేల కోట్లు సరిపోతాయా? నిర్దిష్టమైన చర్యలు ఏమిటి? కోస్లా కమిటీ రిపోర్టు ప్రకారం దర్శి, కనిగిరి, పొదిలి, కందుకూరు తాలూకాలు దుర్భిక్ష ప్రాంతాలు. నాగార్జున సాగర్

ప్రాజెక్టును కట్టకపోతే అవి డెసర్ట్‌గా మారే ప్రమాదం ఉందని అప్పట్లో అన్నారు. పొదిలి, కదిరి, కనిగిరి ప్రాంతాలకు నీరు ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తారా?

శ్రీ వి. ఎలమందరావుః నాగార్జునసాగర్ ఆయకట్టుకు సంబంధించి మా నియోజక వర్గంలో చిలకలూరిపేట మేజర్, వంకాయలపాడు మేజర్, తుర్లపాడు మేజర్‌లకు సంబంధించిన గ్రామాలలో చివరి భూములు మోడ్రనైజేషన్ చేసి పూర్తిగా నీరు అందించడానికి అవకాశం కల్పిస్తారా?

SRI YOUNIS SULTAN: In my Constituency Chintagani major under Nagarjunasagar Project has five culverts. The Minister says that there is a programme of modernisation. These culverts are getting soaked whereby tail-end areas are not getting water properly. These culverts were constructed as long back as in 1970. With the expansion of ayacut, the water facilities have still to be increased. I request the Minister to replace these five culters with slab culverts.

శ్రీ ఎన్. ఆంజనేయులుః నాగార్జున సాగర్ ప్రాజెక్టు ప్రారంభంలో నిర్దేశించిన ప్రకారం కాలువల నిర్మాణంతో సహా మొత్తం పూర్తి చేశారా? చెయ్యకపోతే ఎంత కాలంలో చేసే అవకాశం ఉంది? ప్రాజెక్టు క్రింద అనధికార ఆయకట్టు ఉన్న మాట వాస్తవమేనా? దానిని నిరోధించకపోవడం వల్ల టేలెండ్స్‌కు నీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఏం చర్యలు తీసుకుంటారు?

డా. డి. శివరాం ః కోస్లా కమిటీ రిపోర్టు ప్రకారం మొదట పొదిలి, దర్శి, కందుకూరు, కనిగిరి ప్రాంతాలకు నీరు ఇవ్వాలని మొదటిసారిగా సాగర్ యొక్క నిర్దేశించిన లక్ష్యం సంభవం అవుతుందా, లేదా? చెయ్యలేని పక్షంలో ప్రత్యామ్నాయంగా ఆ ప్రాంతాలకు స్పెషల్ ప్యాకేజి కావాలనే ప్రతిపాదన ఉందా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః మా నియోజక వర్గం అంతా టేలెండ్. అమరావతి మేజర్, బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్, నరుకుళ్లపాడు మేజర్ ఈ మూడూ,బెల్లంకొండలో కవర్ అయ్యేవి టోటల్‌గా టేలెండ్ క్రిందకు వస్తాయి. బెల్లంకొండలో రెండు మండలాలు-కోసూరు, అచ్చంపేట కవర్ అవుతాయి. మా నియోజక వర్గంలో బెల్లంకొండ నుంచి పిల్లేరు వాగు అని పారుతుంది. దానిలో 365 రోజులు నీరు ఉంటుంది. వృధాగా కృష్ణలో పోతుంది. బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో పిల్లేరు వాగును కనెక్ట్ చేస్తే, ఈ మూడు మండలాలకు టేలెండ్ సమస్య సాల్వ్ అవుతుంది. ఆ ప్రపోజల్ ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అటువంటి ప్రపోజల్ ఉంటే ఎప్పటిలోగా ఆ పని ప్రారంభిస్తారు?

శ్రీ కె. పి. కొండా రెడ్డిః అధ్యక్షా, నాగార్జున సాగర్ డ్యాంకు కొన్ని వందల కోట్లు ఖర్చు చేసి కట్టారు. దాని మీద విద్యుదీకరణ పూర్తిగా లేదు. దాదాపు 30 సంవత్సరాల నుంచీ సగం లైట్లు కూడా వెలగవు. లైట్స్ లేక వచ్చిపోయే వారికి ఇబ్బందిగా ఉంది. వెంటనే చర్యలు తీసుకుని,పూర్తి చెయ్యాలి.

శ్రీ కడియం శ్రీహరిః అధ్యక్షా, నాగార్జున సాగర్ గురించి ఇంతకు ముందే చెప్పాను. అక్కడ 21 లక్షల ఆయకట్టు స్టెబిలైజ్ అయి ఉంది. దానిలో ఇప్పుడు రైట్ కెనాల్ క్రింద దాదాపు 10,85,000 ఎకరాలు, లెఫ్ట్‌కెనాల్ క్రింద 7 లక్షల ఎకరాలు మాత్రమే ఆయకట్టు తీసుకురాగలిగాము. నాగార్జునసాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద కృష్ణా జిల్లాలో ఎ.ఐ.బి.పి క్రింద కొనిన పనులు జరుగుతున్నాయి. వాటిని జులై 2003 నాటికి పూర్తి చెయ్యాలని కార్యక్రమం తీసుకున్నాము. ప్రధానంగా ఈ కెనాల్స్ సరిగ్గా లేకపోవడం, కల్వర్ట్స్ సరిగ్గా లేకపోవడం వల్ల ఇబ్బంది వస్తోంది. వెంకట రెడ్డిగారు అడిగారు. నాగార్జున సాగర్ కెనాల్ 21వ మెయిన్ కెనాల్ ఉంది. అక్కడ మేజర్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయి. యు.టిలు పడిపోతున్నాయి. 2001-02 సంవత్సరాలలో చాలా సార్లు యు.టిలు పడిపోవడం వల్ల అక్కడి రైతులు ఇబ్బంది పడిన మాట వాస్తవమే. అయితే ఈ నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్, రైట్

కెనాల్‌కు సంబంధించి టోటల్‌గా కెనాల్ సిస్టం అంతా స్టడీ చేయడానికి, యు.టిల కండిషన్స్, కల్వర్ట్స్ కండిషన్స్ స్టడీ చెయ్యడానికి ఎక్స్‌పర్ట్‌కమిటీ వేశాము. ఆ కమిటీ 31 మార్చి లోగా రిపోర్టు ఇవ్వాలని చెప్పాము. ఫిబ్రవరి, 2002లో దానిని ఏర్పాటు చేశాము. నెల రోజులలోగా ఇన్‌స్పెక్ట్ చేసి రిపోర్టు ఇవ్వాలని చెప్పాము. దాని ఆధారంగా రేపు ఖరీఫ్‌లో లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ మీద ఏ రకమైన ఇబ్బంది లేకుండా, వల్నరబుల్ రీచెస్‌ను వెంటనే రిపైర్ చెయ్యడానికి బడ్జెటులో ఎ.పి.ఇ.ఆర్.పి క్రింద రు. 20 కోట్లు , సిల్ట్ ప్రోగ్రాం క్రింద రు. 10 కోట్లు మొత్తం రు. 30 కోట్లుతో టేకప్ చెయ్యడానికి బడ్జెట్ పెట్టాము. ఓ అండ్ ఎం మీద నాగార్జున సాగర్‌లో కెనాల్స్‌కు 4 సంవత్సరాలలో రు. 100 కోట్లు ఖర్చు చేశాము. ఈ సంవత్సరం రు. 30 కోట్లు ఇయర్‌మార్క్ చేశాము. ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు రాగానే పనులు చేపడతాము. పుల్లారావుగారు, కన్నా లక్ష్మీనారాయణ గారు టేలెండ్స్‌కు నీరు రావడం లేదన్నారు. సిస్టమ్స్ సరిగ్గా లేవు. మోడ్రనైజేషన్ చెయ్యాలి. మోడ్రనైజేషన్ చేస్తే, చిలకలూరిపేట మేజర్, వంకాయలపాడు మేజర్, తుర్లపాడు మేజర్ ఆ మూడూ కవర్ అవుతాయి. బెల్లంకొండ టేలెండ్‌కు మాడ్రనైజేషన్ సిస్టమ్‌లో ఇంప్రూవ్ చేస్తే, తప్పకుండా టేలెండ్‌కు వాటర్ ఇవ్వవచ్చుననే లక్ష్యంతో ఉన్నాము. మోడ్రనైజేషన్ వర్క్స్ టేకప్ చేస్తున్నాము. పిల్లేరు వాగు నుంచి బెల్లంకొండకు లింకేజి చేస్తే, టేలెండ్‌కు వాటర్ వస్తుందని అంటూ ఆ ప్రపోజల్ ఉందన్నారు. తప్పకుండా ఎగ్జామిన్ చేసి, ఏ మాత్రం ఫీజిబిలిటీ ఉన్నా టేకప్ చేస్తాము. ఎలమందరావుగారు, కిష్టారెడ్డిగారు మాట్లాడారు. యూనిస్‌గారు చెప్పారు. ప్రాజెక్ట్ మీద లైట్స్ గురించి అడిగారు. ఏర్పాటు చేస్తాము. యు.టిలు, కల్వర్ట్స్ మోడ్రనైజేషన్ వర్క్‌లో తీసుకుంటున్నాము. లెఫ్ట్,రైట్ కెనాల్స్ మీద కల్వర్ట్స్ పడిపోతున్నాయి. చాలా ప్రికేరియస్ కండిషన్‌లో ఉన్నాయి. నేను స్వయంగా చూశాను. కృష్ణా జిల్లాలో ఎంబాంక్‌మెంట్ నుంచి 117 కి. మి వరకు చూశాము. కల్వర్ట్స్ చూశాము. చాలా ప్రికేరియస్ కండిషన్‌లో ఉన్నాయి. యు.టిలు, కల్వర్ట్స్ రిపైర్ చెయ్యడానికి కార్యక్రమం చేసుకుంటున్నాము. నాగార్జునసాగర్ ఇరిగేషన్ సిస్టంను కాపాడుకోవలసిన అవసరం ఉంది. 5 జిల్లాలలో 21 లక్షల ఎకరాలకు సాగు నీరు ఇచ్చి, కాపాడుకోవలసిన అవసరం ఉంది. టోటల్ సిస్టం మోడ్రనైజ్ చెయ్యడానికి రు. 1500 కోట్లు టెన్‌టెటివ్‌గా లెక్క వేశాము. ప్రపంచ బ్యాంక్ టీంకు చూపాము. మోడ్రనైజేషన్,స్టెబిలైజేషన్‌కు వారు కూడా అంగీకరించారు. త్వరలో మరొకసారి ప్రపంచ బ్యాంక్ వారితోపర్స్యూ చేస్తాము. క్లియరెన్స్ రాగానే మాడ్రనైజేషన్ వర్క్స్ టేకప్ చేస్తాము.

ఉ.9.10

## విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులకు పింఛను

ప్రశ్న నెం .210 (3809–పై)

శ్రీ కె. హరిబాబు – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ)ప్రభుత్వం 1996 యు.జి.సి సవరించిన వేతన స్కేళ్ల ప్రకారం యూనివర్సిటీ టీచర్ల ఫించనును నిర్ధారించిందా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?
ఇ) లేనట్లయితే, అందుకు గల కారణాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి ( శ్రీ కరణం రామచంద్ర రావు)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) యూనివర్సిటీ టీచర్లకు 1992, యూనివర్సిటీ టీచర్ల పింఛను నియమావళి వర్తిస్తున్నందున ప్రభుత్వం ఈ విషయంలో ఎటువంటి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చెయ్యలేదు.

డా. కె. హరిబాబు: అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని విశ్వవిద్యాలయాలలోని అధ్యాపకులకు సంబంధించిన సమస్య. మీరు కూడా విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. మీకుకూడా విషయాలు బాగా తెలుసు. 10 సంవత్సరాలకు ఒకసారి యు.జి.సి వారు విశ్వవిద్యాలయాలలో పని చేసే అధ్యాపకులకు వేతనాలు సవరిస్తూ ఉంటుంది. అది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. పెన్షన్ చెల్లింపు విధానం అనేది రిటైర్ అయ్యే నాటికి బేసిక్ పే మీద ఆధారపడి చెల్లించవలసిన అవసరం ఉంది. బేసిక్ పేను సవరించిన తరువాత, పెన్షన్ సవరించడానికి స్పెసిఫిక్‌గా ఆర్డర్ ఇవ్వలేదు అనేది మూడు సంవత్సరాలుగా చెబుతున్నారంటే, ఇది ఏ విధంగా సమంజసమో నాకు అర్థం కావడం లేదు. ఈ రోజున జి.వొ.ఎంఎస్. 95 ప్రకారం అఫ్లియేటెడ్ కాలేజీలలో పని చేస్తున్న వారికి సవరించిన పెన్షన్ ఇస్తున్నారు. విశ్వవిద్యాలయాలలో సవరించిన పెన్షన్‌ను నాన్ టీచింగ్ స్టాఫ్‌కు ఇస్తున్నారు. కనీసం విశ్వవిద్యాలయాలలో పని చేసే అధ్యాపకులకు ఎందుకు చెల్లించడం లేదు? స్పెసిఫిక్ ఆర్డర్ ఇష్యూ చెయ్యడానికి మూడు సంవత్సరాలు అయినా ఎందుకు చర్య తీసుకోలేదు? దీని వల్ల వివిధ విశ్వవిద్యాలయాలలో వివిధ నిర్ణయాలు తీసుకుంటున్నారు. స్పెసిఫిక్ ఆర్డర్ ఇవ్వక పోవడం వల్ల నాగార్జునా, వెంకటేశ్వరా, ఉస్మానియా, ఆంధ్ర యూనివర్సిటీలలో ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తున్న మాట వాస్తవం వాస్తవమేనా?1996లో రిటైర్ అయిన వారికి ఒక విధానం, 1996కి ముందు రిటైర్ అయితే మరొక విధానం ఉస్మానియా యూనివర్సిటీలో అవలంభిస్తున్న మాట వాస్తవం కాదా? విశ్వ విద్యాలయాలలోని వ్యవహారాలు చూసే నాథుడు వైస్ ఛాన్సలర్. అటువంటిది ఆలనా పాలనా చూసే నాథుడు లేకపోవడం వల్ల అధ్యాపకులు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఆ నాథుడిని ఎప్పుడు నియమిస్తారు?

డా. కె. లక్ష్మణ్(ముషీరాబాద్): ఆచార్య రంగా విశ్వవిద్యాలయంలో అధ్యాపకులకు ఈ పెన్షన్ మదింపుకు 60 సంవత్సరాల వయసు సూపర్‌యాన్యుయేషన్‌కు పెట్టారు. ఇది వాస్తవమేనా? మిగతా విశ్వవిద్యాలయాలలో 58 సంవత్సరాలనే పరిగణనకు తీసుకోవడం సమంజసమా? ప్రభుత్వ ఉద్యోగులకు గోసెల కమిటీ సిఫార్సుల ప్రకారం పెన్షన్ సవరించిన మాట వాస్తవమేనా? ప్రభుత్వోద్యోగులకు సవరించిన పెన్షన్, యూనివర్సిటీ అధ్యాపకుల విషయంలో కాలయాపన జరగడానికి కారణాలేమిటి?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి(వెంకటగిరి): యూనివర్సిటీ అంటే దాని అనుబంధ కాలేజీలు కూడా వస్తాయి. అనుబంధ కాలేజీలలో పని చేసే అధ్యాపకులు ఇటీవల కాలంలో కొన్ని వేల మంది రిటైర్ అయి, వారి స్థానాలు ఖాళీగా ఉన్నాయి. రిటైర్ అయిన వారికి పెన్షన్‌కు సంబంధించిన ప్రశ్న అయినా, ఇది కూడా చాలా ముఖ్యమైనది. ఖాళీలు భర్తీ చెయ్యకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారు. ఎప్పుడు నియమిస్తారు?

శ్రీ కరణం రామచంద్ర రావు: అధ్యక్షా, 58 సంవత్సరాలకు రిటైర్ అయ్యే ఉద్యోగస్థులకు 1980 పెన్షన్ రూల్స్ ప్రకారం ఎకౌంట్స్ సెటిల్ చేసి పెన్షన్ ఇస్తున్నారు. అదే విధంగా యూనివర్సిటీ ఉద్యోగులు 60 సంవత్సరాలకు రిటైర్ అవుతారు. అక్కడ ఉండే నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికీ కూడా అదే ఉంటుంది. గౌరవ సభ్యులు రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ గురించి అడిగారు. సెపరేట్ క్వశ్చన్ వేస్తే, సంబంధిత మంత్రిగారు చెబుతారు. లేదా ఆ మంత్రిగారి దృష్టికి తెచ్చి, సమాధానం పంపే ఏర్పాటు చేస్తాను. నాన్ టీచింగ్ స్టాఫ్ జి.వొ.ఎంఎస్. నెం. 95 ద్వారా పెన్షన్ పొందుతున్నారు. మిగతా టీచింగ్ స్టాఫ్ విషయంలో ఎగ్జామిన్ చేసి, ఆ జి.వొను ఎక్స్‌టెండ్ చెయ్యాలన్నారు. కౌన్సిల్ ఫర్ స్టేట్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారు ప్రతిపాదన రికమెండ్ చేసి ప్రభుత్వానికి పంపారు. త్వరలోనే నిర్ణయం చేసి వారికి కూడా పెన్షన్ వర్తింప చెయ్యాలని ప్రభుత్వ ఆలోచన.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో సైన్సుకోర్సులను ప్రారంభించుట

ప్రశ్న నెం. 211 ( 4489)

శ్రీ ఎం.వి. కృష్ణారావు(ఇచ్చాపురం) – ఉన్నత విద్యా శాఖా మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా?

అ) ఇంకా సైన్సు కోర్సును ప్రారంభించవలసి వున్నట్టి రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల సంఖ్య ఎంత?
ఆ) గ్రామీణ, షెడ్యూల్డు జాతుల ప్రాంతాలలో గల అట్టి కళాశాలల సంఖ్య ఎంత?
ఇ) ప్రభుత్వం ఈ కళాశాలలలో ఎప్పటి నుంచి సైన్సు కోర్సును ప్రారంభిస్తుంది?

**శ్రీ కరణం రామచంద్ర రావు:**

అ) ఇంకా, 43 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో సైన్సు కోర్సును ప్రారంభించవలసి ఉంది.
ఆ) ఇంకా అట్టి కోర్సును ప్రారంభించవలసి వున్న కళాశాలల సంఖ్యను దిగువ తెలియచేయడమయింది.

| | | |
|---|---|---|
| గ్రామీణ ప్రాంతాలలో | -- | 32 |
| షెడ్యూల్డ్ జాతుల ప్రాంతాలలో | -- | 06 |
| పట్టణ ప్రాంతాలలో | -- | 05 |

ఇ) తగినంత వసతి, మౌళిక సదుపాయాల కల్పన, కార్పస్ నిధి మున్నగు వాటికి సంబంధించిన నియమావళి కింద స్పష్టంగా నిర్ణయించిన షరతులను తగు విధంగా పాటిస్తూ, కళాశాల కమిటీలు ముందుకు వచ్చినట్లయితే సైన్సు కోర్సులను ప్రారంభించడానికి అనుమతిని ఇవ్వడమయింది.

శ్రీ ఎం.వి. కృష్ణారావు: అధ్యక్షా, 1983వ సంవత్సరంలో ఇచ్చాపురంలో బి.ఎ. బి.కాం కోర్సులతో డిగ్రీ కాలేజీ పెట్టారు. సైన్స్ కోర్సు లేదు. వెనుకబడిన ఏరియా కనుక రాబోయే విద్యా సంవత్సరంలోనయినా సైన్స్ కోర్సును ప్రారంభిస్తారా? కౌటి మండలంలో 1980లో జూనియర్ కాలేజీ ప్రారంభించారు. విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. డిగ్రీ కాలేజీని కూడా ప్రారంభిస్తారా? చాలా ఆవశ్యకత ఉంది.

శ్రీ కరణం రామచంద్ర రావు: హయ్యర్ ఎడ్యుకేషన్ కాలేజియేట్ కమిషన్ వారు ప్రభుత్వం నిర్ధారించిన షరతులను పూర్తి చేస్తే తప్పకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి సైన్స్ కోర్సులను ప్రారంభిస్తాము.
ఉ.9.20

## చెరకు పంటకు ప్రోత్సాహక ధర

ప్రశ్న నెం. 212 ( 4033)

డా. జి. చిన్నారెడ్డి(వనపర్తి), శ్రీ కె. వెంకట రెడ్డి(నల్గొండ), శ్రీ యూనిస్ సుల్తాన్(ఖమ్మం) – గౌరవనీయులైన చక్కెర, ఉద్యానవన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కనీస మద్దతు ధరకు అదనంగా పొరుగు రాష్ట్రాలైనటువంటి మహారాష్ట్ర, కర్నాటకలలో ఇస్తున్న ప్రోత్సాహక ధర కంటే చాలా తక్కువ ప్రోత్సాహకాలను ప్రభుత్వం చెరకు పంటకు ఇస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) అయితే, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలతో సమానంగా ప్రోత్సాహక ధరను ఇచ్చేందుకు ప్రభుత్వం వద్ద ఏదయినా ప్రతిపాదన వుందా?

**చక్కెర, ఉద్యానవనాల శాఖ మంత్రి (శ్రీ పి. నారాయణస్వామి నాయుడు)**

అ) లేదండీ
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఉ.9.20

డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, చెరుకు పంటకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినటువంటి కనీస మద్ధతు ధర టన్నుకి రూ.620.50. ఇది 8.5 శాతం రికవరీ పైన. మన రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి కనీస మద్ధతు ధరను మాత్రమే ఈ రోజు రైతులకు చెల్లించడం జరుగుతున్నది. అదే ప్రక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో దాదాపుగా రెట్టింపు అంటే రూ. 1300 పైగా టన్ను షుగర్ కేన్‌కు ఈ రోజు ఇవ్వడం జరుగుతున్నది. అందుకే తమరి ద్వారా గౌ.మంత్రిగారిని కోరేదేమిటంటే, మన రాష్ట్రంలో ఎంత ఇన్సెంటివ్ ప్రైజ్ టన్ను షుగర్‌కేన్‌కు ఆఫర్ చేస్తున్నారు? అదే విధంగా ప్రక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్ర ల్లో ఎంత ఇవ్వడం జరుగుతున్నది? గతంలో బాగారెడ్డి గారి అధ్యక్షతన ఒక కమిటీని వేస్తే, ఆ కమిటీ అయిదారు సంవత్సరాల క్రితమే టన్ను షుగర్‌కేన్‌కు కనీసం 1000 రూ.లు చెల్లించాలని రికమెండ్ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అదే విధంగా ఈనాడు పర్చేజ్ ట్యాక్స్ గతంలో కేవలం టన్నుకు 30 రూ.లు ఉండేది. దానిని ఇప్పుడు 60 రూ.లకు పెంచిన విషయం కూడ వాస్తవమేనా? ఇందులో రైతుకు తిరిగి 16 రూ.లు చెల్లించాలనే నిబంధన కూడ ఉంది. అయితే దానిని ఇంతవరకు ప్రభుత్వం రైతులకు చెల్లించక, బకాయిపడిన మాట కూడ వాస్తవమేనా? పర్చేజ్ ట్యాక్స్‌ను పెంచుకొంటూ పోతున్నా, ఆ మేరకు రైతుకు ఇవ్వవలసిన షేర్‌ను మాత్రం పెంచకుండా ఉన్నారు. అదే విధంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక రూపాయి తీసుకొంటే, ఇప్పుడు 35 రూ.ల వరకు తీసుకొంటున్నది. అందువల్ల చెరుకు పండించే రైతు కష్టాల్లో ఉన్నాడు. ఎన్.ఎస్.ఎఫ్.ను లోకలైజ్ చేశాక, దానిని ఎన్.ఎస్.ఎఫ్ .జోన్‌గా ప్రకటించారు. నిబంధనల ప్రకారం ఆ జోన్‌లోని రైతు ఎన్.ఎస్.ఎఫ్.కే చెరుకును తోలాల్సి ఉంటుంది. కాని అతనికి ఇచ్చే ధర మాత్రం టన్నుకి రూ. 620.50 కన్నా ఒక్క పైస ఎక్కువగా రావడం లేదు. కామారెడ్డిలో ఉన్న గాయత్రీ షుగర్స్, సంగారెడ్డిలోని గణపతి షుగర్స్ వాళ్లు టన్నుకి రూ. 920 లు ఇస్తున్నారు. ప్రభుత్వం ఈ మొత్తం చెల్లించలేకపోతే, కనీసం ప్రయివేట్ షుగర్ ఫ్యాక్టరీలకైనా చెరుకును తోలడానికి అవకాశం కల్పిస్తారా?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు :- అధ్యక్షా, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలు ఎటువంటి రాయితీలు ఇవ్వడం లేదు. కర్ణాటక రాష్ట్రంలో మాత్రం కొనుగోలు పన్నును టన్నుకి రూ. 50 వసూలు చేస్తున్నారు. అందులో 15 రూ.లు టన్ను ఒక్కింటికి రాయితీ క్రింద చెల్లించడం జరుగుతున్నది. ఈ రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు పన్ను టన్ను ఒక్కింటికి 60 రూ.లు వసూలు చేయడం జరుగుతున్నది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరను చెల్లించమని అన్ని చక్కెర మిల్లర్లకు ఆదేశాలివ్వడం జరిగింది.

డా. జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, గౌ.మంత్రివర్యులు ప్రక్క రాష్ట్రాలు ఏ మాత్రం ఎక్కువ చెల్లించడం లేదనే మాట చెప్పారు. మెదక్ జిల్లాకు బార్డర్‌గా ఉండే బీదర్ జిల్లాలో హలికేడు ఫ్యాక్టరీలో టన్ను చెరుకుకు రూ. 1000/-లు ఇస్తున్నారు. అది వాస్తవమేనా? ఇంకొక ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో విఠల్ కోఆపరేటివ్ షుగర్స్ ఉంది. అది ఆదిలాబాద్ జిల్లా బార్డర్‌లో ఉంది. అక్కడ కూడ రూ. 1100 లు టన్నుకు చెల్లిస్తున్నారు. అంటే మినిమమ్ సపోర్టు ప్రైజ్ కన్నా రెండింతలు ఇస్తుంటే, మన రాష్ట్రంలో ఎందుకు ఇవ్వడం లేదు?

శ్రీ పి. కిష్టారెడ్డి (నారాయణఖేడ్):- అధ్యక్షా, 1990లో ఎక్స్‌పర్ట్ కమిటీని వేసినపుడు, టన్ను చెరుకుకు కనీసం 1000 రూ.లు ఇవ్వాలని రికమెండ్ చేసింది. మొలాసిస్ అమ్మడం ద్వారా ప్రభుత్వానికి కనీసం నాలుగు లక్షల రూపాయాల వరకు ఆదాయం వస్తుంది. కాబట్టి ఆ కమిటీ రిపోర్టును ఇంప్లిమెంట్ చేస్తారా?

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ (జహీరాబాద్):-అధ్యక్షా, రైతులు ఆత్మహత్య చేసుకొంటున్న తరుణంలో ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు కేంద్రాలను తెరిపించవలసింది పోయి, రైతు ప్రయోజనాలకు విరుద్ధంగా చర్యలు తీసుకొంటున్నది. ఇప్పుడు చిన్నారెడ్డిగారు చెప్పినట్లుగా, నా నియోజకవర్గం అయిన జహీరాబాద్‌లో ఎన్ఎస్ఎఫ్ మూడవ యూనిట్ కర్మాగారం ఉంది. అక్కడి చుట్టు ప్రక్కల రైతాంగం అంతా చెరుకు పంట పైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రక్కన 50 కి.మీ.ల దూరంలో ఉన్న సంగా రెడ్డిలో రూ. 950 లు ఇవ్వగా, ప్రభుత్వం మాత్రం రూ. 620 మాత్రమే చెల్లించడం ఎంతవరకు సమంజసం? ఎన్ఎస్ఎఫ్‌కు చెరుకును తోలకపోతే పోలీసుల్ని పెట్టి తీసుకోవడం సరైన విధానం కాదని మీ ద్వారా తెలియచేస్తునాను.

డా. ఎం.వి. మైసూరారెడ్డి (కమలాపురం):- మేడమ్ స్పీకర్, మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎం .ఎస్.పి. కన్నా ఇంకా ఎక్కువ గిట్టుబాటు ధర చెల్లించమని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రైజ్‌ను ఫిక్స్ చేసింది. అయితే పెంచిన ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఫ్యాక్టరీలకు లోన్స్ ఇచ్చింది. ఆ లోన్స్ మీద ఇంటరెస్టు, పీనల్ ఇంటరెస్టు వేస్తున్నందువల్లనే వాటిని తట్టుకోలేక ఫ్యాక్టరీలకు ఎక్కువుగా నష్టం వస్తున్న విషయం వాస్తవమేనా? అట్లా నష్టం వచ్చిన ఫ్యాక్టరీలే ఈనాడు కోర్టుకు వెళ్లితే, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన అధనపు ధర ఏదయితే ఉందో దానిని ప్రకటించవద్దని కోర్టు డైరక్షన్ ఇచ్చిన మాటా కూడ వాస్తవమేనా?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు :- అధ్యక్షా, చెరకు పంటకు సంబంధించి ఈ సీజన్‌కుగాను రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రాయితీలు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కన్నా అదనంగా ఇంకా ఏదైనా ఇవ్వడానికి కోర్టు ఉత్తర్వులు అడ్డంగా ఉన్నాయి. కాబట్టి ఇక్కడ దాని గురించి చెప్పడానికి అవకాశం లేదు. ఎస్.ఎ.పి. రేటు చెల్లించమని 13-12-2000వ తేదీ గల జి.ఓ. నంబరు 600 ద్వారా అన్ని చక్కెర మిల్లర్లకు ఆదేశాలు జారీ చేయడమయింది. ఎస్.ఎ.పి. వీలు కాని పరిస్థితుల్లో వేరే రకంగా చర్యలు తీసుకోవాలంటే, హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి.

డా.ఎం.వి. మైసూరారెడ్డి :- స్పీకర్ మేడమ్, నేను అడిగిన ప్రశ్న చాల సూటిగా ఉంది. మీరు ఏదయితే అదనపు ధర ప్రకటించారో, ఆ అదనపు ధరకు అనుగుణంగా ఫ్యాక్టరీలకు మీరు లోన్స్ ఇచ్చారు. ఇచ్చిన లోన్స్ మీద ఇంటరెస్టు, పీనల్ ఇంటరెస్టు వసూలు చేస్తున్నందు వల్ల ఫ్యాక్టరీలకు నష్టాలు వస్తున్నాయని చెప్పి, కోర్టుకు వెళ్లారు. రైతులకు ఇచ్చిన మద్దతు ధర ఇచ్చేందుకు గాను లోన్స్ ఇచ్చారు. అటువంటప్పుడు ఆ లోన్స్ మీద మీరు పీనల్ ఇంటరెస్టు వసూలు చేయడమేమిటి? దానిని నిలపేస్తే, ఈ ప్రశ్నే ఉత్పన్నం అయ్యేది కాదు కదా !

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు :-హైకోర్టు ఉత్తర్వుల మీద రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడం జరిగింది. అదే విధంగా సహకార చక్కెర మిల్లుల సామర్ధ్యాన్ని పెంచడానికి, ఆధునీకరించడానికి , విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడానికి గాను ఆర్థిక సహాయం ఇచ్చేందుకు ప్రభుత్వం హామీలు ఇవ్వడం జరిగింది. సహకార చక్కెర మిల్లులకు చెరుకు వ్యత్యాస ధర చెల్లించడానికి గాను 108 కోట్ల రూ.ల అప్పులు ఇవ్వడం జరిగింది. దానిని మొదట వాటా ధనం క్రింద మార్చబడింది.

ఉ. 9-30

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ నుంచి రూ. 20 కోట్ల రుణాన్ని చోడవరం కో ఆపరేటివ్ షుగర్స్‌కు ఇచ్చుటకు ఈ ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వడం జరిగింది. అది గాకుండా సహకార చెక్కర మిల్లులకు సీజన్ ముందు పనులు చేసుకొనుటకుగాను రూ.22 కోట్లకు ఈ ప్రభుత్వం గ్యారెంటీ ఇచ్చింది. అదే విధంగా పాలేరు కో ఆపరేట్వి షుగర్స్‌కు రూ. 2,58,000 మాత్రం రుణం క్రింద ఇచ్చి ఆ ఫ్యాక్టరీ యొక్క బాకీలు ఏక కాలంలో సెటిల్‌మెంట్ చేసుకోవడానికి అవకాశం కల్పించబడింది. అదే గాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ఆముదాల వలస మరియు నిజామాబాద్ సహకార చెక్కర మిల్లులకు రూ. 17.52 కోట్లు రుణం క్రింద ఇచ్చింది. ఆముదాల వలస ఫ్యాక్టరీకి రూ. 8.14 కోట్లు, నిజామాబాద్ కో ఆపరేటివ్ రంగానికి రూ. 8.38 కోట్లు ఈ ప్రభుత్వం మొన్ననే ఇవ్వడం జరిగింది. అంతేగాకుండా మహారాష్ట్ర గవర్నమెంట్ వారి సహకార రంగంలో నష్టాలలో నడుస్తున్న 13 చెక్కర మిల్లులను మూసి వేయడం జరిగింది. ఈ రాష్ట్రంలో చెరకు పండించే రైతులను ఆదుకోవాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రాయితీలను ఇవ్వడం జరిగింది.

డా. జి. చిన్నారెడ్డి:- అధ్యక్షా, చెక్కర మంత్రిగారి సమాధానం తియ్యగా వుంటుందనుకుంటే చాలా చేదుగా వున్నది. ప్రక్కన వ్యవసాయ శాఖామాత్యులు వున్నారు. కనీసం వారన్నా మంచి సమాధానం ఇప్పిస్తారని ఆశించాను. అది కూడా నిరాశ అయింది. ప్రక్క రాష్ట్రాలతో కంపేర్ చేస్తే సగానికి సగం ధర మన రైతులకు వస్తున్నది. కేవలం కోర్టు ఆర్డరును అడ్డం పెట్టుకుని మీరు ధర ఇవ్వలేకపోయినా కనీసం ఆ చెరకును ప్రైవేట్ ఫ్యాక్టరీలకు అమ్ముకోడానికి అనుమతి ఇస్తారా?

శ్రీ పి. నారాయణస్వామి నాయుడు:- ఈ రాష్ట్రంలోను, దేశంలోను వున్న పరిస్థితులు చూస్తే మహారాష్ట్రలో టన్ను ఒక్కింటికి రూ. 9950 ఇస్తున్నారు. అదే విధంగా గుజరాత్ రాష్ట్రంలో టన్ను ఒక్కింటికి రూ. 800 నుంచి రూ. 1000 ఇస్తున్నారు. రాయితీ లేదు. కర్నాటక రాష్ట్రంలో టన్ను ఒక్కింటికి రూ. 812 మాత్రం ఇస్తున్నారు. అక్కడ పన్ను రాయితీ రూ.55 వసూలు చేస్తున్నారు. అందులో టన్ను ఒక్కింటికి రూ. 15 రాయితీ ఇస్తున్నారు. తమిళనాడులో టన్ను ఒక్కింటికి రూ. 770 ఇస్తున్నారు. ఏ రాయితీ ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొనుగోలు పన్నుతో మరియు రాయితీలతో సహా రు.850 చెల్లిస్తున్నది. అది సగటు ధర 10.40 శాతం వచ్చింది. మహారాష్ట్ర టన్ను ఒక్కింటికి రూ. 73.60 పైసలు ఇస్తున్నది. రైతు దగ్గర రూ.73.60 పైసలు మినహాఇస్తున్న సొమ్మును ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆ ఫ్యాక్టరీ ఏరియాలో వన్న వాళ్లందరికి ఇస్తున్నారు. గుజరాత్‌లో మినహాయింపులు లేవు. కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదశ్ రాష్ట్రాలో మినహాయింపులు ఏమీ లేవు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి(పులివెందుల):- అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెప్పారు. మూడు సంవత్సరాల క్రితం వస్తున్న చెరకు ధర కూడా ఇవాళ రావడం లేదంటే ప్రభుత్వం మాకు సమధానం లేదనే ప ద్దతిలో మాట్లాడుతున్నారు. ప్రక్క రాష్ట్రాలలోని ఫ్యాక్టరీ పేర్లు కూడా చెప్పడం జరిగింది. కాబట్టి రూ.1000, రూ. 1100, రూ. 1300 ఆ మేరకు ధరలు వచ్చేటట్లు మన రాష్ట్రంలో ఏర్పాటు చేయండి. కనీసం షుగర్ జోన్‌లో వున్న ప్రైవేట్ ఫ్యాక్టరీలకు చెరకు అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వమని అంటే అదీ చేయము అని అంటారు. చెరకు రైతులకు మద్దతు ధర వచ్చే విషయంలో ఏ కొంచెము కూడా చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్దిష్ట ప్రణాళికకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరశన తెలియజేస్తున్నది.

MADAM SPEAKER: It is 9.30 a.m. From now onwards, single supplementaries.

## రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో తెలుగు అమలు

Question No.213 (4379)

Sri G.Butchaiah Chowdary (Rajahmandry), Sri K.Revathi Pathi(Tekkali) and Sri Palle Raghunadha Reddy(Nallamada) Will the Chief Minister be pleased to state

a) whether it is a fact that the Andhra Pradesh Official Language Commission has announced that arrangements are being made to write the documents pertaining to purchases and sales in Telugu in all the Registration offices in the State;
b) if so, when it will come into force;
c) whether there is any proposal to implement it in other Government offices also, and
d) if not, the reasons therefor?

MINISTER FOR REVENUE, (SRI P.ASHOK GAJAPATHI RAJU) (On behalf of the Chief Minister):

a) No Sir. However, at the meeting convened on 19-5-2001 by the Chairman, Andhra Pradesh Official Language Commission this issue was discussed.
b) Feasibility to develop software is under process.
c & d) After examining the pros and cons and technical feasibility, a decision will be arrived at.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకసిర):- అధికార భాష అంటారు. కనీసం ఆన్సర్ తెలుగులో ఇవ్వాలి గదా?

శ్రీ పి. అశోకగజపతిరాజు:- ఎవ్వరైనా వారికి కంఫర్టబుల్‌గా వుండే భాషలో మాట్లాడుతారు .

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- ఏ దేశంలోనైనా మాతృ భాషలోనే వ్యవహారాలు నడవడం, మాతృభాషలోనే విద్యాబోధన జరగడం సహజం. దురదృష్టం ఏమిటంటే మన ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని విధాల ప్రయత్నం చేసినా తెలుగును అధికార భాషగా ఉపయోగించలేకపోవడం చాలా దురదృష్టకరం. అధికార భాష సంఘం ఛైర్మన్ మాడుగుల నాగఫణిశర్మగారు చెప్పారు. తెలుగు సాఫ్ట్‌వేర్ ప్రామాణికాలను నిర్దేశించాము. దీనిని కొందరు ఉపయోగించుకుని దస్తావేజులు తెలుగులో చేస్తే చాలా తేలికగా పనులవుతాయని చెప్పారు. ఇప్పటి వరకు ప్రైవేట్ వ్యక్తుల చేత వ్రాయబడుతున్న దస్తావేజులు కనీసం బాగా చదువుకున్న మీలాంటి, మాలాంటి వారికి కూడా అర్థం కాని పరిస్థితులు వుంటాయి. కానీ సామాన్యుడికి కూడా చక్కగా అర్థం అయ్యేలాగా మరి ఏదైనా ప్రామాణికాలను నిర్దేశించిన తరువాత సాఫ్ట్‌వేర్‌ను వెంటనే డెవలప్ చేసి ఈ దస్తావేజులను తెలుగులోనే వ్రాయడానికి ఎన్ని రోజుల లోపల కార్యక్రమం తీసుకుంటారు? ఇవాళ ఇక్కడ మన అసెంబ్లీలో మా అందరి సౌకర్యం కోసం తెలుగు, ఇంగ్లీషు, టైపిస్టులను నియమించారు. కానీ అసెంబ్లీ పరిస్థితి ఎలా వున్నదంటే తెలుగులో టైపు చేయాలంటే ఒక గంట ఆగండి అంటారు.

మేడమ్ స్పీకర్:- మీరు వేసిన ప్రశ్నకు సంబంధించే అడగండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- అధ్యక్షా, అధికార భాషలోవున్న ఇబ్బందులకు సంబంధించి మాట్లాడుతున్నాను.

మేడమ్ స్పీకర్:- అవన్నీ డిమాండ్స్‌లో మాట్లాడండి.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- దీనిలో వస్తుంది గదా మేడమ్. భాషను సంస్కరిస్తున్నా సులువగా అర్థం కాదని చెప్పడమే నా ఉద్దేశ్యం. ఇవాళ తమిళనాడులో, పశ్చిమబెంగాల్‌లో హిందీ భాష మాట్లాడే రాష్ట్రాలలో వారి మాతృభాషలోనే కార్యక్రమాలు నిర్వహిస్తూ వున్నారు. ఇక్కడ ఏదైతే అధికార భాష అని ఛైర్మన్‌గారు చెప్పారో దానికి భిన్నంగా వున్నది. రూరల్ ఏరియాలలో అయితే 95 శాతం మాతృభాషను ఉపయోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో 60 నుంచి 70 శాతానికి మించి వాడడం లేదు. రాష్ట్రస్థాయిలో 45 నుంచి 50 శాతం కూడా అధికార భాషను వాడడం లేదని స్పష్టంగా చెప్పారు. ఇక్కడ సచివాలయం వున్నది. ఉన్నతాధికారులు వున్న రాష్ట్ర రాజధానిలో తెలుగు వాడడం లేదు. నేను మంత్రిగారిని కోరేది ఎక్కువ వత్తులు, అక్షరాలు వున్న తెలుగు భాషను సంస్కరించడానికి ఏమైనా కార్యక్రమాలు తీసుకుంటారా? తమిళనాడులో సంస్కరించిన తరువాత సులువైన విధానం వాళ్లకు వచ్చింది. ఆ విధంగా భాషా అక్షరాన్ని సంస్కరించి తెలుగును పూర్తిగా ఉపయోగించుకోవడానికి ఎలాంటి చర్యలు చేపడతారు?

ఉ. 9-40

శ్రీ పి అశోకగజపతిరాజు:-అధ్యక్షా, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ చాలా ప్రాచీనమైన డిపార్ట్‌మెంట్. ఈ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ చేయడానికి ఏ భారతీయ భాష వాడినా అందరికి అర్థం అవుతుంది. ఇక్కడ ఉర్దూలో కూడా రిజిస్ట్రేషన్ చేస్తారు. డాక్యుమెంట్స్‌ను తెలుగులో , ఇంగ్లీషులో చేస్తారు. మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో మరాఠీలో కూడా చేస్తున్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేదు. అయితే ఇక్కడ తెలుగు భాషకు ప్రాముఖ్యత కలగాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వున్నది. కనుక ఈ భాషకు ప్రాముఖ్యత రావడం జరిగింది. మోడర్నైజేషన్‌లో సమస్య వస్తుంది. Technology is language neutral. టెలిఫోనులో ఏ భాషలో ఎవ్వరితో అయినా మాట్లాడవచ్చు. ఇప్పుడు మొత్తం కంప్యూటరైజేషన్‌కు వెళ్లాము. కానీ ఈ టెక్నాలజీని వెస్టర్న్ దేశాల వాళ్లు కనిపెట్టారు గనుక అక్కడి వారు తెలుగులో మాట్లాడరు గనుక కొన్ని చోట్ల ఇబ్బందులు రావడం జరుగుతూ వున్నది. ఇప్పుడు పూనేలో ఐక్య అని ఒక సాఫ్ట్‌వేర్ కంప్యూటర్ పని చేస్తున్నది. కానీ డేటాస్ దగ్గర పనికి రావడం లేదు. డేటాలో పనికి వచ్చే సాఫ్ట్‌వేర్ కనిపెట్టడానికి విపరీతమైన ప్రయత్నాలు జరుగుతూ వున్నాయి. మీరు కూడా ఏదైనా సలహాలు వుంటే దయచేసి సభ దృష్టికి తీసుకువస్తే అతి త్వరగా అది తీసుకురావడానికి అవకాశం వుంటుంది. తెలుగులో కూడా డేటాలో కావలసిన సమాచారం ఇవ్వడానికి ఆస్కారం కలుగుతుందనే ఉద్దేశ్యం వున్నా we are looking at technology. టెక్నాలజీ వచ్చిన మరుసటి రోజే ఈ పని చేయడానికి ఆస్కారం వుంటుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:- హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ రంగంలో అగ్రగామిగా వున్నది. ఇక్కడ అనేక భాషల నుంచి ఇతర భాషలకు మార్చే కార్యక్రమం చేపట్టడం జరుగుతూ వున్నది. ప్రభుత్వం తలుచుకుంటే తెలుగు భాషను తేలికగా కంప్యూటరైజేషన్ ద్వారా మార్చే అవకాశం వున్నది. దయచేసి దానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, 1995వ సంవత్సరానికి ముందర సాఫ్ట్‌వేర్‌ను గురించి పెద్దగా ఎవరు ఆలోచించకపోయినా ఈనాడు ఆలోచన చేస్తున్నారనే విషయం మనందరికి తెలుసు. There are no differences of opinion. We are all fond of Telugu. ఆలోచించే విధానంలో బేదాభిప్రాయాలు అసలు లేవు. అయితే రఘువీరారెడ్డిగారు నన్ను ఎందుకు అల్లరి పెడుతున్నారో నాకయితే అర్థం కావడం లేదు. సాఫ్ట్‌వేర్ దొరకగానే అది ఇంప్లిమెంట్ చేయడానికే ప్రయత్నిస్తాము.

**కల్లు చెట్ల కేటాయింపు**

ప్రశ్న నెం.214 (4240)

సర్వశ్రీ సున్నం రాజయ్య, నోముల నర్సింహయ్య(నక్రేకల్)– గౌరవనీయులైన మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఇంతకు మునుపు జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘిస్తూ గీత కార్మికుల సహకారసంఘం గీసే వారిదే చెట్టు అనే వారిని సంప్రదించకుండా చెట్లను కేటాయిస్తున్నందుకు కారణాలు ఏమిటి?
ఆ) చెట్లను కేటాయించడానికి ముందు సొసైటీలతో చర్చించే మునుపటి పద్ధతిని పునరుద్ధరించడం జరుగుతుందా?

**మద్యనిషేధం, ఆబ్కారీ శాఖ మంత్రి ( శ్రీ టి. సీతారాం)**

అ) నియమాలు, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ చెట్లను కేటాయించడం జరుగుతుంది.
ఆ) ఈ విషయం పరిశీలనలో వుంది.

శ్రీ నోముల నర్సింహయ్య:– అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి తెలియజేసేది ఏమిటంటే మంత్రిగారేమో పరిశీలనలో వున్నది అంటున్నారు. ఇది ఎక్సైజ్ యియర్. కల్లు ఏప్రిల్ మాసంలో బాగా వస్తుంది కాబట్టి ఏప్రిల్ మాసంలో నిర్ణయిస్తారు. ఇంతకు ముందు అది అక్టోబర్‌లో వుండేది. అది ఇప్పుడు ఏప్రిల్ మాసానికి వచ్చింది. ఏప్రిల్ మాసంలో నిర్ణయించడం ఎలా కరెక్ట్ అవుతుంది? నైజాం నవాబు కాలం నుంచి కూడా వాళ్ల వృత్తుల గురించి తెలుసు. మన ప్రభుత్వానికి నేను ఈ విషయం చెప్పాను. దానిని మాత్రం పట్టించుకోవడం లేదు. 98 కోట్ల రూపాయల ఆదాయం ప్రతి ఏటా ఇస్తూ వాళ్ల ప్రాణాల్ని ఫణంగా పెడుతున్న గీత కార్మికులకు సంబంధించి సహకార సంఘాలు లేని నాడు వాళ్లను పిలవకపోయేది. నైజాం కాలంలో కానీ ఇప్పుడున్న పరిస్థితులలో ఇంతకు ముందు కాంగ్రెస్ మరియు ఎన్.టి.ఆర్. కాలం వరకు పిలిచారు. ఇది పిలవకపోవడం వలన తాటిచెట్లు తెగుళ్లతో చచ్చిపోతున్నాయి. తుఫానులతో పోతున్నాయి. రోడ్ల వెడల్పు చేయడంలో తగ్గుతున్నాయి. ఇంతకు ముందు వున్న కోటా మీదనే డబ్బు కట్టమని సొసైటీల వారు గీత కార్మికులను వేధిస్తున్నారు. దీనికి సంబంధించి పాలసీని ఏర్పాటు చేసే ముందు, కోటా నిర్ణయించే ముందు పిలవడంలో ఇబ్బంది ఏమి వున్నది? ఇంతకు ముందు పిలిచే సాంప్రదాయాన్ని ఎందుకు పోగొట్టారు? ఇంకో విషయం నల్గొండ జిల్లాలో రెండు సంవత్సరాల క్రితం కలెక్టర్‌గారు ఒక ఫైన్ మార్నింగ్ 10 శాతం చెట్లు అక్కరలేని వాళ్లకు, అక్కర వున్న వాళ్లకు అందరికి పెంచారు. మాకు వద్దు మొర్రో అన్నా కానీ తీసుకోమంటారు. ఇదే పరిస్థితి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో వున్నది. నేను తమరి ద్వారా మంత్రిగారిని యాక్సెప్ట్ చేయమని ఒక విషయం కోరుతున్నాను. మీరు పాలసీ తయారు చేసే ముందు ఒక 10 రోజుల ముందు సొసైటీలో ధరఖాస్తులు తగ్గించుకోవడానికి కానీ, పెంచుకోవడానికి కానీ అవకాశం ఇవ్వండి. లేకుంటే ఎక్సైజ్ అధికారులు విపరీతమైన ఇబ్బందులు పెడుతున్నారు. దీనిని తగ్గించడానికి ఆ రకమైన ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, పాలసీని గురించి ముందు సంఘాలతోను, వివిధ రాజకీయ పార్టీలతోను చర్చిస్తే తప్పు ఏమి వుందని నర్సింహయ్యగారు అన్నారు. ఆల్‌రడీ చర్చించాము. మొన్న 19వ తేదీ నాడు గీత కార్మిక సంఘాలతోను, వివిధ రాజకీయపార్టీ ప్రతినిధులతోను చర్చించాము. వారు అమూల్యమైన సలహాలు ఇవ్వడం జరిగింది. క్రొత్త సంవత్సరం పాలసీలో వారి సలహాలు ఇంక్లూడ్ చేయడానికి ప్రయత్నం జరుగుతుంది. ఏప్రిల్ నెలలో మీరు పాలసీ తయారు చేస్తున్నారు. దాని మూలంగా ఇబ్బందులు వున్నాయనే విషయం చెప్పారు. నిన్న సంఘాలతో మాట్లాడినప్పుడు వారు కూడా వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. అక్టోబర్ గాకుండా సెప్టెంబర్ వుంటే బాగుంటుందనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. అలాగే చెట్లు నరకడం విషయంలో కానీ, రోడ్ల వైడనింగ్‌లో చెట్లు పోతున్న విషయంలో కానీ చెట్లు పెంచడం, అలాగే రీ అలకేషన్ విషయంలో కానీ వాళ్లు తగ్గించాలన్నా, పెంచాలన్నా సంఘాలతో చర్చించలేదనే అభిప్రాయాన్ని వారు వెలిబుచ్చారు. కాబట్టి వాళ్ల కోరిక మీదనే ఇది

చేయడం జరుగుతుంది. ఎలకేషన్ కానీ, తగ్గించడం కాని, పెంచడం కానీ దీని విషయంలో ఏజ్‌ఓల్డ్ సర్వే జరిగింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్యూమరేషన్ జరగలేదు. ఆ ప్రతిపాదన కూడా ఇప్పుడే వచ్చింది కాబట్టి రీ ఎన్యూమరే షన్ చేయడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడానికి ఆలోచిస్తున్నది. ఏదైనా ఎప్పుడైనా టిటిఎ రిక్వస్ట్ మీదనే చెట్లు అలాట్ చేయడం జరుగుతుంది. ఒక వేళ అలాంటిది ఎక్కడైనా వారికి భిన్నంగా జరుగుతే తప్పనిసరిగా స్పెసిఫిక్ కేసులు వుంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురండి. ఎట్టి పరిస్థితులలోను వాళ్లతో చర్చించిన తరువాతనే చెట్ల అలాట్‌మెంట్ చేయాలన్న ఆలోచనతో ప్రభుత్వం వున్నది. సంఘం తాలూకు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ఏ నిర్ణయాలైనా వాళ్లతో చర్చించిన తరువాతనే తీసుక్టోవడం జరుగుతుంది. పాత పద్ధతిని అమలు చేస్తారా అని అడిగారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఏప్రిల్ నెలలో గీత కార్మికుల దగ్గర డబ్బులు వుంటాయి. మీ వాళ్లు ఫిబ్రవరిలోనే డబ్బులుకట్టమని వేధిస్తున్నారు. ఈ విషయాన్ని పరిశీలించండి. 40 మందికి ఎక్స్‌గ్రేషియా విషయంలో కాలపరిమితి లేదని ఆపద్భంధు రిజక్ట్ చేసింది. ఇబ్బందులు పెడుతున్నారు. మంజూరు చేసిన ఎక్స్‌గ్రేషియాకు ఇంకా రూ. 11 కోట్లు కావాలి. ఈ సంవత్సరం కేటాయింపులు లేవు. ఏ రకంగా అధికంగా యిస్తారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం:- ఎక్స్‌గ్రేషియా విషయం చెప్పారు. నా దగ్గర వివరాలు వున్నాయి. ఈ సంవత్సరం డెత్ కేసులు, పార్షియల్ డిజేబుల్ కేసులు, ఫుల్లీ డిజేబుల్ కేసులువున్నాయి. వీటిలో డెత్ కేసులను ప్రాధాన్యతగా భావించి డబ్బులు విడుదల చేయడం జరిగింది. మిగిలినవి ఇంకా కొన్ని జిల్లాలలో పెండింగ్‌లో వున్నాయి. అవి కూడా వివరాలు ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

ఉ.9.50

పెండింగ్ కేసెస్ ఏవైతే ఉన్నాయో అవన్ని వచ్చిన తరువాత వాటి మీద స్పెసిఫిక్‌గా నిర్దుష్టమైన కాలపరిమితిలో పెండింగు కేసులకు ఎక్స గ్రేషియాకు సంబంధించి అన్ని కేసులు క్లియర్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది.

శ్రీ కె. సత్యనారాయణ గౌడ్(చొప్పదండి):- మేడమ్ ఒక్కసారి అవకాశం ఇవ్వండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- అమ్మా అర నిముషం ఇవ్వండి.

MADAM SPEAKER: Shall I postpone the question? Mr. Satyanarayan Goud, do you want to speak? What can I do?

శ్రీ నోముల నర్సింహయ్య:- అమ్మా అర నిముషం ఇవ్వండి. చాలు.

మేడమ్ స్పీకర్:- ఇవ్వాళ డిమాండ్స్ వస్తాయి. అప్పుడు మాట్లాడండి. అందరికీ తప్పకుండా అవకాశం ఇస్తాను. I will give opportunity, ప్లీజ్ నర్సింహయ్య గారు కో ఆపరేట్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య:- తడకమళ్ల విలేజ్ నల్గొండ జిల్లా నేను స్వయంగా దరఖాస్తు పెట్టాను. తగ్గించమని. కోటా తీసి వేయడం లేదు. డబ్బులు వసూలు చేస్తున్నారు. దయచేసి చూడండి. నేను వేరే ఉద్దేశంతో అనడం లేదు. దీనిని ఒప్పుకోవడంలో ప్రభుత్వానికి నష్టం లేదు. ''నాదన్నా నాకివ్వు రాజన్న దేవుడా '' అని గీత కార్మికులు అంటున్నారు. రామారావు గారు చేశారు. దయచేసి మీరు చేయించండి.

శ్రీ టి. సీతారామ్:– నేను చాలా క్లియర్‌గా చెప్పాను. ఏ జిల్లాలో అయినా సొసైటీలను సంప్రదించకుండా చెట్లు ఎలకేట్ చేస్తే స్పెసిఫిక్‌గా కేసెస్ ఉంటే వారు రిప్రజెంటేషన్ ఇస్తే I will take care. ఈ రోజే నేను ఇన్‌స్ట్రక్షన్స్ పంపిస్తాను. తప్పకుండా చర్య తీసుకుంటాను. పాత సొసైటీలతో సంప్రదించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా అన్నారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది. నిన్న సంఘాలతో మాట్లాడినప్పుడు, వివిధ రాజకీయ పార్టీలతో మాట్లాడినప్పుడు వారి అభిప్రాయాలు వెలిబుచ్చారు. ఆ ప్రతిపాదన కూడా ప్రభుత్వం పరిశీలనచేస్తుంది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Question No.215 (4497) postponed at the request of the Member.

## అన్ని గిరిజన తెగల అభివృద్ధికై పథకం

క్వ నెం.216 (4383)

శ్రీమతి జి. ఉమ(తెనాలి), సర్వశ్రీ సీతంశెట్టి వెంకటేశ్వర రావు, కె. రేవతిపతి, పల్లె రఘునాధ రెడ్డి – గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.రాష్ట్రంలో 33 గిరిజన తెగల అభివృద్ధికి రిజర్వేషన్లను కల్పిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతున్నప్పటికి, కేవలం రెండు తెగలు మాత్రమే ఈ ప్రయోజనాలను ఉపయోగించుకొంటున్న మాట వాస్తవమేనా,
ఆ. అయితే, మిగిలిన గిరిజనుల అభివృద్ధికి మార్గం సుగమం చేసేందుకు, మిగిలిన తెగలను వర్గీకరించడానికి ప్రభుత్వం ఒక పధకాన్ని ప్రవేశపెడుతుందా,
ఇ.అయితే, ఆ పధకం వివరాలు ఏమిటి?

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి ఎమ్. మణికుమారి)**

అ. లేదండీ.
ఆ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ.ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డా.జి. ఉమ:– మంత్రి గారు సమాధానంలో లేదని చెప్పారు. అయితే ఈనాడు రాష్ట్రంలో 33 గిరిజన తెగల సమాన సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుంది? ముఖ్యంగా మా ప్రాంతంలో ఉన్న ఎరుకల, యానాది, చెంచు కులాల వారి అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి? అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అక్కడ సిఎస్ఎస్ ద్వారా కాని స్పెషల్ సిఏ ద్వారా కాని వస్తున్న నిధులు కేవలం గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనుల అభివృద్ధికే కేటాయించడం జరుగుతుందా? లేకపోతే రాష్ట్రంలో ఉన్న ఇతర గిరిజనేతర అభివృద్ధి కోసం ఈ నిధులు కేటాయించడం జరుగుతుందా?

శ్రీమతి ఎమ్. మణికుమారి:– అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగినట్లు ఈ రాష్ట్రంలో ఉన్న 33 గ్రామాలలో గిరిజనులకు ఎటువంటి బేధం లేకుండా అందరికీ సమానంగా అన్ని ఫెసిలిటీస్, రిజర్వేషన్స్ కూడా అందించడం జరుగుతోంది. ప్రభుత్వ

పథకాలు అమలు చేయడం జరుగుతోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు ఏ విధంగా చేస్తున్నారు అని గౌరవ సభ్యురాలు అడిగారు. అది నోటిఫై ఏరియాకు సంబంధించి గిరిజన ప్రాంతాలలో నిధులు ఇవ్వడం జరుగుతోంది. అదే విధంగా సబ్ ప్లాన్ ఏరియాలో ఉన్న ట్రైబల్స్‌కు ప్రత్యేకించి ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేటాయించిన నిధులు వారికి కావలసిన డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ మొత్తం వారికి సమకూర్చడం జరుగుతోందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

## నిజామాబాద్ జిల్లా, పిట్లం మండలంలోని గుడిమేగాం వద్ద రిజర్వాయరు నిర్మాణం

స్వల్పవ్యవధి ప్రశ్న నెంబరు –216–ఎ ( 4546–ఇ )

కుమారి అరుణ తార (జుక్కాల)– గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజెస్తారా?

అ.1985 లో పిట్లం మండలంలోని గోడేమేగావ్ గ్రామం వద్ద రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రభుత్వం సర్వే చేసిన విషయం వాస్తవమేనా,
ఆ.రిజర్వాయరు క్రింద కనీసం 1000 ఎకరాల భూమి సాగు అయ్యే విషయం కూడా వాస్తవమేనా,
ఇ.అయితే ఈ రిజర్వాయరును నిర్మించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**శ్రీ కడియం శ్రీహరిః**

అ.అవునండీ.
ఆ.లేదండీ. 1570 ఎకరాలు సాగు కావచ్చును.
ఇ. పై పథకాన్ని ఇఇసి ఆర్థిక సహాయ కార్యక్రమం క్రింద ప్రతిపాదించడం జరిగింది. 1988 లో రు.175.15 లక్షల మొత్తానికి పరిపాలక మంజూరును ఇవ్వడమయింది. అయితే, విలువైన తమ భూములు ముంపుకు గురి అవుతాయి కాబట్టి లబ్ధిదారులు కానటువంటి వారి నుండి వ్యతిరేకత రావడం మూలంగా ఈ ప్రాజెక్టును చేపట్టలేదు. పై పరిస్థితి దృష్ట్యా, ఈ ప్రాజెక్టును చేపట్టకూడదని 1990 సంవత్సరంలో నిర్ణయించడం జరిగింది.

కుమారి అరుణతార:– మేడమ్, ఇది ఇంటర్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు. మెదక్ జిల్లాలోని కింగ్టి మండల్, అలాగే నా కాన్‌స్టిట్యుయన్సీలో ఉన్న పిట్లం మండలంలో గోడేమేగావ్ విలేజ్‌లో ఈ కాకి వాగు ఉంది. అయితే 1985 లో దీనిని సర్వే చేయించడం జరిగింది. అప్పుడే అడ్మినిస్ట్రేటివ్ మరియు టెక్నికల్ శాంక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. అయితే basing on Collectors report దీనిని కన్సిడరేషన్ లోకి తీసుకు రావద్దని వదిలేశారు. మినిస్టర్ గారు చెప్పినట్లు అప్పుడు రైతులు వారి భూములు సబ్‌మర్జన్ లోకి వస్తాయని చెప్పి టేకప్ చేయలేదు. మా మండలం మొత్తం నాన్ కమాండ్ ఏరియా. అక్కడ చెరువులు కాని, కుంటలు కాని లేవు. ఏదైనా డ్రౌట్ వచ్చినప్పుడు చాలా ఎఫెక్ట్ అవుతుంది. ఈ మండలంలోని రైతులు ఇప్పుడు వారి భూములు ఇవ్వడానికి ముందుకు వస్తున్నారు. ఆ రిపోర్టు రివోక్ చేసి ఏమైనా చర్యలు తీసుకుని మళ్లీ ప్రాజెక్టు టేకప్ చేస్తారా? రైతులు ఖచ్చితంగా ఒప్పుకుంటున్నారు కాబట్టి ఈ ప్రాజెక్టు టేకప్ చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి:– అధ్యక్షా, గతంలో సర్వే చేసిన తరువాత నారాయణ్‌ఖేడ్ కాన్‌స్టిట్యుయన్సీలో కింగ్టి మండలం లో వాల్యుబుల్ ల్యాండ్స్ ఒక్కో లాండ్ 1988 లోనే లక్ష రూపాయలు ఎకరం ఉంది. ప్రాజెక్టు కన్నా భూములు సబ్‌మర్జ్ కాస్ట్ ఎక్కువ

అవుతుంది కాబట్టి ఈ ప్రాజెక్టు లాభం లేదు కాబట్టి కలెక్టర్ మెదక్ నుంచి రిపోర్టు తెప్పించి కలెక్టర్ నిజామాబాద్‌కు పంపారు. తరువాత దీనిని ప్రభుత్వం డ్రాప్ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల లాభం లేదు. మెదక్ జిల్లాలో నారాయణ్‌ఖేడ్ మొదలే వెనుకబడిన ప్రాంతం. దానిలో కింగ్టి మండలం చాలా వెనుకబడి ఉంది. 1988 లోనే ఎకరాకు లక్ష రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడైతే రు.5.00 లక్షలు భూమి ఖరీదు ఉంది. దీని వల్ల లాభం లేదు. ప్రభుత్వం ఆల్‌రెడీ డ్రాప్ చేసింది కాబట్టి మళ్లీ టేకప్ చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కడియం శ్రీహరి:- ఈ వివాదం ఇంతకు ముందు కూడా తలఎత్తింది. అందుకే మెదక్ కలెక్టర్, నిజామాబాద్ కలెక్టర్ వీరిద్దరూ, ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన వారు అంతా కూడా ల్యాండ్ ఇన్స్పెక్ట్ చేసి రైతులతో మాట్లాడారు. వాళ్లు ఒప్పుకోలేదు. ఇద్దరు కలెక్టర్స్ గవర్నమెంటుకు రికమెండ్ చేశారు. ఈ ప్రాజెక్టు టేకప్ చేయవలసిన అవసరం లేదన్నారు. దీని వల్ల సబ్‌మర్షన్స్ ఎక్కువ వస్తున్నాయని దాని వల్ల ఈ ప్రాజెక్టు టేకప్ చేయడం లేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

కుమారి అరుణతార:- ఆ రైతులే టేకప్ చేయమని ముందుకు వస్తున్నారు. ప్రాబ్లమ్ లేదు. వారు ముందుకు వస్తున్నారు కాబట్టి టేకప్ చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి:- ఒక్క సింగిల్ మెంబర్ ముందుకు వచ్చినా టేకప్ చేయండి. ఎవరూ కూడా ముందుకు రావడం లేదు.

శ్రీ కడియం శ్రీహరి:- దీనిలో కన్‌ఫ్యూజన్ లేదు. కాంట్రవర్సీ లేదు. రెండు జిల్లాల కలెక్టర్లు కూడా ఈ ప్రాజెక్టు వయబుల్ కాదు అన్నారు. ల్యాండ్ ఓనర్స్ కూడా ముందుకు రావడం లేదు అని దానిని నెగటివ్ చేస్తూ, ప్రపోజల్ గవర్నమెంట్‌కు పంపించారు. కలెక్టర్స్ రికమెండేషన్ కూడా యాక్సెప్ట్ చేశాము. ప్రస్తుతం పున: పరిశీలన చేసే పరిస్థితి లేదు.

## విశాఖపట్నం జిల్లా, మాడుగుల మండలంలో పాడేరుపై రిజర్వాయరు పనులను త్వరితంగా పూర్తిచేయుట

స్వల్ప వ్యవధి ప్రశ్న నెంబరు 216- బి( 4550-జడ్)

శ్రీ బలిరెడ్డి సత్యారావు(చోడవరం) - గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ. విశాఖపట్నం జిల్లా, మాడుగుల మండలం, రావిపాలెం గ్రామం దగ్గర పెద్దేరు పై రిజ్వాయరు నిర్మాణం కు సంబంధించిన పని మందకొడిగా కొనసాగుతున్న విషయం వాస్తవమేనా?
ఆ. అయితే, ఈ పని ఎప్పుడు పూర్తవుతుంది?

ఇ. జిల్లాల్లోని వివిధ మండలాల్లో కొత్త ఆయకట్టును తీసుకు వచ్చేందుకు ఏదేని సర్వేను చేయడం జరిగిందా?
ఈ. అయితే అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

**శ్రీ కడియం శ్రీహరిః**

అ. లేదండీ. విశాఖపట్టణం జిల్లా, మాడుగుల మండలం, రావిపాలెం గ్రామం దగ్గర పెద్దేరుపై రిజర్వాయరు నిర్మాణం పని చురుగ్గా జరుగుతున్నది.
ఆ. 2003 జూన్ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమైనది.
ఇ. అవునండీ.
ఈ. ఈ ప్రాజెక్టు క్రింద 12,166 ఎకరాల మేరకు కొత్త ఆయకట్టును ప్రతిపాదించడమయింది. 4,646 ఎకరాల విస్తీర్ణానికి సంబంధించి సర్వే పని పూర్తయింది. మిగిలిన 7514 ఎకరాల కొత్త ఆయకట్టు సర్వే పని కొనసాగుతున్నది. అన్ని విధాల ఆ పని 3/2003 నాటికి పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.
ఉ.10.00

శ్రీ బి సత్యారావు ః- అధ్యక్షా, మార్చి 2003 నాటికి పూర్తి చేస్తామని మంత్రి గారు చెప్పారు. దాని జోలికి పోవడం లేదు. చాలా సంతోషం, అందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అయితే ఈ ప్రాజెక్టులో 17,400 ఎకరాలకు నీరిస్తామని నిర్దేశించబడింది. వారు 12 వేల ఎకరాలకు సర్వే అయిందని చెబుతున్నారు. నాకు తెలిసి, ఎక్జిస్టింగ్ ఆయకట్టు 5,300 ఎకరాలు. కొత్త ఆయకట్టు 3,500 ఎకరాలకు సర్వే జరిగింది. మొత్తం ఆయకట్టు 8,800 ఎకరాలకు సర్వే అయింది. అన్ని ఎకరాలకు ఇంకా అవకాశం ఉంది. పదేపదే మేము డీడీఆర్‌సి మీటింగుల్లోను, ఇంజనీర్లతోనూ కలిసి చెప్పినప్పటికీ, మాకు సర్వే చేయడానికి స్టాఫ్ లేరని చెబుతున్నారు. మంత్రి గారి దృష్టికి తెస్తున్నాను.

బుచ్చయ్యపేట, రావికతం ఏరియా చాలా డ్రై ఏరియా. వర్షాధారమైనది. వర్షం పడి చెరువులు నిండితేనే పంట పండుతుంది. మంచినీటి కరువు కూడా ఆ గ్రామాల్లో ఉంది. ఆ గ్రామాల్లో సర్వే చేస్తే, 10-12 గ్రామాలు బుచ్చయ్యపేట, ఐతంపూడి, గుండెంపూడి, పెద్ద మదిన, కొండపాలెం, కొండపాలెం అగ్రహారం, దిబ్బిడి, కందిపూడి గ్రామాలలో చెరువుల సిస్టం ఉంది. ఒక్కసారి ఈ చెరువులను నింపినట్లయితే కరువు పోవడమే కాకుండా, అక్కడ సస్యశ్యామలం అయ్యే అవకాశం ఉంది. వీటిని సర్వే చేయించారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

రెండవది, ఈ ప్రాజెక్టు కింద ఉన్న గ్రామాల పక్కనే కొత్త ప్రాజెక్టులు కూడా శాంక్షను చేశారు. తారకరామ ప్రాజెక్టు అందులో ఒకటి. తాచేరు ప్రాజెక్టు ఒకటి. ఇవన్నీ దగ్గర దగ్గర 3 ప్రాజెక్టులు తయారయ్యాయి. వరమగడ్డ, శంకరం స్కీము వంటివి. ఈ స్కీములు ఏ గ్రామాలలో ఉన్నాయో వీటిని పెబ్బేరు మీద ఇవే గ్రామాలను చూపిస్తున్నారు. శాంక్షను అయిన ఎస్టిమేటు చూడండి. అందుచేత డ్రై ఏరియా గ్రామాలకు ఇస్తే బాగుంటుంది. ఉదాహరణకు, తారకరామ ప్రాజెక్టు కింద చూపిస్తున్న విలేజీలలో యాక్చ్యువల్‌గా అని కోసం రిజర్వాయరు కింద ఇరిగేట్ అవుతున్నాయి. నా నియోజకవర్గంలో ఆ రెండు గ్రామాలున్నాయి. సస్యశ్యామలంగా 3 పంటలు పండుతున్నాయి. వాటిని కూడా ఇదే ప్రాజెక్టులో చూపిస్తున్నారు. దయచేసి డ్రై ఏరియాలలోఉండే గ్రామాలను చూపించి, నీరిస్తే సస్యశ్యామలంగా పండే అవకాశం ఉందని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మూడవది, పక్కనే ఉన్న రైవాడ రిజర్వాయరు కింద ఎంసిఎఫ్‌టికి 10 ఎకరాలకు నీరిస్తున్నారు. ఈ ప్రాజెక్టు కింద 6 ఎకరాలకు మాత్రమే నీరిచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇంజనీరింగ్ సర్వే రిపోర్టు 1984-85 నుంచి సుమారు 11 ఎకరాల నుంచి 15 ఎకరాల వరకూ నీరిచ్చే అవకాశం ఉందని చెప్పింది. ఆ విధంగా దీనిలో ఎక్కువ తీసుకోడానికి అవకాశం కల్పిస్తే, సుమారు 23 వేల ఎకరాలకు నీరందుతుంది. ఇది మంచి ప్రాజెక్టు, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాన్ని కలిగిస్తుందని మంత్రి గారిని మీద్వారా సమాధానం కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ రెడ్డి సత్యనారాయణ(మాడ్గుల) :- అధ్యక్షా, ఈ పెద్దేరు రిజర్వాయరు నా నియోజకవర్గంలో ఉంది. గతంలో కోట్ల విజయభాస్కర రెడ్డి గారు దీనికి శంకుస్థాపన చేశారు. అయితే ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రూ.38 కోట్ల 50 లక్షలు ఇచ్చి, కనీసం శంకుస్థాపన కూడా చేయలేదు. అంటే పనులు కావాలనే గాని, ప్రచారం కాదని. ఈ మంచి కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని గౌ.ముఖ్యమంత్రి గారు నాబార్డులో రూ.38 కోట్ల 50 లక్షలు పేద ప్రజానీకాన్ని ఆదుకోవాలని కేటాయించారు. ఇది నా నియోజకవర్గంలో ఉండటం వల్ల నేను రెండు మూడు రోజుల కొకసారి వెళ్లి చూస్తే, పనులు శరవేగంగా రాత్రింబవళ్లు జరుగుతున్నాయి. 12 వేల ఎకరాలకు ఉపయోగించే ఈ పనిలో డబ్బు చాలా సేవింగ్ అవుతుంది. మంత్రి గారిని కోరేది, చాలావరకు లెస్ టెండర్సులో పాడటం వల్ల రూ.8 కోట్ల వరకూ సుమారుగా మిగులుతున్నాయి. గతంలో కేవలం 100 శాతం , 200 శాతం పాడటం జరిగింది.

మా చిన్నతనంలో ఒక సామెత చెప్పేవారు. " రాజుల సొమ్ము రాళ్ల పాలు, ★★ ** " అని. అలాంటి పరిస్థితి కాకుండా దీనిలో సుమారు రూ.7 నుంచి రూ.8 కోట్లు మిగులుతుంది.

( కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యుల నుంచి అంతరాయం)

నేను సృష్టించింది కాదయ్యా, జనం చెప్పేది చెప్పానంతే.

SRI N. RAGHUVEERA REDDY: Let him withdraw that, Madam.

MADAM SPEAKER: I will expunge it from the records.

SRI N. RAGHUVEERA REDDY: No, Madam. He has to withdraw it.

MADAM SPEAKER: I am expunging it from the records. What more do you want?

శ్రీ రెడ్డి సత్యనారాయణ :- ముఖ్యంగా నేను కోరేది, మిగిలిన డబ్బుతో సిమెంట్ లైనింగ్ గాని, లెఫ్ట్ కెనాల్ వర్కు గానీ, ఫిసీ కల్చర్ గాని, టూరిజాన్ని గాని డెవలప్ చేయడానికి అవకాశం ఉంటుంది. వీటిని సత్వరంగా పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి గారిని, మంత్రి గారిని కోరుతూ, ఈ 4 కార్యక్రమాలను పూర్తి చేయాలని కోరుతున్నాను. మెట్ట ప్రాంతాలకు నీరు ఇవ్వాలని, ప్లాను ప్రకారం కంప్లీట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడింది మీరు వినలేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెసు పార్టీ గురించి అనుచితమైన వ్యాఖ్యలు చేశారు.

---

** Expunged as ordered by the Chair

MADAM SPEAKER: I will expunge it from the record.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :– మరి తెలుగుదేశం పార్టీ గురించి మా దగ్గరేమనుకుంటారో తెలాసా? ★★

మేడమ్ స్పీకర్ :– మీరు చెప్పింది కూడా ఎక్స్‌పంజ్ చేస్తున్నాను రికార్డుల నుంచి. రెడ్డి సత్యనారాయణగారు, రఘువీరారెడ్డి గారు చెప్పినవి రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :– అధ్యక్షా, సత్యారావు గారు చెప్పినట్లు ఈ మీడియం ఇరిగేషను ప్రాజెక్టు కింద 17,460 ఎకరాలు సాగవుతుంది. దీనిలో స్టెబిలైజేషను 5,300 ఎకరాలు, కొత్త ఆయకట్టు 12,166. నేను చెప్పింది కొత్త ఆయకట్టు గురించి. స్టెబిలైజేషను చిగురించి కాదు. ఈ కొత్త ఆయకట్టుకు సంబంధించి ఇప్పటివరకూ 4,446 సర్వే పనులు పూర్తి అయ్యాయి. ఇంకా 7,514 ఎకరాల సర్వే పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది. అదే విధంగా,అంతకుముందు ఈ ప్రాజెక్టు నాబార్డు కింద టేకప్ చేయడం జరిగింది. 1999లో రు.38 కోట్ల 41 లక్షలతో ఎడ్మినిస్ట్రేటివ్ శాంక్షను ఇచ్చాము. ఇప్పటివరకూ దాదాపు రూ.12 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెటులో రూ.11 కోట్ల 19 లక్షలు కేటాయించడం జరిగింది. నాబార్డు అసిస్టెన్సు ఉంది కాబట్టి ఖచ్చితమైన ప్రణాళికతో జూన్ 2003 నాటికి పూర్తి చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.
ఉ. 10 . 10

అదేవిధంగా రైవాడ రిజర్వాయరు క్రింద 1 టిఎంసి కి 10 వేల ఎకరాలకు సాగునీటి ప్రణాళిక రూపొందించాము . ఈ మీడియం ఇరిగేషన్ రిజర్వాయరుకు 1 టిఎంసి కి 6 వేలు అందించేవిధంగా ప్రణాళిక రూపొందించారు అని చెప్పారు . ఇంకా బుచ్చయ్యపేట, రావికమతం మండలాలల్లోని ట్రైబల్ విలేజెస్‌కు కూడా సాగునీరు అందించితే బాగుంటుందని చెప్పారు . తప్పకుండా వీటిని పరిశీలించడం జరుగుతుంది . రెడ్డి సత్యనారాయణగారు ప్రత్యేకంగా టూరిజం, ఫిషీ కల్చర్, లెఫ్ట్ కెనాల్ గురించి చెప్పారు . దానిని గురించి పరిశీలిస్తామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ బి సత్యారావు : అధ్యక్షా, రెడ్డి సత్యనారాయణ గారు మాట్లాడుతూ, కాంగ్రెస్‌పార్టీ ఏమీ చేయలేదు, టిడిపి వారు చేశారని అన్నారు . నాబార్డు నుండి నిధులు మంజూరు చేశారు కాబట్టి మిమ్ములను అభినందిస్తున్నాను . కాంగ్రెస్‌పార్టీ 50 సంవత్సరాల నుండి ఈ ప్రాజెక్టుకు నేను మీడియం ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు, సి డబ్ల్యు సి క్లియరెన్స్ కోసం రెండు మూడుసార్లు ఢిల్లీ వెళ్లి ప్రయత్నం చేసి శాంక్షన్ చేయించి, ఆమోదం తెచ్చింది కాంగ్రెస్‌పార్టీ అని మర్చిపోయి ఉండవచ్చు . ఆ రకంగా మాట్లాడడం సబబు, న్యాయం కాదని మీద్వారా మనవిచేస్తున్నాను .

శ్రీ కడియం శ్రీహరి : నాబార్డు క్రింద ఈ మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టినందుకు అభినందనలు తెలిపారు . ధ్యాంక్స్ .

MADAM SPEAKER : Question hour is over. Now zero hour.

## జీరో అవర్

డా జి చిన్నారెడ్డి : అధ్యక్షా, మొన్నటి రోజు వార్తపేపరు మొదటిపేజీలో , ఇది ఎక్సయిజు శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం . మంత్రి బంధువా, మజాకా, ఆ కల్లు దుకాణం అంటే అధికారులకు హడలు అన్న శీర్షిక రావడం

జరిగింది . రాష్ట్ర రాజధాని నడి బొడ్డున ఈనాడు లైసెన్సు లేకుండా ఒక కల్లుదుకాణం నడుస్తున్నది . దీనిని నడిపే సొసైటీకి 6 దుకాణాలు నడపడానికి లైసెన్సు ఉంది . ఈ 6 దుకాణాలు ఒకేచోట డిపో పెట్టుకుని నడపాలనే నిబంధన విధించడం జరిగింది . కాని డిపో పేరుతో దుకాణం పెట్టి దానికి ఎలాంటి లైసెన్సు లేకుండా నిర్వహిస్తూ, నెలకు రు 40 వేల రూపయల కల్లు అమ్మడం జరిగింది . ఇది పూర్తిగా మందు కల్లు . చెట్ల నుండి వచ్చిన కల్లు కాదు . ఒక్కొక్క సీసా రు 10 లకు అమ్మడం జరుగుతున్నది . ఆ కల్లు సేవించిన పేదవర్గాలు, కులీలు తమ ఆరోగ్యం పాడుచేసుకోవడం జరుగుతున్నది . ఆ విధంగా రోజుకు రు 40 వేలు, నెలకు రు 12 లక్షలు సంవత్సరానికి రు 1 కోటి 44 లక్షల ఈ మాదిరిగా 8 సంవత్సరాల నుండి నడుస్తున్నది . దాదాపు రు 11 కోట్ల 52 లక్షలు ప్రభుత్వం కండ్లు కప్పి ఈ దుకాణం ద్వారా సంపాదించడం జరిగింది . ఈ సొసైటి అధ్యక్షుడు యాదగిరి గౌడ్, నడిపిస్తున్న వ్యక్తి అరవింద్ గౌడ్, బాలరాజ్ గౌడ్ అనే వ్యక్తులు . బాలరాజ్ గౌడ్ అనే వ్యక్తి గతంలో పి డి యాక్ట్ క్రింద అరెస్ట్ కావడం జరిగింది . ఈరోజు ఇచ్చిన వార్తలో ఈనాడు ఉండే ప్రభుత్వానికి ముఖ్యమైన సీనియర్ మంత్రిగారి బంధువు కాబట్టి ఎక్సయిజ్ గానీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గానీ వారి దగ్గరకు పోలేని మాట రాయడం జరిగింది . మా అందరి అనుమానం హోం శాఖ మంత్రిగారి బంధువు అని . దానిపై చెప్పాల్సిన బాధ్యత ఉందని మనవిచేస్తున్నాను . ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు . రాష్ట్రఖజానాకు ఈ విధంగా చిల్లులు పెట్టబడుతున్నది, అన్యాయం జరుగుతోందనే మాట చెబుతూ, రాష్ట్రానికి రావలసిన ఆదాయం ఈవిధంగా జార విడుచుకుంటుంటే, అది కూడా అన్ సోషల్ ఎలిమెంట్స్ అవకాశం ఇవ్వడం చాలా తప్పని మనవిచేస్తున్నాను . రాష్ట్ర రాజధానిలో హైదరాబాద్ నడిబొడ్డున ఇలాంటి అన్యాయం జరుగుతూ ఉంటే చూస్తూ ఊరుకోవడం మంచిది కాదు . మిగతా జిల్లాల్లో ఇలాంటి కార్యక్రమాలు చాలా జరుగుతున్నాయి, వీటి అన్నింటికీ చర్య తీసుకోవలసిన అవసరం ఉంది . తగినవారిపై చట్టపరంగా , ప్రభుత్వానికి ఆదాయం వచ్చే మాదిరి చర్య తీసుకోవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను .

శ్రీ తమ్మినేని సీతారాం : అధ్యక్షా, ఇది పేపర్ ద్వారా ప్రభుత్వదృష్టికి వచ్చింది . దీనిమీద ఆల్‌రడీ చర్యలు ప్రారంభించడం జరిగింది . ఎవరు ఈ కార్యక్రమంలో వున్నా ప్రభుత్వం ఎట్టి పరిస్థితిలో కూడా నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకోవడం జరుగుతుంది .

శ్రీ టి దేవందర్ గౌడ్ : మేడమ్ స్పీకర్‌గారూ, వారికి అనుమానం వచ్చింది కనుక నేను క్లారిఫై చేయదలచుకున్నాను . అధ్యక్షా, ఏదన్నా ఒక సమస్య వస్తే వారు పత్రికలలో రాయడం, ఇక్కడకు వచ్చి దానిని లేవనెత్తడం మొదట ఇది మంచి సంప్రదాయం కాదని గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను . They must understand the problems of the society. సొసైటీలో ఎటువంటి సమస్యలు ఉన్నాయో మీకు తెలుసు . మొదటి నుండి ఎటువంటి, ఎలాంటి సమస్యలు ఎప్పుడు వచ్చినా, ఎక్కడ కూడా నేను ఇంటర్‌ఫియర్ అయ్యే ప్రసక్తి లేదు . ఎప్పుడయినా సరే, ఎక్కడయినా సరే, ఏ సందర్భం అయినా సరే ఇంటర్‌ఫియర్ కావడం From the day-1, I have been telling. నేను కొంతకాలం ప్రోహిబిషన్ మినిస్టరుగా చేశాను . ఆ సదర్భం నుండి ఇప్పటివరకు చాలామంది సొసైటీలో దళారులు ప్రవేశిస్తున్నారు . వారిని కంట్రోల్ చేయాలి . పేద గీత కార్మికుడు తిండికి లేకుండా, వంటికి గుడ్డలు లేకుండా తిరుగుతున్నాడు . వారి పేరు చెప్పుకుని కొన్ని సొసైటీలు ఈ విధంగా నడుస్తున్నారు . మీరు ఉన్నప్పుడు ఈ సమస్య ఉంది, మేము ఉన్నప్పుడు ఈ సమస్య ఉంది . దీనిని ఏ విధంగా తగ్గించాలనే దానికి ప్రయత్నం చేస్తున్నాము . ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడేప్పుడు కూడా కొత్త ఎక్సయిజ్ పాలసీ గురించి అని పొలిటికల్ పార్టీల అభిప్రాయం తెలుసుకుని ఏ విధంగా కర్టెన్ చేయాలో ఆలోచించాలి, ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు . వాళ్ల పేర్లు చెప్పి కొని ఈ విధంగా చేయడం, హైదరాబాదు చుట్టుప్రక్కల చాలా ఏరియాలలో చేస్తున్నారు . చాలా స్పష్టంగా ఈ విషయంలో నేను కూడా ఎవరితో సంబంధాలుండే ప్రసక్తి లేనే లేదు . ఎప్పుడయినా, ఎవరయినా సరే ఇంటర్‌ఫియర్ అయినట్లుగా ఒక విషయం చెప్పమనండి వారిపై కఠినచర్య

తీసుకోడానికి సిద్ధంగా ఉన్నాము . పొలిటికల్ కన్‌ఫ్యూజన్ పెట్టి ఏదోరకంగా బురద చల్లితే పోతుంది అని చెప్పి......because I am the Home Minister... కొంతమంది మీద యాక్షన్ తీసుకోవాలని నా దృష్టికి వస్తే తప్పదు We will act against them. అటువంటి క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్‌లో వుండి ఏదో ఒకటి చేయించి, ఈ మధ్యకాలంలో ఇది ఒక తతంగంగా చేస్తున్నారు . ఈ విధంగా కొంతమంది డెలిబరేట్‌గా రాజకీయంగా లాభం లేదని పర్సనల్‌గా ఎటాక్ చేయాలని కొన్ని సంస్థలు చాలా ఆర్గనైజ్డుగా తయారు చేసుకుని ఈ విధంగా కొంతమందిని తయారుచేస్తున్నా రు . ఈ విషయంలో అదే జరిగింది . నేను ఏ మాత్రం పొలిటికల్‌గా as long as we are clear-- ఎవరికీ అనవసరంగా తలవంచే ప్రసక్తి ఉండదు . రాజకీయాలలో ఉన్న ప్రతి క్షణం ఎటువంటి సఘటనలు తప్పుడు పనులకు మద్దతు చేయడం గానీ, నా దృష్టికి వస్తే వూరుకోవడం గానీ జరగనే జరగదని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను .

డా ఎం వి మైసూరా రెడ్డి : ఈ కేసులో ఏమి చేస్తారు ? పత్రికలలో వచ్చింది .

మేడమ్ స్పీకర్ : చెప్పారు కదా . ఇది జీరో అవర్ . వారు చెప్పారు కదా .

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ (మహారాజ్‌గంజ్): అధ్యక్షా, మీద్వారా పవర్ మినిస్టరుగారికి తెలియజేస్తున్నాను.. నా కానిస్టిట్యుయెన్సీ చాలా పాత బస్తీ . ఒక వైపు కమర్షియల్ ఏరియా ఉంది . కమర్షియల్ ఏరియా గాని, పాతబస్తీ గాని పవర్ పేరుతో , లింక్ కనెక్షన్ పేరుతో ప్రతి ఇంట్లో ఎవరి పేరుమీదనో బకాయి ఉంటే లింక్ కనెక్షన్ పేరుతో కట్ చేస్తున్నారు . కమర్షియల్ షాప్‌లో కూడా నైబర్స్ ఎవరి పేరున బకాయి వున్నా కనెక్షన్ కట్ చేయడం తప్పు .
ఉ.10.20

ఎవరైతే నిజాయితీగా, కరెక్ట్‌గా బిల్స్ కడుతున్నారో, వారిని హెరాస్ చేస్తున్నారు. అది మంచిది కాదు. 15, 20 సంవత్సరాలకు ముందు చిన్న పిల్లలుగా వున్నవారు ఈ రోజు పెరిగి పెద్దవాళ్లయ్యారు. వారి తల్లితండ్రులు వారికి ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ కట్టి ఇవ్వగా వారంతా ఉమ్మడి కుటుంబంగా అదే బిల్డింగ్‌లో వుంటే, వారి పవర్ కనెక్షన్లను లింక్ కనెక్షన్స్ పేరుతో డిస్‌కనెక్ట్ చేస్తున్నారు. పవర్ మినిస్టర్ గారు వినాలి. మునిసిపల్ కార్పొరేషన్ వారు సుమారు 4000 ఎం.వి.ఎస్.వి. ల్యాంప్స్ కట్టారు, కాని వాటిని మెయిన్‌టెయిన్ చేయడం లేదు. అందువల్ల కమర్షియల్ ఏరియాలలో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయి. దాని మీద యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె.సుబ్బారాయుడు : గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తగిన చర్యలు తీసుకుంటాము.

جناب سید سجاد - میڈیم اسپیکر صاحبہ میں آپ کے ذریعہ حکومت بالخصوص وزیر بلدیہ کی توجہ مبذول کروانا چاہتا ہوں کہ 1999 میں بارش کی وجہ سے میرے اسمبلی حلقہ میں کئی مقامات پر تباہی آئی تھی اسی ایوان میں گذشتہ سیشن میں متعلقہ منسٹر صاحب نے مجھے تیقن دیئے تھے کہ جو نالے میں پانی جمع ہونے کی وجہ سے پانی کئی گھروں میں گھس گیا تھا - اس نالے کو بنانے کی منظوری دی گئی تھی - اس نالے کو اس لئے نہیں بنایا گیا کیونکہ آرکیالوجی کے آفیسرس اس کام کو روک رہے ہیں - آئندہ بارش میں تالاب شاہ اتم میں پانی کا لی جمع ہو سکتا ہے پھر ایک مرتبہ نقصانات ہونے کا خدشہ ہے - یہاں پر بہت ہی غریب لوگ رہتے ہیں - میں وزیر بلدیہ سے درخواست کرتا ہوں کہ فوری اس نالے کو بنایا جائے اور بذات خود وہ میرے ساتھ اس علاقہ کا دورہ کریں تاکہ صحیح حالات سے واقف ہو سکیں -

శ్రీ ఎన్.ఎండి. ఫరూక్ ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సజ్జాద్ గారు వారితోపాటు వారి కాన్‌స్టిట్యుయెన్సీలో తిరగమని అడుగుతున్నారు. అలాగే వారి కాన్‌స్టిట్యుయెన్సీలో తిరుగుతాను.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల శాఖామంత్రిగారికి సంబంధించిన సమస్య. ఎ.ఎం.ఆర్. ప్రాజెక్ట్‌కు సంబంధించి, ఒక మోటార్‌తో నీరు వస్తోంది. అయిటిపాముల చెరువులోకి నీరు అందిస్తే, పొలాలు కాపాడబడే పరిస్థితి వుంటుంది. నెల రోజులు నీరు రాకపోతే, రైతులు పెట్టుబడిని నష్టపోవలసి వస్తుంది. రైతాంగం అందరూ ఆందోళన చెందుతున్నారు. మంత్రిగారికి చెప్పిన తరువాత, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చిన తరువాత, ఇస్తామని ఒప్పుకున్నారు. నీరు 2 ఫీట్లు మాత్రమే చేరింది. నీరు రాకుండా ఆగిపోతోంది. మీరు నీరు ఇచ్చినట్లయితే బొల్లెపల్లి, ఇతర గ్రామాలకు కూడా లాభం జరిగే పరిస్థితి వుంది. మార్గమధ్యంలోని బోర్లు కూడా ఎండిపోతున్నాయి.

అందుచేత ఎ.ఎం.ఆర్. ప్రాజెక్ట్‌కు సంబంధించిన కాల్వను కనీసం 10 రోజులైనా మోటర్ నడవడానికి అనుమతిస్తే ఉపయోగం వుంటుంది. మోటారు నడవకపోతే పంటలన్నీ ఎండిపోయే పరిస్థితి వుంది, రైతాంగమందరూ ఆందోళన చెందుతున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. నీరు అందించి కనీసం 15 రోజుల వరకూ మోటార్లు నడపమని ప్రార్థిస్తున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, నర్సింహులు గారు చెప్పింది సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీమతి కె.విజయమ్మ (బద్వేల్)ః అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మినిస్టర్ గారికి సంబంధించింది. బద్వేల్ నియోజక వర్గానికీ, కడపకూ మధ్యలో సిద్దవటం మండలం వుంది. పెన్న లో లెవెల్ కాజ్‌వే వుంది. బెంగుళూరు కాని, కడపకు కాని, తిరుపతి, రాజంపేట, కోడూరు మీదుగా తిరుపతి, చెన్నై వెళ్లాలంటే పెన్న లో లెవెల్ కాజ్‌వే మీదుగానే వెళ్లాలి. కొద్దిపాటి వర్షాలకే ఈ బ్రిడ్జిమీదుగా నీరు ప్రవహించి రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుంది. సిద్దవటం మండలం ప్రజలకు ఈ నది ప్రక్కన పొలాలు వున్నాయి. అక్కడకు వెళ్లి పనులు చేసుకోవాలన్నా ఆ నదిని దాటాలి. ఆ పెన్న లో లెవెల్ కాజ్‌వే దాటేటపుడు చాలా మంది కొట్టుకుపోయి చనిపోతున్నారు. 1996 ఫ్లడ్స్‌లో 15 రోజులు రవాణా సౌకర్యానికి ఇబ్బంది కలిగి చాలా మంది చనిపోయారు. 2001లో ఒక టాటా సుమో వాహనంలో సుమారు 10 మంది అర్ధరాత్రి నదిని దాటుతూంటే కొట్టుకుపోయి అరులో 7 మంది చనిపోయారు. అందరూ 25 సంవత్సరాల లోపు వయసు వారే.

మినిస్టర్ సరస్వతమ్మగారు కూడా వెళ్లి చూసారు. డెడ్ బాడీస్ కూడా 3 రోజుల వరకు దొరకలేదు. అవి కూడా సోమశిల డ్యాంలో తేలాయి. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ఈ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం చేసి టెండర్లు పిలిచారు. ఆ తరువాత అర్ధాంతరంగా ఈ బ్రిడ్జ్ నిలిచిపోయింది. సి.ఆర్.ఐ. ఫండ్స్ నుంచి కాని, నాబార్డ్ ఫండ్స్ నుంచి కాని బ్రిడ్జ్‌కు శాంక్షన్ ఇచ్చి రవాణా సౌకర్యాన్ని కల్పించి, ప్రాణ నష్టం లేకుండా చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావు ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా దాని నిర్మాణం కోసం ప్రయత్నిస్తాము.

శ్రీ వి.వేణుగోపాల రెడ్డి (కావలి)ః అధ్యక్షా, ఈ ప్రశ్న రెవిన్యూ శాఖా మంత్రిగారికి సంబంధించింది. వారు చీఫ్ విప్‌తో మాట్లాడుతున్నారు, దయచేసి వినాలని కోరుతున్నాను. 1994 లో బాలకృష్ణారెడ్డి అనే వ్యక్తి కావలి ఎం.ఆర్.ఒ.గా పని చేసారు.

1994 లోనే వారు అవినీతి పనుల వల్ల సస్పెండ్ అయ్యారు. అదే సంవత్సరంలో వారు సర్వీస్ నుంచి రిటైర్ అయ్యారు కూడా. 1994 సంవత్సరం నుంచి నేటి వరకూ కూడా వారు ఇళ్ల పట్టాలు ఇస్తున్నారు. కావలి పట్టణంలో 400 నుంచి 500 వరకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఆ ప్రాంతానికి తన పేరు పెట్టుకోవడం జరిగింది.

అక్కడ వున్న బీద ప్రజానీకాన్ని తన గుప్పెట్లో పెట్టుకోవడమే కాకుండా, తాను చెప్పిన వ్యక్తికి ఓట్లు వేయకపోయినా, తాను చెప్పిన పనులను చేయకపోయినా, ఆ పట్టాలను క్యాన్సిల్ చేసి వేరే వారికి ఇవ్వడం జరుగుతోంది. గతంలో కలెక్టర్‌కు, ఆర్.డి.ఒ.లకు ఈ విషయాన్ని చెప్పడం జరిగింది. ఇంతవరకూ వారిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. అందుచేత, గత కొద్ది సంవత్సరాలుగా అక్కడే వుంటున్న వారికి ఆ పట్టాలను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ, ఒక రెవిన్యూ ఉన్నతాధికారి ద్వారా ఎంక్వైరీ చేసి సంబంధిత రిటైర్డ్ సస్పెండెడ్ ఎం.ఆర్.ఒ. పై తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I made a note of what the Hon'ble Member has said. I will act accordingly.

## అర్జీల సమర్పణ

శ్రీ డి.నాగేందర్ : అధ్యక్షా, ఇప్పటికే ఈ ప్రైవేటు చిట్‌ఫండ్స్‌లలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. మలక్‌పేటలో ప్రవీణ్‌కుమార్ అనే వ్యక్తి ప్రైవేటు చిట్‌ఫండ్స్ పెట్టి వేలాది మందిని చీట్ చేస్తున్నారు. దానికి సంబంధించిన పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

SRI P. KISTA REDDY: Madam, this petition is about settlement of retirement benefits…

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ ఎండి.ఫరీదుద్దీన్ : ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి పంచాయతీరాజ్ పెన్షనర్లకు సంబంధించిన అవకతవకల గురించింది ఈ పిటిషన్.

(గౌ. సభాపతికి అర్జీని సవమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య : ఏజన్సీ ప్రాంతంలో వున్న ప్రైవేటు స్కూల్స్‌నుంచి వృత్తిపన్ను రూపంలో లక్షలాది రూపాయలు ...

(మైక్ కట్ చేయబడింది, గౌ. సభాపతికి అర్జీని సవమర్పించారు)

శ్రీ ఎం.మారప్ప (ఆలూరు): డాక్టర్ సర్టిఫికెట్‌ను తారుమారు చేసిన సి.ఐ. మీద చర్య తీసుకోవాలి.

(గౌ. సభాపతికి అర్జీని సవమర్పించారు)

డా. ఎం.తిప్పేస్వామి (పలమనేరు): మేడమ్ స్పీకర్, ఇది మ్యాట్రన్స్ సేలరీస్ గురించినది.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ అయ్యాజీ వేమ, మానేపల్లి (నగరం): ఇది శ్రీమతి ఎం.సావిత్రమ్మ అనే వ్యక్తికి సంబంధించిన క్యాస్ట్ సర్టిఫికెట్ గురించినది.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీ నోముల నర్సింహయ్య : ఇది డి.ఎ. ఇవ్వకుండా ఇన్‌డిస్క్రిమినేటరీగా ఆపిన దాని గురించినది.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : పార్టీ విభేదాల కారణంగా దారికి అడ్డంగా ఒక కంచె వేస్తే, అధికారులు దానిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు ....

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు )

డా. జి.కుతూహలమ్మ (వేపంజేరి): నరసింగరాయునిపేటం గవర్నమెంట్ జూనియర్ కాలేజి గురించి అక్కడ విద్యార్థుల తల్లితండ్రులు ఇచ్చిన పిటిషన్ ఇది.

(గౌ. సభాపతికి అర్జీని సమర్పించారు)

MADAM SPEAKER: Tea Break for ten minutes.

(The House was adjourned at 10.29 a.m. for Tea Break for ten minutes)

**( టీ విరామానంతరం సభ ఉ.గం 10.59 ని.లకు తిరిగి సమావేశమైనది.)**
**( శ్రీ ఎమ్.వి.కృష్ణారావు అధ్యక్షస్థానములో ఉన్నారు.)**

## సభా కార్యక్రమము

CHAIRMAN : Special Mentions.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు):- అధ్యక్షా, చందంపేట గ్రామ సర్పంచ్ శ్రీమతి రమావత్ రాజ్యలక్ష్మి, అనుసూచిత జాతులకు చెందినది. ఆమె పంచాయితీ బోర్డు సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. రహీం అన్న ఆయన ఉప సర్పంచ్‌గా ఉన్నారు. వెంకటాచారి అనే ఎలక్ట్రిసిటీ హెల్పర్, ప్రతి గ్రామ పంచాయితీ సమావేశములో పార్టిసిపేట్ చేసి అనవసరమైన గందరగోళం సృష్టిస్తున్నాడు.

ఉ. 11.00

మార్చి 6 వ తేదీన ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయత్ మీటింగ్‌కు పిలవడం జరిగింది. ఆరోజు ఒకరిద్దరు తప్ప అందరూ మీటింగుకు వచ్చారు. ఆ ఇద్దరు ముగ్గురు సభ్యులు వచ్చేదాకా మీటింగును పోస్ట్‌పోన్ చేయాలని ఉప సర్పంచ్ అడిగారు. అందుకు సర్పంచ్ గారు ఒప్పుకున్నారు. ఒక అరగంట సేపు మీటింగును ఆపి తరువాత మొదలు పెట్టారు. మీటింగులో బ్రాందీ విస్కీలను త్రాగించే అలవాటు ఉందనీ, అలా చేయవలసిందిగా ఉపసర్పంచ్ అడిగారు. అందుకు సర్పంచ్ బ్రాందీ విస్కీలు కాదు, చాయ్ తాగిస్తానని చెప్పారు. దానితో ఉపసర్పంచ్ వెంకటాచారి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీ రెచ్చిపోయి, శ్రీమతి రామావత్ రాజ్య లక్ష్మిని చెప్పు తీసుకుని కొట్టడం జరిగింది. అలా కొట్టడమే కాకుండా నానా దుర్భాషలాడారు. మేము చెప్పలేము. లంబాడీ ★★[**] అని మొదలు పెట్టారు. ఇక చెప్పలేని మాటలతో తిట్టారు. దుర్మార్గమైన మాటలన్నారు. చీరె పట్టుకుని గుంజి నానా దుర్భాషలాడారు. వెంటనే ఆమె సమావేశం నుంచి వెళ్లిపోయారు. అక్కడ వారన్నమాటలను చెప్పలేము. అన్ని దుర్మార్గమైన మాటలు వారు మాట్లాడారు. సర్పంచ్ వెంటనే పోలీస్ స్టేషన్ వెళ్లి దరఖాస్తు ఇచ్చారు. అలా ఇచ్చినప్పటికీ యాక్షన్ ఏమీ తీసుకోలేదు. ఆమె దరఖాస్తు ఇవ్వగానే దరఖాస్తును తీసుకుని అక్కడి వారు ఆమెనే తిట్టడం జరిగింది. తర్వాత జిల్లా కాంగ్రెసు పార్టీ వారికి ఈ విషయం తెలిసి 11 వ తేదీన సమావేశమై , సమావేశంలో అన్ని పార్టీల వారూ కలసి ఒక తీర్మానం చేయడం జరిగింది. అందరూ కలసి పోలీసు స్టేషనుకు వెళ్లి అక్కడ సర్పంచ్ గారిని ఎందుకు కొట్టినదీ, ఆమె ఇచ్చిన దరఖాస్తుపై ఏమి యాక్షను తీసుకున్నారని ఎస్ఐని అడగడం జరిగింది. ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. అల్టిమేట్‌లీ ఎప్పుడయితే డెలిగేషన్ పోయామో, 11 వ తారీకున ఈ విషయమై పేపర్లో రావడం జరిగిందో అప్పుడే, వెంటనే వారు 12 వ తారీకున అతనిని ఊరికేనే అరెస్టు చేశారు. తర్వాత 14 వ తేదీన ఎస్సి, ఎస్టి కేసు పెట్టకుండా అతనిని బెయిల్ పై వదలి వేశారు.

ఈ విషయాలను తెలిసి స్పీకరు గారి వద్దకు వచ్చి నేను స్పెషల్ మెన్షన్ చేయడం జరిగింది. స్పీకరు గారు అసెంబ్లీలో చర్చ ఎందుకు, రభస ఎందుకు అని వారు వెంటనే హోమ్ మినిస్టరు గారిని పిలిచి చర్చించడం జరిగింది. వారు యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. వెంటనే డిఐజి గారికి చెప్పడం, డిఐజి గారు ఎస్పికి చెప్పడం, డిఐజి గారు డిఎస్పితో మాట్లాడి యాక్షన్ తీసుకోమని తెలిపారు. ఎస్సి, ఎస్టిల చట్టం క్రింద కేసు పెట్టవలసిందిగా ఆదేశించారు. ఇంతవరకూ కేసు పెట్టలేదు. తర్వాత వెంకటాచారి అనే వ్యక్తి గ్రామంలోనే తిరుగుతున్నప్పటికీ అతను దొరకడం లేదని పోలీసులు చెపుతున్నారు. దీనికి కారణం అతను లోకల్ మనిషిగా ఆ జిల్లా వాడే అయిన వెంకట రెడ్డి అనే సిఐ ఉండటం . దేవరకొండ కు చెందినవాడు. అతని ఎజండా ఏమంటే, అక్కడ అతను ఏది చెపితే అంత. టిడిపి నాయకులు ఎంత చెబితే అంతే జరుగుతుంది. పేద ప్రజలు, గిరిజన హరిజనులు ఏ విధమైన కేసు పెట్టినా వారు చూడరు. అక్కడ ఎస్ఐ ఎంత చెబితే అంతే జరుగుతుంది. పేద ప్రజలపై ఈ విధమైన అక్రమాలు అన్యాయాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా ఎస్సి, ఎస్టిలపై జరిగే దారుణాలకు లెక్కలేదు. వారిపై ఏమి జరిగినా కేసులు పెట్టరు. అక్కడ ఈ విధంగా జరుగుతున్నది ఎస్పి కి, సిఐకి, డిఐజి కి, డిఎస్పికి కాని ఎవరికి చెప్పినా ఎవరూ ఏ మాత్రం దీని పైన చర్యలు తీసుకోలేదు. సాధారణంగా లోకల్ వ్యక్తిని ఎస్ఐలుగా పెట్టరు. అలాంటిది సిఐని పెట్టడం జరిగింది. సిఐ తన బంధువర్గం అక్కడ ఉంది. అతనిని అక్కడే సిఐగా వేశారు.

హోమ్ మినిస్టరు గారికి తెలియజేసేదేమంటే, ఆ రోజు స్పీకరు గారి వద్ద తమతో మాట్లాడటం జరిగింది. తమరు కేసు పెట్ట వలసిందిగా , చర్యలు తీసుకోవలసిందిగా చెప్పారు. అయినప్పటికీ ఇంతవరకూ ఎటువంటి యాక్షన్ అక్కడ తీసుకో బడలేదు. ఆ సెక్షను క్రింద ఎవరినీ అరెస్టు కూడా చేయలేదు. అరెస్ట్ చేసినట్లే చేసి వెంటనే విడిచి పెట్టారు. నేను కోరేదేమంటే తమరు చెప్పినప్పటికీ అక్కడ ఎటువంటి యాక్షను తీసుకోబడలేదు. కనుక ఈ విషయమై తమరు ఏమి యాక్షన్

---

** Expunged as ordered by the Chair.

తీసుకుంటారు? సిఐ పైన ఏమి యాక్షను తీసుకుంటారు? డిఎస్‌పి పైన ఏమి యాక్షన్ తీసుకుంటారన్న విషయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. చాలా తీవ్రమైన చర్య తీసుకోవాలి.

చందాపేట మండల హెడ్ క్వార్టర్, పోలీసు స్టేషన్ హెడ్ క్వార్టర్‌లో ఇటువంటి దురాగతాలు జరిగితే ఎలా? 10, 12 కేసులు వచ్చినప్పటికీ , కేసులు నమోదు చేయబడినప్పటికీ ఇంతవరకూ ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. దీనికంతటికీ కారణం వారంతా వెంకట రెడ్డి మనుషులవడమే. కనుక దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

CHAIRMAN: The indecent word used by the Hon'ble Member with respect to the Lambada lady is removed from the records.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ :- అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపినట్లుగా వారు సర్పంచ్‌ని తీసుకుని నా వద్దకు రావడం జరిగింది . అక్కడ జరిగినటువంటి సంఘటనలను గూర్చి తెలియజేశారు. ఇంతకు ముందు వారు చెప్పినట్లుగా నేను యాక్షన్ తీసుకుంటామని చెప్పడం జరిగింది. యాక్షన్ తీసుకోవలసిందిగా అక్కడి ఎస్‌పి గారికి చెప్పడం జరిగింది. ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఆ ఎస్‌పి గారు లీవులో ఉన్నారు. ప్రస్తుతం ఎడిషినల్ ఎస్‌పి ఉన్నారు. వారిని పర్సనల్‌గా అక్కడికి వెళ్లి ఎంక్వైరీ చేయమని అప్రాప్రియేట్ యాక్షన్ తీసుకో వలసిందిగా చెబుతాను. తప్పకుండా ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి :- అధ్యక్షా, అనంతపురం జిల్లాలో వేరుశనగ పంట పండించడంలో గుజరాత్ తరువాత మన రాష్ట్రంలో అనంతపురం జిలా మొదటి జిల్లా. అది అందరికీ తెలిసినదే. కానీ ప్రముఖ పత్రికలలో మూడు రోజుల క్రితం వేరు శనగ పంటకు సబ్సిడీ యివ్వడం లేదని , ''ఒక చేత సహాయం, ఒకచేత మాయం '' అనే శీర్షికతో వార్త వచ్చింది. అది చూసి రైతాంగం చాలా ఆందోళనలో వున్నారు. వారికి సబ్సిడీ లేకపోవడం అన్నది మింగుడు పడకుండా వుంది. కొన్ని దశాబ్దాలుగా సబ్సిడీ ఇవ్వబడుతున్న వేరుశనగ పంటకు సబ్సిడి లేకపోవడం అన్నది రైతులు ఆందోళన చెందవలసిన విషయం . ఈ వార్త రాగానే విత్తన కొనుగోలు సంస్థలు అయోమయంలో పడ్డాయి . దాదాపు 20 లక్షల ఎకరాల భూమిలో ఈ పంట సాగు చేయబడుతుంది. పంటకు 10 లక్షల క్వింటాల్స్ విత్తనాల అవసరం వుంది. ఇలాటి పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్కీము ద్వారా క్వింటాలుకు కేంద్ర ప్రభుత్వం రూ. 200, రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 200 సబ్సిడీ ఇచ్చే పద్ధతి మళ్లీ అమలు పరచేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరు తున్నాను. అలాగే రబీ సాగుకు గాను విత్తనాలు మార్కెటులో రెడీగా వున్నాయి. ఇప్పుడు మనం లేటు చేసినట్లయితే ఖరీఫ్‌లో నాణ్యతగల ఈ విత్తనాలను అందించడానికి వీలు కాదు. చాలా కష్టపడవలసి వస్తుంది.

ఉ.11.10

లేకపోతే చాలా కష్టం అయిన విషయం. లేటుగా సబ్సిడీ ఇస్తే ఇప్పుడు రబీలో సాగులో ఉన్నటువంటి విత్తనం ఖరీఫ్‌లో అందించే దానికి చాలా కష్టమైన విషయం . మార్కెటులో విత్తనం అంతా వెళ్లిపోతుంది. కాబట్టి లేటుగా సబ్సిడీ ఎనౌన్సు చేస్తే ఉపయోగం లేదు. వేరుశనగ పంటకు దశాబ్దాలుగా ఇస్తు న్నటువంటి సబ్సిడీని మాత్రం ఇవ్వకపోతే చాలా ఘోరమైన పరిస్థితి. అనంపురం జిల్లా పరిస్థితి, శాసన సభ్యులకు, మంత్రులకు, ముఖ్యమంత్రికి అందరికి తెలుసు . ఇప్పటికే దాదాపు 90 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. పేపరు చదివిన తరువాత చావుకబురు చల్లగా అందింది అనే పరిస్థితికి రైతులు వచ్చారు. సబ్సిడీ ఇవ్వకపోతే, ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవలసిన అవసరం వస్తుంది. చిత్తూరు,

కడప, కర్నూలు జిల్లాలకు సబ్సిడీ ఇచ్చిన విధంగా ఈ అనంతపురం జిల్లాకు వేరుశనగ పండించిన రైతాంగానికి సబ్సిడీ ఇవ్వాలని, వెంటనే హామీ ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: What is this? Is this a Special Mention?

CHAIRMAN: The matter may be examined and relief be provided.

SRI P. ASHOK GAJAPATHI RAJU: There is no doubt about it. But under what it will come!

CHAIRMAN: Please note down as a Special Mention.

SRI P.VENUGOPAL REDY: They should give me an answer.

CHAIRMAN: No answer will come now itself.

శ్రీమతి బి.శోభానాగిరెడ్డి(ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఆళ్లగడ్డ పట్టణం దగ్గర వక్కిలేరు వాగు మీద దాదాపుగా 50 సంవత్సరాల క్రితం బ్రిడ్జి నిర్మించడం జరిగింది. ఈ రోజు పూర్తి సిద్ధిలావస్థలో ఉన్నది. దాదాపుగా 40 గ్రామాలకు ఈ బ్రిడ్జి వారధిగా వున్నది. అహోబిలం పుణ్యక్షేత్రానికి కూడా ఈ బ్రిడ్జిపై నుంచే పోవాలి. దాదాపు 200 నుంచి 300 వెహికల్సు ఈ బ్రిడ్జిమీద నుంచే పోతావుంటాయి. వెడల్పు చాలా తక్కువగా వున్నది. ఒక వెహికల్‌పోతే ఒక మనిషి నడిచిపోవడానికి కూడా వీలులేని పరిస్థితి అక్కడ వుంది. దాని లెవెల్ కూడా చాలా తక్కువగా ఉండడంవల్ల ప్రతిసంవత్సరం వరదలు వచ్చినప్పుడు 6,7 అడుగులు దాకా బ్రిడ్జి మీద నుంచే నీరు పారుతుంది. దానికి సైడ్ వాల్సు కూడా లేకపోవడంవల్ల చాలామంది వాగులో కొట్టుకొనిపోయి చనిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయి. దాని ప్రపోజల్సు కూడా 2 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్నాయి ఇప్పటి దాకా క్లియర్ కాలేదు. కోటి 20 లక్షల రూపాయలు ప్రపోజలు సిద్ధంగా ఉన్నాయి. గతంలో విజయరామరావు ఆర్ అండ్ బి మంత్రిగా వుండగా సభ దృష్టికి తీసుకొని వచ్చాను. కనీసం ఇప్పుడైన మంత్రిగారు చర్య తీసుకొని ఆ బ్రిడ్జి లెవెల్ పెంచి , వెడల్పు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.ఈ రోజు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి అహోబిలానికి చాలా మంది భక్తులు వస్తున్నారు. కాబట్టి ఆ బ్రిడ్జిని వెడల్పు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, శోభానాగిరెడ్డిగారు ఇదే బ్రిడ్జి మీద క్వొశ్చన్ కూడా అడ్మిట్ అయినది. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. జైపాల్‌యాదవ్: అధ్యక్షా, ఈ సంవత్సరం కురిసిన వర్షాలవల్ల తెలిసో తెలియక మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం కొంచెము సాగు ఎక్కువ చేసుకున్నారు. రైతాంగం మొత్తం బోర్లపైన ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. నిన్న, మొన్న కరెంటు ఇన్‌కమింగ్ కట్ అయిపోయి 4,5 గంటలు కూడా సక్రమంగా రాక రైతులు మొత్తం చాలా బాధతో ఉన్నారు. అక్కడ ఉన్న ఎస్.ఇ.గారి రిపోర్టు ప్రకారంగా వంద ట్రాన్సుఫార్మలు వుంటే రెండు వందల ట్రాన్సుఫార్మల లోడు వచ్చింది. దానివల్ల అనేక మోటార్లు, ట్రాన్సుఫార్మాలు కాలిపోతున్నాయి. ఒక వారంలో 3,4 సార్లు ట్రాన్సుఫార్మలు కాలిపోయాయి. రిపేరు సెంటర్సుకు తీసుకొనిపోతే డబ్బులు ఇవ్వందే రిపేరు చేయడం లేదు. కల్వకుర్తి ప్రాంతంలో 10 సబ్‌స్టేషన్సు వుంటే ఆ 10 సబ్ స్టేషన్సులోను నిన్న 7 గంటలు కూడా కరెంటు సరిగా రాలేదు. చేలు మొత్తం కూడా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది. రైతులు గడ్డి తీసుకొని 20 జీపులలో హైద్రాబాదులో ఉన్న మా ఇంటికి వచ్చారు. రైతులు రాత్రి పగలు ఇబ్బందులవల్ల చాలా సతమతమవుతున్నారు. నాలుగు రోజులు పంటలు కాపాడితే వాళ్లు పంటలు పండించుకొని ఆ పెట్టిన పెట్టుబడి , వారు చేసిన కష్టం కాని చేతికి వస్తుంది. రైతులు బజారునపడకుండా చూడవలసిన బాధ్యత మన పైన వున్నది. రైతుల పంటలు కాపాడాలి, ఓవ్లోజిడౌన్ కాకుండా

సక్రమంగా సప్లయి అయ్యే విధంగా చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా అత్యవసరమైన సమయం 15రోజులు పంటలు కాపాడాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి: అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు జైపాల్‌యాదవ్‌గారు మహబూబ్‌నగర్ జిల్లాలో విద్యుత్ సప్లయి గురించి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ సంబంధించిన విషయాన్ని చెప్పారు. పంటలు కాపాడాలని వారు తెలియచేశారు. ప్రభుత్వ పరంగా అన్నీ చర్యలు తీసుకుంటాము.

CHAIRMAN: Now, I call the attention of the Minister for Animal Husbandry and Dairy regarding closing down of Chittoor Co-operative Milk Factory.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల విషయము
## చిత్తూరు సహకార పాలడైరీ మూసివేతను గురించి

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, చిత్తూరులోని ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ది సహకార సమాఖ్య సిబ్బంది, కార్మికుల యూనియన్, 2001 జనవరి నుండి మే వరకు జీతాలను చెల్లింపు చేయవలసిందిగా జిల్లా కలెక్టరు, చిత్తూరు డెయిరీ పర్సన్ ఇన్ చార్జ్ ,రాష్ట్ర ప్రభుత్వం లపై నెం .26171/2000లో ఒక రిట్ పిటీషనును దాఖలు చేసిందని ఈ సందర్భంగా తెలియచేయడమయింది. దరిమిలా, సి.సి.నెం .1150/2001లో జిల్లా కలెక్టరు, చిత్తూరు యూనియన్ పర్సన్‌ఇన్‌చార్జిలపై ఒక కంటెంప్ట్ పిటీషన్ విచారణను హైకోర్టు 2832002 తేదీకి పోస్ట్ చేసింది. చిత్తూరు డెయిరికి సంబంధించిన పూర్తి వ్యవహారంపై విచారణ గౌరవ హైకోర్టులో పెండింగ్‌లో వుంది. అందుచేత ఈ కేసు తుది పరిష్కారం అయిన తర్వాత ఈ విషయమై ఒక వివరణనుచేయడమవుతుంది.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి(వాయల్పాడు): అధ్యక్షా, కోర్టు క్లియర్‌గా రిట్‌పిటీషన్ 26171/2000 డిస్‌పోజ్ చేసి మీరు శాలరీస్ పే చేయండి అని ఒక డైరక్షన్ ఇచ్చింది. డైరక్షన్ ఇస్తే ప్రభుత్వం దానిని ఇంప్లిమెంటు చేయనందుకు కంటెంప్ట్ కేసు ప్రభుత్వం పైన వేశారు. సబ్‌జుడిషియస్ అవుతుందా? మంత్రులు ఏ విధంగా ఆన్సర్సు ఇస్తున్నారో చెబుతున్నాను.
ఉ.11.20

SRI P. ASHOK GAJAPATHI RAJU: We are governed by the Rules and the Parliamentary Practices. When a matter is under consideration of the Court and the Court has given a date also, obviously it becomes sub-judice. If we go through the Rules, the clear view will come to light. If you want I will read out the rule position.

CHAIRMAN: I will tell you the rule position. It is a civil case. Are n't you?

Dr. M.V.MYSOORA REDDY: I am on point of order.

CHAIRMAN: No. No. Let me tell first. It is a civil case. In a civil case, once the issues are framed, the matter becomes sub judice to the extent of the issues concerned. We cannot touch them. Outside that, we can discuss. That is the rule position. In the instant case, the Court has decided upon certain issues. To that extent, we can't discuss. Outside that you may .....

SRI P. ASHOK GAJAPATHI RAJU: Whatever issues that are before the court cannot be discussed.

CHAIRMAN: Yes. I am telling the same.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, 1960లో స్టేట్ గవర్నమెంట్ ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్ట్ క్రింద మన రాష్ట్రానికి ఈ డెయిరి తేవటం జరిగింది. దాంట్లో భాగంగా 1969లో చిత్తూరు మొదలుపెట్టారు. మొదట కేవలం 12,000 లీటర్ల ప్రొక్యూర్‌మెంట్ మాత్రమే ఉండేది. చిత్తూరు, పిచ్చాటూరు, శ్రీకాళహస్తి, మదనపల్లి, వి.కోట, పీలేరు ఆరు సెంటర్లలో పెట్టటం జరిగింది. దీనిపై ఆధారపడి చిత్తూరు జిల్లాలో సుమారు లక్ష మంది రైతులు బ్రతుకుతున్నారు. వెయ్యి సొసైటీలవరకు ఉన్నాయి. చిత్తూరు డెయిరీ ఘీ, ఛీజ్‌కు చాలా స్పెషాలిటీ ఉండేది. దేశంలోనే చాలా బాగుండేదని చిత్తూరు డెయిరీకి పేరుండేంది. ఆనంద్ డెయిరీ తరువాత దేశంలో రెండవ స్థానంలో చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీ ఉంది. గవర్నమెంట్ ఇంటర్‌ఫేస్ ఫోకస్ అని ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చింది. దీంట్లో కుప్పం ప్రాజెక్ట్‌గురించి మాట్లాడారు, "Kuppam after Anand may well be the starting point and is yet another revolution centered on the co-operative efforts of small groups of farmers" అని ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చారు. కుప్పం ప్రాజెక్ట్ ఏమయినదో మొన్ననే డిస్కషన్‌లో వచ్చింది. చిత్తూరు జిల్లాలో 2,50,000 లీటర్లు ప్రొక్యూర్‌చేసే ఈ డెయిరీని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత పూర్తిగా నాశనం చేయటం జరిగింది. ప్లాన్డ్‌గా, సిస్టమాటిక్ వేలో ఈ డెయిరీని డీజనరేట్ చేస్తూ, మిల్క్ రాకుం డా చేస్తూ దీనిని నిర్వీర్యం చేయటం జరిగింది. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఛైర్మన్ ఇందులో ఉన్నారు. 6 నెలలనుండి బిల్లులు పే చేయకుండా, రైతులకు సకాలంలో చెల్లింపులు చేయకుండా చిత్తూరు డెయిరీ అంటే పూర్తిగా కాన్ఫిడెన్స్ పోయేవిధంగా చేస్తూ వచ్చారు. ప్రైవేటు డెయిరీలు చిత్తూరులో రాబోతున్నాయి. వాటికి సహాయం చేసే ఉద్దేశ్యం మనసులో పెట్టుకుని ఈవిధంగా చేశారు. దీంట్లో అన్నింటికంటే తమాషా అయిన విషయం ఏమంటే 1992-93లో ప్రొక్యూర్‌మెంట్ రాష్ట్రంలో విపరీతంగా జరిగినప్పుడు అన్ని జిల్లాల్లో పాల ధర తగ్గించి ప్రొక్యూర్ చేయటం జరిగింది. అటువంటి స్థితిలో కూడా చిత్తూరు జిల్లా పాలధర తగ్గించలేదు. రూ.5.20 పైసలు దాకా ఇస్తున్నారు. రైతుల కోసం ఇస్తున్నారు కాబట్టి చాలా సంతోషం. ప్రైవేటు డెయిరీ హెరిటేజ్ మొదలుకాగానే వీరేమి చేశారంటే పాల ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ తగ్గించారు. పాల ప్రొక్యూర్‌మెంట్ తగ్గింది. అన్ని డెయిరీలు రేట్లు పెంచితే చిత్తూరు డెయిరీ వారు పాల ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ తగ్గించారు. ప్రైవేట్ డెయిరీని ఎంకరేజ్ చేసేవిధంగా మేనేజ్‌మెంట్ పూర్తిగా వారితో కుమ్మక్కయ్యారు.

చిత్తూరు జిల్లాలో ఉన్న ఛీజ్ ప్లాంటప్‌కు రోజుకు 3 టన్నులు ప్రొడ్యూస్ చేసే కెపాసిటి ఉన్నది. భారతదేశంలోనే అతి మంచి ఛీజ్ ఇక్కడ తయారయ్యేది. హాట్ కేక్స్ మాదిరిగా మార్కెట్‌లోకి వచ్చే వారం రోజుల ముందే సేల్ అయ్యేది. అదేవిధంగా ప్రతి మాసం టి.టి.డి.కి రూ.1 కోటి నుండి రూ.1.30 కోట్లు విలువైన ఘీ సప్లై చేస్తున్నాము. 1992-93లో డిస్ప్యూట్ వచ్చినప్పుడు ప్రత్యేకంగా మన చిత్తూరు డెయిరీనుండి టి.టి.డి. తీసుకోవాలని స్టేట్ గవర్నమెంట్ జి.ఓ. ఇచ్చింది. దానిని కూడా అతిక్రమించారు. ఈ ప్లాంట్ కూడా మహారాష్ట్రలోని ప్రైవేట్ డెయిరివారికి ఇవ్వటానికి సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారు క్లారిఫై చేయాలి. ఇందులో 600 మంది ఎంప్లాయీస్ పనిచేస్తున్నారు. మొదట డెయిరి డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, త రువాత కార్పొరేషన్, తరువాత ఫెడరేషన్, తరువాత డిస్ట్రిక్ట్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ యూనియన్ అయినది. ఈవిధంగా పరివర్తన చెందుతున్నప్పుడు 600 మంది ఎంప్లాయీస్‌కు సంబంధించి జి.ఓ.లు ఇచ్చారు. అన్ని జి.ఓ.లలో సర్వీస్ కండిషన్స్ , బెనిఫిట్స్ పూర్తిగా ఎంప్లాయీస్‌ను సేఫ్‌గార్డ్ చేసేవిధంగా ఉన్నాయి. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో కూడా ఎవరికీ ఏమీ ఇబ్బంది ఉండదని ప్రతి జి.ఓ.లో చెప్పారు. ఇప్పటి పరిస్థితి ఏమంటే దగ్గరదగ్గర జనవరి, 2001 నుండి ఈ ఎంప్లాయీస్‌కు కేవలం శాలరీ అడ్వాన్స్ మాత్రమే పే చేస్తున్నారు. వీరికి వేజెస్ పూర్తిగా పే చేయటంలేదు. ఈ విషయంలో వారు కోర్టుకు వెళ్లారు. కోర్టు గవర్నమెంట్‌కు డైరెక్షన్స్ ఇచ్చింది. గవర్నమెంట్ ఆ డైరెక్షన్స్ పాటించలేదు. అందుకని వారు కంటెప్ట్ కేసు వేశారు, అది ఇప్పుడు పెండింగ్‌లో ఉన్నది. మరొక విషయం ఏమంటే ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌ను గవర్నమెంట్ ప్రావిడెంట్ ఫండ్ ఆఫీసులో ప్రతి మాసం చెల్లించాలి. దానిని మే 2000 నుండి మేనేజ్‌మెంట్ చెల్లించటంలేదు. ఇది unfair labour practice క్రిందకు వస్తుంది. చట్టానికి పూర్తి విరుద్ధంగా మేనేజ్‌మెంట్ చేస్తున్నది. ట్రాన్స్‌ఫర్స్, పోస్టింగ్స్, డిసిప్లినరీ ప్రొసీడింగ్స్ పూర్తిగా ఫెడరేషన్‌లో ఉన్నాయి. కాని శాలరీస్ మాత్రం డెయిరీనే ఇవ్వాలని పెండింగ్‌లో పెట్టటం జరిగింది. గవర్నమెంట్

సెక్రటరీగారు కలెక్టర్‌గారికి ఒక ప్రపోజల్ పంపించారు. కలెక్టర్‌గారు జీతాలు పే చేయాలని, వాలంటరీ రిటైర్‌మెంట్ తీసుకోనివారికి ఆల్టర్‌నేటివ్ పోస్‌లు ఇవ్వాలని ప్రపోజల్ పంపించారు. శాలరీస్ గవర్నమెంట్ ఇవ్వదని, గవర్నమెంట్‌లో ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చే అవకాశం కూడా లేదని రెండు మెమోలు కలెక్టర్‌గారికి పంపించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డెయిరి ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, డబ్బులు స్టకప్ అయినప్పుడు రూ.3 కోట్లు ఆప్కాబ్ నుండి ఇవ్వటం జరిగింది. ఇప్పటి ప్రభుత్వం కేవలం హెరిటేజ్, ప్రైవేట్ డెయిరీకి సహాయం చేయడానికి ఎన్ని కార్యక్రమాలు చేయాలో అన్ని కార్యక్రమాలు చేస్తున్నది.

ఉ.11.30

అధ్యక్షా, ఈ చిత్తూరు డెయిరీ 1993వ సంవత్సరంలో ప్రారంభమై ప్రతిరోజూ 12 వేల లీటర్ల అమ్మకాలు జరుగుతుండేవి. ఆ తరువాత బెంగళూరు, మద్రాసు, కంచీపురం .. ఈవిధంగా ఇతర రాష్ట్రాలకు కూడా సరపరా చేసేది. అటువంటి ఈ డెయిరీకి ఒక ఫైన్ మార్నింగ్, MD, APDDCF నుండి ఒక టెలిగ్రామ్ వచ్చింది. దాని సారాంశమేమంటే... మీరు బెంగళూరు, మద్రాసు, కంచీపురం పంపిస్తున్న పాలు అక్కడికిపంపడం ఆపెయ్యమని.. అవి హైదరాబాదుకు కావాలి.... అని. వాటిని ఆవిధంగా బెంగళూరు, మద్రాసు, కంచీపురం పంపకుండా నిలిపివేసినందువల్ల రోజుకు 12 వేల లీటర్లకు రావలసిన లిక్విడ్ క్యాష్ రాకుండా పోయింది. అది జరిగిన నాలుగైదు రోజుల్లోపల చిత్తూరు డెయిరీకి సంబంధించిన షాపుల పక్కనే ఈ హెరిటేజ్ డెయిరీకి సంబంధించిన షాపులు ఓపెన్ చేయడంతో ఈ చిత్తూరు డెయిరీకి సంబంధించిన వినియోగదారులందరినీ ఆ హెరిటేజ్ డెయిరీవాళ్లు ఆకర్శించడం జరిగింది. ఈవిధంగా రెండు లక్షల 50 వేల లీటర్ల సేకరణ సామర్ధ్యంతో పనిచేస్తున్న చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీని ఒక పథకం ప్రకారం చేజేతులా సర్వ నాశనం చేసి మూసివేసే స్థితికి తీసుకువచ్చారు. ఆ సంస్థలో జరుగుతున్న అవకతవకల గురించి కనీసం చెక్ చేయకుండా, దానికి బాధ్యులైన మేనేజ్‌మెంట్‌పై చర్య కూడా తీసుకోకుండా ఈ విధంగా కోఆపరేటివ్ మూవ్‌మెంటును పూర్తిగా నాశనం చేసి సహకార స్ఫూర్తిని దెబ్బ తీయడం జరిగింది. ఈ విధంగా జరగడానికి కారకులైన మేనేజ్‌మెంట్‌పై ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? 1995 వరకు రోజుకు రెండున్నర లక్షల లీటర్లసేకరణ సామర్థ్యముండే ఈ డెయిరీని ఒక పథకం ప్రకారం ఈ రోజున మీ స్వలాభం కోసం సున్న స్థాయికి తీసుకువచ్చారు. దీని అర్థం ఏమిటి? దీనిని మూసివేయించడం న్యాయమా అని అడుగుతున్నాను.

(అంతరాయం)

ఈమధ్యనే ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అదేమంటే హెరిటేజ్ సంస్థ చాలా బాగా నడుస్తోంది. నేను బాగా ట్రెయినింగ్ ఇచ్చాను కాబట్టి చాలా బాగా నడుస్తుందని న్నారు.

(అంతరాయం)

చైర్మన్ః దానికీ దీనికీ సంబంధం ఏమిటండీ?.......

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డిః ఉంది సార్, దానికీ దీనికీ సంబంధం ఉంది.....

(అధికార పక్ష సభ్యుల నుండి అభ్యంతరాలు)

శ్రీ టి.దేవేందర్ గౌడ్: అధ్యక్షా, రూల్-74 క్రింద వాళ్లిచ్చిన నోటీసు ఏమిటి? Closing down of the Chittoor Milk Dairy. ఆ చిత్తూరు కోఆపరేటివ్ మిల్క్ డెయిరీని మూసివేయడానికి కారణాలేమిటి.. ఎందుకు మూసివేయవలసివచ్చింది అన్న విషయాల గురించి మాట్లాడకుండా ఈ హెరిటేజ్ సంస్థ గురించి మాట్లాడడంలో అర్థం లేదు. ఈ కోఆపరేటివ్ మిల్క్ సొసైటీస్ గాని, డెయిరీస్ గాని వీటికి సంబంధించి మాట్లాడాలంటే ఇది లార్జర్ సబ్జెక్ట్. ఆ సబ్జెక్ట్ వదిలేసి ఈ ఒక్క హెరిటేజ్ సంస్థ గురించే మాట్లాడడం సమంజసం కాదు. ఈ రోజున అక్కడ హెరిటేజ్ సంస్థకు సంబంధించిన డెయిరీ ఒక్కటే లేదు. ఎన్నో ప్రయివేట్ డెయిరీలున్నాయి. ప్రయివేట్ సంస్థలు ఆ సంస్థల యాజమాన్యాలు తీసుకునే మంచి చర్యల వల్ల ఆ సంస్థలు బాగా నడుస్తుండవచ్చు. అ సంస్థలు బాగా నడుస్తుంటే దానికీ దీనికి సంబంధం ఏమిటి? ఈ చిత్తూరు డెయిరీ మూసివేతకు రకరకాలైన కారణాలున్నాయి. ఆ సంస్థ ప్రొక్యూర్‌మెంట్ విషయంలో కాని, ఓవర్‌హెడ్స్ కంట్రోల్ విషయంలో కాని, ఇతర స్టేట్ల నుండి రావలసిన డబ్బు కలెక్ట్ చేసుకోవడంలో కాని ఆ సంస్థ మేనేజ్‌మెంట్ విఫలం కావడం వల్ల అలా జరిగింది. ఆ విషయాలన్నీ మంత్రి గారు వివరిస్తారు. అంతే కాని కేవలం హెరిటేజ్ కంపెనీ వల్లనే ఈ చిత్తూరు డెయిరీ మూతపడిందనే ధోరణిలో చెప్పడం భావ్యం కాదు. ఆ సంస్థ ఎందుకు మూతపడిందో మళ్లీ దానిని సరిదిద్దడానికి ఎటువంటి చర్యలు తీసుకోవాలో సజెషన్స్ ఇవ్వండి. అంతే కాని దీనినేదో పొలిటికలైజ్ చేసి మాట్లాడుతూ బురద చల్లకండి.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: ఇది కోఆపరేటివ్ డెయిరీ సార్... దానికి ఛైర్మన్ తెలుగుదేశం పార్టీకి చెందినవారే ఉన్నారు. అందుకే నేను మెన్షన్ చేయవలసివచ్చింది. అధ్యక్షా, నేను ఆధారాలతో చూపిస్తున్నాను. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి గారు అయినప్పటికీ రోజూ రెండు లక్షల 50 వేల లీటర్ల పాలను సేకరించేటటువంటి........

(అంతరాయం)

మీ తెలుగుదేశం పార్టీకి చెందిన రాజసింహులు గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారమే రోజుకు రెండు లక్షల 50 వేల లీటర్ల పాల సేకరణ చేసే చిత్తూరు డెయిరీని మూసివేయడానికి పథకం ప్రకారం చర్యలు తీసుకున్నారు.........

(అంతరాయం)

అధ్యక్షా నేను తప్పు చెప్పలేదు. ముఖ్యమంత్రి గారే స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి సతీమణికి వారే ట్రైనింగ్ ఇచ్చినట్లు, అలా ఇచ్చినందువల్లే హెరిటేజ్ సంస్థను లాభాల బాటలో నడుపగలుగుతున్నట్లు చెప్పారు. మరి అటువంటిట్రైనింగ్ మీ పార్టీకే సంబంధించిన చిత్తూరు డెయిరీ ఛైర్మన్‌కు ఎందుకు ఇవ్వలేకపోయారు?

(అంతరాయం)

SRI T.DEVENDER GOWD: In what way this is related to Cooperative Dairy? You also manage. In what way it is linking?Let him confine to the subject.

CHAIRMAN: You are deviating from the subject.

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: అధ్యక్షా, MMP అనే సెంట్రల్ యాక్ట్ ప్రకారం ఏ ప్రయివేట్ డెయిరీ అయినా రిజిస్టర్ చేసుకునేటప్పుడే తమ లీటరేజ్ ఎంతన్న విషయాన్ని కూడా స్పెసిఫిక్‌గా రిజిస్టర్ చేయవలసివుంటుంది. అదేవిధంగా మిల్క్‌షెడ్ ఏరియా ఎంత అన్న విషయాన్ని కూడా రిజిస్టర్ చేసుకోవాలి.

(అంతరాయం)

అధ్యక్షా, మా పార్టీ ఎమ్మెల్యే, మీ పార్టీ ఎమ్మెల్యే అని కాదు ఎవరైనా సరే తప్పు తప్పే. ఈవిధంగా మిల్క్‌షెడ్ ఏరియా ఎంత అనే విషయాన్ని కూడా రిజిస్టర్ చేసుకోవాలి. ఈ రెండు విషయాలకు సంబంధించిన సమాచారాన్ని స్పీకర్ గారి సమక్షంలో ఉంచమని చెప్పండి.

ఉ 11.40

మిల్క్‌షెడ్ ఏరియా క్రింద , ఆపరేషన్ ఫ్లడ్‌లో కవర్ అయిన ఏరియాలో , కోఆపరేటివ్ డైరీ క్రింద కవర్ అయిన చోట ప్రైవేటు డెయిరీలకు అనుమతి ఇవ్వకూడదని వుంది. అటువంటిది ప్రైవేటు పార్టీలకు ఏవిధంగా ఇచ్చారు? We would like to see the register. దాన్ని మీ ఛేంబర్‌లో పెడితే బాగుంటుంది. చిత్తూరు డెయిరీని రివైవ్ చేసేందుకు, ఈ కోఆపరేటివ్ సంస్థలను రివైవ్ చేయడానికి మీరు ఒక కమిటీ వేసినట్లు నాకు తెలిసింది, ఐ యామ్ నాట్ స్పెసిఫిక్, చీఫ్ సెక్రటరీ వాళ్లు వేశారు. వాళ్ల రిపోర్టు ఇచ్చారా? రిపోర్టు ఇస్తే ఏమి ఇచ్చారు? దాన్ని అమలు చేశారా? ఆరు వందల మంది ఉద్యోగులకు, ఒక లక్ష మంది రైతుల జీవితాలతో సంబంధం వున్న డెయిరీ ఇది. ఈ కోఆపరేటివ్ సెక్టారును పూర్తిగా మనం తీసేసి, కేవలం కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం, కొందరు ప్రైవేటు డెయిరీ వాళ్ల కోసం ఈవిధంగా చేస్తే, పూర్తిగా మోనోపలీ అయ్యే పరిస్థితి వస్తుంది. ఈ మోనోపలీ వున్నపుడు రైతులకు ఇచ్చే రేటును తగ్గించే పరిస్థితి ఏర్పడుతుంది. ఈ డెయిరీని మీరు ఏవిధంగా కాపాడగలుగుతారు?

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు మా జిల్లా వారు. వారికి నేను ఒక సలహా ఇస్తున్నాను. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, తిరుపతిలలో గల కోఆపరేటివ్ డెయిరీ ఫ్యాక్టరీ, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ వంటి మూడు కోఆపరేటివ్ సంస్థలను మూసేసే పథకం పన్నారు. Do not become Terminator III of Chittoor District. కోఆపరేటివ్ సంస్థలంటే గవర్నమెంటు సంస్థలు, ముఖ్యమంత్రిగా వుండి గవర్నమెంటు సంస్థలను మూసేసే పద్ధతులను అవలంబించకండి. మీకు చెడ్డపేరు వస్తుంది. ముఖ్యమంత్రిగా వుండి చేయవలసిన పద్ధతి ఇది కాదు. చిత్తూరు డెయిరీని రివైవ్ చేయడానికి మీరు ఒక ప్యాకేజీని ఎనౌన్స్ చేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

అధ్యక్షా, రామకృష్ణారెడ్డిగారు అనే ఒక ఎం . పి. గారు, బహుశా అప్పటి స్పీకర్‌గా వున్న స్వర్గీయ బాలయోగి గారి ద్వారా, కేంద్రానికి ఒక లెటర్ వ్రాశారు ఈ విషయానికి సంబంధించి. ఈ చిత్తూరు డెయిరీని రెవైవ్ చేసేందుకు 50శాతం అంటే రూ. 16కోట్లు పెట్టేందుకు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు ముందుకు వచ్చింది. ఒక ఆఫీసు మెమో ద్వారా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్, యానిమల్ హజ్‌బెండ్రీ అండ్ డెయిరీ డెవలప్‌మెంట్(సెంట్రల్ గవర్నమెంట్) కూడా 50 శాతం మేము బేర్ చేస్తాం, మిగతా 50 శాతం మీరు బేర్ చేసుకోండని స్టేట్ గవర్నమెంటుకు చెప్పడం జరిగింది. అయితే అప్పుడు స్టేట్ గవర్నమెంటు గమ్మున ఉండిపోయింది. ఎందుకు గమ్మున వుండిపోయారు? చిత్తూరు డెయిరీని రివైవ్ చేసేందుకు సెంట్రల్ గవర్నమెంటు జీ.ఓ. లు జారీ చేసి, ప్యాకేజీ ఇవ్వడానికి రెడీగా వున్నపుడు మీరు ఎందుకు సైలెంట్ అయ్యారు? కేవలం హెరిటేజ్ డెయిరీకి సహాయం చేసేందుకే ఈవిధంగా మీరు చేశారు. 2.50 లక్షల లీటర్ల ప్రొక్యూర్‌మెంటు వుండే చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీని నాశనం చేశారు, ఈ అయిదు సంవత్సరాలలో హెరిటేజ్ మాత్రం రెండు లక్షల లీటర్లకు వచ్చిందంటే ఇది బాధ్యతారాహిత్యం కాదా? అని అడుగుతున్నాను. కాబట్టి ఈ చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీని రివైవ్ చేయడానికి మీరు ఒక రివైవల్ ప్యాకేజీని ఎనౌన్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః అధ్యక్షా, 1969లో చిత్తూరులో పన్నెండు వేల లీటర్లతో మొదలై, ఆరు సెంటర్లను పెట్టి, దశల వారీగా 1992-93నాటికి 2.50లక్షల లీటర్ల ప్రొక్యూర్‌మెంటు వరకు ఈ చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీ పెరిగిన విషయం వాస్తవమే. తదుపరి ఎందుకు తగ్గిందనే విషయం మీకందరికీ తెలిసిందే.

(''ఎందుకంటే హెరిటేజ్ డెయిరీ వల్ల'' అని ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఎద్దేవా చేశారు.)

రాజకీయాలు తర్వాత చేద్దాం, ముందు చెప్పేది వినండి. అధ్యక్షా, ఆరోజు కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని వాళ్లే అధికారంలో వున్నారు. ఆరోజు కేవలం కోఆరేటివ్ వ్యవస్థ మాత్రమే వున్న సందర్భాలలో ఎంఎంపి యాక్ట్‌ను తీసుకొచ్చి ప్రైవేటు వాళ్లకు లైసెన్సులు ఇచ్చి, వారిని ప్రోత్సహించింది కూడా ఆ ప్రభుత్వమే అనే విషయాన్ని మరచిపోకూడదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

(ఈ దశలో అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు. )

ఆ విధంగా ప్రైవేటు పార్టీలకు లైసెన్సులు ఇవ్వడం వల్ల చిత్తూరు జిల్లాలోనే కాదు, దేశ వ్యాప్తంగా ఎన్నో ప్రైవేటు డెయిరీలు వచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. చిత్తూరు జిల్లాలో ఒక్క హెరిటేజ్ డెయిరే కాదు, దాదాపు 20 ప్రైవేటు డెయిరీలు అక్కడ వచ్చాయనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈరోజు ఒక్క హెరిటేజ్ డెయిరే కాదు, అన్ని రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తులు, రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు కూడా ప్రైవేటు డెయిరీలను ఏర్పాటు చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా, 1994 ఆఖరు వరకు వాళ్లే అధికారంలో వున్నారు. మనం ఒకసారి ప్రొక్యూర్‌మెంటు చూస్తే, 1991లో 717.89లక్షల లీటర్ల పాల సేకరణ జరిగితే, 91-92లో 657.32 లక్షల లీటర్లు, 92-93లో 686.27లక్షల లీటర్లు , 93-94లో 537.24లక్షల లీటర్ల పాల సేకరణ జరిగితే, 94-95లో వాళ్లు అధికారంలో వుండగానే, అది 537 లక్షల లీటర్ల నుంచి 273 లక్షల లీటర్లకు పడిపోయిన విషయాన్ని గౌరవ సభ్యులు ఆలోచన చేయాలని కోరుతున్నాను. వాళ్ల పార్టీ అధికారంలో వుండగానే, వాళ్ల పర్యవేక్షణలోనే ఒక సంవత్సరం కాలంలోనే అది సగానికి సగం పడిపోయిన విషయాన్ని గౌరవ సభ్యులు మరచిపోయినట్లుంది, దాన్ని ఒకసారి గుర్తుకు తెచ్చుకోవాలని కోరుతున్నాను. ఈరోజు ఒక్క హెరిటేజ్ కోసమే ఈ విధంగా చేస్తున్నారనే పద్ధతిలో వాళ్లు చెబుతున్నారు. ఈరోజు చిత్తూరు జిల్లాలో ప్రైవేటు డెయిరీలు వచ్చాయి గాని, కడప జిల్లాలో ఎటువంటి ప్రైవేటు డెయిరీలు లేకుండానే ప్రొద్దుటూరులో వుండే డెయిరీ ఎందుకు మూతపడిందో గౌరవ సభ్యులు ఆలోచన చేయాలని కోరుతున్నాను.

('' మీ చేతకాని తనం వల్ల'' అని కాంగ్రెస్ సభ్యులు ఎద్దేవా చేశారు.)

ప్రొద్దుటూరు డెయిరీ మీ టైములోనే మూత పడిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
ఎప్పుడైతే 2.50 లక్షల లీటర్ల పాల సేకరణ జరిగిందో, ఆరోజు సేకరించిన పాలను మిల్క్‌గా గాని, మిల్క్ ప్రొడక్ట్స్‌గా గాని మార్చి అమ్మడం కోసం -----------
ఉ.11.50

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డిః మా ప్రభుత్వం సెంట్రల్‌లో వుంది గాని, ఇక్కడ డెయిరీ మాత్రం మీచేతుల్లోనే వుంది. మీ ఛైర్మన్ వ్రాసిన లెటర్ చూడండి. చిత్తూరు డెయిరీ అస్తవ్యస్తంగా తయారైనపుడు కూడా మీ ఛైర్మనే వున్నాడు, మేము లేము.

శ్రీ నిమ్మల క్రిష్టప్పః ఆయన గారు ఒక మాట చెప్పారు. మీ ఛైర్మన్లకు ఎందుకు ట్రెయినింగ్ ఇవ్వలేదన్నారు. మీ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు మరి మీ ఛైర్మన్లకు ఎందుకు ట్రెయినింగ్ ఇవ్వలేదు, ఆవిధంగా మీరు ట్రెయినింగ్ ఇచ్చివుంటే, సంస్థను లాభాలలోకి తీసుకొచ్చే అవకాశం వుండేది. మీరెందుకు ట్రెయినింగ్ ఇవ్వలేదు? రెండవదేమంటే, 2.5 లక్షల లీటర్ల వరకు ప్రొక్యూర్‌మెంటు పెరిగినపుడు, ఆ పాలను ప్రొక్యూర్ చేసి సేల్స్ చేయడానికి కొంతమంది డెయిలీ వేజ్ వర్కర్స్‌ను తీసుకోవడం జరిగింది. 92-93 తర్వాత ఎప్పుడైతే పాల సేకరణ, సేల్స్ తగ్గిందో, దాని వల్ల ఆ అధిక భారం అంతా డెయిరీ నెత్తిన పడి, ఆరోజు నుంచి అది నష్టాలలో కొనసాగుతూ వచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అయినప్పటికీ దీన్ని సర్‌వైవ్ చేయాలనే ఆలోచనతో మేము కొన్ని స్టెప్స్ తీసుకోవడం జరిగింది.

చిత్తూరు డెయిరీని సరిదిద్దడానికి గత మూడు సంవత్సరాలలో రూ. 4.25కోట్ల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. రెండవది, రైతులకు పడిన బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం ఈ సంవత్సరం రూ. 1.25కోట్లు నేరుగా వాళ్లకే ఇవ్వడం జరిగింది. చిత్తూరు జిల్లాలో క్లోజ్ అయిన ప్లాంటుకు , ఇతర ఫ్యాక్టరీల నుంచి పాలను అక్కడికి పంపించి పౌడర్‌గా మార్చేందుకు ఆ ప్లాంటును ఉపయోగించి, వచ్చిన మొత్తాన్ని ఆ డెయిరీకి ఇచ్చి కొంతవరకు నష్టాలు తగ్గించాలని ప్రయత్నం చేయడం జరిగింది. అదే విధంగా 67 మంది ఉద్యోగులను డెప్యుటేషన్ మీద ఇతర కార్పొరేషన్స్‌కు బదిలీ చేసి, వారి జీతభత్యాల భారం ఆ డెయిరీ మీద పడకుండా తగ్గించేందుకు ప్రయత్నాలు చేశాం . ఛీజ్ ప్లాంట్ మెయిన్‌టెనెన్స్ ఖర్చుల భారాన్ని ఫెడరేషనే భరించడం జరుగుతోంది. ఈవిధంగా చిత్తూరు డెయిరీని సర్‌వైవ్ చేయడానికి కొన్ని ప్రయత్నాలు చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. అక్కడి ఉద్యోగులు తమను విఆర్ఎస్‌లో పంపించమని కోరుతూ ఒక రెజల్యూషన్ పాస్ చేసి పంపించారు, అది ప్రభుత్వ పరిశీలనలో వుంది. రైతులకు పడిన బకాయిలను చెల్లించడం తదితర చర్యలన్నీ కూడా చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీని నిలబెట్టేందుకు చేసిన ప్రయత్నాలు కావా? అని గౌరవ సభ్యులను అడుగుతున్నాను. కేవలం హెరిటేజ్ డెయిరీనే దృష్టిలో వుంచుకుని దాని మూలంగానే ఈ చిత్తూరు డెయిరీని నాశనం చేస్తున్నారని గౌరవ సభ్యులు మాట్లాడడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

మరొక విషయమేమంటే, ఛీజ్ ప్లాంటును మహారాష్ట్ర వాళ్లకు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇది పూర్తిగా అవాస్తవం, అటువంటి ప్రయత్నమేమీ చేయలేదు. మీరంతట మీరే ఆలోచించుకుంటున్నారు. అటువంటి ప్రయత్నమేదీ చేయలేదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 92-93లో చెన్నై, బెంగుళూరు కు రూ. పన్నెండు వేల లీటర్లను అమ్మితే, కేవలం హెరిటేజ్ కోసమే ఆవిధంగా వాళ్లకు అమ్మకుండా చేశారని అన్నారు. అది వాస్తవం కాదు. పాలను తీసుకున్న చెన్నై, బెంగుళూరు వ్యక్తులు సకాలంలో డబ్బులు చెల్లించకుండా పోయినందు వల్ల వాళ్లకు పాలను ఇవ్వడం నిలుపుదల చేయాలని ఆర్డర్స్ పంపామే గాని అది ఎవరి కోసమో చేసిన పని కాదని తెలియజేస్తున్నాను. ఏది చేసినా నార్మ్స్ ప్రకారమే చేస్తున్నాం . పది వేల లీటర్ల వరకు ఏవిధమైన లైసెన్స్ లేకుండా, పర్మిషన్ లేకుండా ఎవరైనా ఎక్కడైనా ఏర్పాటు చేసుకోవచ్చని మిల్క్ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్ యాక్ట్ లోనే పొందుపరిచారు. 75 వేల లీటర్లకు పైగా అయితే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తీసుకోవలసి వుంటుంది. నార్మ్స్ ప్రకారమే పోతున్నాము తప్ప ఎక్కడా కూడా వాటిని ఉల్లంఘించిన సందర్భాలు లేవని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్ . చెంగారెడ్డి(నగరి)ః అధ్యక్షా, చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీ గురించి ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, భారతదేశమంతటా తెలుసు . ఎంతో ఉన్నత స్థాయిలో చిత్తూరు డెయిరీ నడిచింది. చిత్తూరు కోఆపరేటివ్ డెయిరీలో ఉత్పత్తి అయిన ఛీజ్ గాని, నెయ్యి గాని మంచి నాణ్యతో వుండడం వల్ల అది రాష్ట్రంలోనే కాదు ఇతర రాష్ట్రాలలో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు గాంచిందనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. నేను ఒక మంచి ఉద్దేశ్యంతోటే చెబుతున్నాను. మంచి పాడి ఆవులను, పశువులను తీసుకొచ్చి, వాటికి ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ చేయడం కోసం సెమెన్‌ను

ఇతర దేశాల నుంచి ఇంపోర్ట్ చేసి 1970, 1980, 1990, 1995 వరకు కూడా రెండు లక్షలకు పైగా పాల ఉత్పత్తి చేసి, ఛీజ్ మరియు నెయ్యికు సెపరేట్‌గా ఒక ఫ్యాక్టరీని పెట్టి పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసిన డెయిరీ పరిస్థితి ఈరోజు ఎంతో అస్తవ్యస్తంగా వుందనే మాట మా సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. అయితే మంత్రిగారు చెప్పిన సమాధానం భావ్యంగా వున్నట్లు కనబడలేదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

నేను ఇప్పుడు ఒక్కటే క్వశ్చన్ అడుగుతున్నాను. ఈ చిత్తూరు డెయిరీకి సంబంధించి ఒక ఎక్స్‌పర్ట్ కమిటీని వేసి, ఎందుకు ఈవిధంగా అస్తవ్యస్తమైన పరిస్థితి దిగజారిందో తెలుసుకుని, దాన్ని రెవైవ్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా? ప్రైవేటు డెయిరీలు ఎన్ని వచ్చాయి, హెరిటేజ్ డెయిరీ ఎలా వచ్చింది, దాని గురించి నేను చెప్పడం లేదు. చిత్తూరు జిల్లాలో చాలా మంది నిరుద్యోగులు కాబోతున్నారు. రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎంతోమంది రైతులు ఆ డెయిరీ మీద ఆధారపడి, మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ సొసైటీలను ఏర్పాటు చేసుకుని బ్రహ్మాండంగా తమ జీవన ప్రమాణాలను పెంచుకున్న రోజులు వున్నాయి. 1970 నుంచి 1995 వరకు కూడా ఆ డెయిరీ బ్రహ్మాండంగా నడిచిన విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. నేను ప్రభుత్వాన్ని సూటిగా ఒక ప్రశ్న అడుగుతున్నాను. ఒక ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి, ఎందుకు ఆవిధంగా ఆ డెయిరీ పరిస్థితి దిగజారిందో, ఎందుకు మూత పడబోతోందో తెలుసుకుని, దాన్ని రెవైవ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా? దయచేసి మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

డా. ఎం . వి . మైసూరారెడ్డిః స్పీకర్ సార్, మంత్రిగారు సమాధానం చెబుతూ, మద్రాసు, బెంగుళూరు వాళ్ల దగ్గర బకాయిలు వున్నాయి కాబట్టి వాళ్లకు పాలు సప్లై చేయడం ఆపుజేశామని చెప్పారు. అది కోఆపరేటివ్ సొసైటీ, అందులో ప్రభుత్వం ఎందుకు జోక్యం చేసుకోవలసి వచ్చింది? ఇలాగ ప్రతిచోట బకాయిలున్నాయా? ఎక్కడెక్కడ బకాయిలున్నాయి? మద్రాసువాళ్ల నుంచి ఎంత బకాయి రావలసివుంది? బకాయి కోసం పాల సప్లైను నిలుపుదల చేయాలని మీరు ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకోవలసిన అవసరం ఏమిటో మంత్రిగారు సవివరంగా చెప్పాలని కోరుతున్నాను. అక్కడ డ్రైయింగ్ ప్లాంటు వుంది, ఇతర ప్రాంతాల నుంచి పాలను తీసుకుని అందులో పొడి తయారు చేయడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. కాని నాకు తెలిసినంతవరకు ఒక కోఆపరేటివ్ మిల్క్ డెయిరీ వాళ్లు మరొక కోఆపరేటివ్ డెయిరీలో పౌడర్ చేసుకోవడానికి ప్రయత్నం చేసిండవచ్చు. ఎంఎంపి యాక్ట్ క్రింద ప్రైవేటు డెయిరీలు ఏర్పాటు చేశారన్నారు. శీతాకాలంలో పాల ఉత్పత్తి ఎక్కువగా వుంటుంది కాబట్టి ఈ ప్రైవేటు వాళ్లు మొత్తం అమ్ముకోలేరు కాబట్టి పౌడర్ చేసుకోవలసి వుంటుంది. ప్రైవేటు వాళ్లు కూడా చిత్తూరు డ్రైయింగ్ ప్లాంటులో పౌడర్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారా? ఎందుకంటే, ప్రైవేటు ఫ్యాక్టరీ వాళ్లు సహకార ఫ్యాక్టరీకి వెళ్లి పౌడర్ చేసుకోవడానికి వీలు కాదని ప్రభుత్వమే ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ ఉత్తర్వులను ఎత్తేసి, ఈ చిత్తూరు ఫ్యాక్టరీ రివైవ్ కావడానికి ప్రైవేటు ఫ్యాక్టరీల వాళ్లు అక్కడికి వెళ్లి పౌడర్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారా? ఎందుకంటే మిత్రులు వ్యక్తం చేసిన భయాందోళనలో అర్థం వుంది. ఒక్క హెరిటేజ్ ఫ్యాక్టరీలోనే పాలను పౌడర్ చేసుకునే అవకాశం వుంది కాబట్టి ప్రతి ఒక్కరు పాలను హెరిటేజ్ ఫ్యాక్టరీకి తీసుకపోయి పౌడర్ చేసుకునే అవసరం ఏర్పడుతోంది. అటువంటపుడు చిత్తూరు డెయిరీకి ఆ అవకాశం కల్పించవచ్చు కదా . పరిస్థితులను బట్టి, చిత్తూరు డెయిరీ ఆవిధంగా అస్తవ్యస్తంగా తయారుకావడానికి దారి తీసిన కారణాలు, గౌరవ సభ్యులు వ్యక్తం చేసిన భయాందోళనలు సవ్యంగానే వున్నాయని మాకు అనిపించింది. చిత్తూరు డెయిరీలో ఆవు పాల నుంచి తయారైన ఛీజ్, నెయ్యి దేశంలోనే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రఖ్యాతి గాంచిన విషయం మనకందరికీ తెలుసు . అటువంటపుడు ఈ నెయ్యిని టిటిడి వాళ్లు కొనడానికి అవకాశం కల్పిస్తారా? ఇంతకుముందు ఎందుకు నిలిపేశారు? మళ్లీ అవకాశం కల్పిస్తారా?

మ 12.00

**డా. జి కుతూహలమ్మ:- అధ్యక్షా, ఈ రోజు మనం ఎన్నో విషయాలలో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నాము, కొన్నిట్లో రాష్ట్రంలో మొదటి స్థాయిలో ఉన్నాము అని చెప్పుకుంటూ సభలు నడుపుకుంటున్నాము. వ్యవస్థ కూడా అదే విధంగా కనిపిస్తున్నది. బీద వర్గానికి రైతులే వెన్నెముక అని చెప్పుకునే మనం రైతుల జీవన ఉపాధి కోసం ముఖ్యంగా డైరీలు స్థాపించడం జరిగింది అన్న విషయం మన అందరికీ తెలుసు. మరీ ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోనే వెనుకబడిన చిత్తూరు పట్టణంలో రైతులను ఆదుకోవాలి, వారికి ఉపాధి కల్పించాలి అనే ఉద్దేశ్యంతో పాడి పరిశ్రమలో భాగంగా ఈ డైరీని ఒక చిన్న గదిలో ప్రారంబించారంట. అది మాకు కూడా తెలియదు. 1945 సంవత్సరంలో ఒక చిన్న గదిలో 6 వేల లీటర్లతో ప్రారంభించారంట.. తరువాత దీనిని దినదినాభివృద్ధి చెందిస్తూ 1969 లో ఈ డైరీని చిత్తూరు పట్టణానికి సమీపంలో ఉన్న రెడ్డికుంట దగ్గర మూడు ఎకరాల స్థలంలో అప్పుడు కాకాని వెంకటరత్నం గారు యానిమల్ హజ్బెండరీ మినిస్టర్‌గా ఉన్నారంట.

శ్రీ కాగిత వెంకట్రావుః గారు తమ స్థానంలో కూర్చుని సబ్జెక్టుకు సంబంధించి మాట్లాడితే బాగుంటుంది.

డా. జి కుతూహలమ్మ:-అధ్యక్షా, చిన్న విన్నపం. ఇది సబ్జెక్టు కాదా? నేను గత 15 సంవత్సరాలుగా ఈ శాసన సభలో ఉన్నాను. ప్రతి గవర్నమెంట్‌లో విప్‌లను చూస్తున్నాను. విప్‌లు అంటే ఎవరైనా అరచి మాట్లాడుతుంటే గమ్మున ఉండమని సభ్యులకు చెప్పడం జరుగుతుంది. కాని నేను ఈ సారే చూస్తున్నాను. ఈ విప్‌లు ముందే అబ్జెక్షన్స్ చెప్పడం లేకపోతే వారే మాట్లాడడం ఈ సభలోనే నేను చూస్తున్నాను. కావాలంటే మీరు రికార్డులు వెరిఫై చేసుకోండి. ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా నేను అపోజిషన్‌లో ఉన్నాను. తరువాత మళ్లీ కాంగ్రెస్ పార్టీలో మంత్రిగా ఉన్నాను. ఈ రోజు తెలుగు దేశం ఉన్నప్పుడు మళ్లీ ఇప్పడు అపోజిషన్‌లో ఉన్నాను. విప్‌ల విషయం మీరు గమనించండి. మీరు కూడా చాలా కాలంగా ఈ సభలో ఉన్నారు. మెంబర్స్ ఎవరైనా ఇర్రెగ్యులర్‌గా మాట్లాడుతుంటే విప్‌లు వారిని సజావుగా ఉంచడం, మీరు సభను సజావుగా జరిపించడానికి వారు సహకరించాలి. ప్రభుత్వ విధానాలను వారు సక్రమంగా నిర్వహించే దానికి సహకరించాలి.

(అంతరాయం)

శ్రీ కాగిత వెంకట్రావు(మల్లేశ్వరం):- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్ సర్. సభ్యురాలు కుతూహలమ్మ గారిని రూల్సు ఒకసారి చూడమనండి. రూలు 74 ప్రకారం ఏదైతే కన్సరన్డ్ సబ్జెక్టు ఉంటుందో దాని వరకే మాట్లాడితే ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఇక్కడ విప్‌లు చెప్పకూడదు, సభ్యులు చెప్పకూడదు అంటే అందరూ లేచి మాట్లాడినప్పుడు దానికి, దీనికీ సంబంధం లేదు. విప్‌లు అన్నది ప్రతి సభ్యుడు కూడా ---

డా. జి. కుతూహలమ్మ:- అధ్యక్షా, మీరు రికార్డులు చూడండి. నేను చట్ట విరుద్ధంగా ఏమి మాట్లాడాను? అన్‌పార్లమెంటరీ వర్డ్స్ కాని, మరేది కాని ఏమి మాట్లాడాను. మీరు రికార్డులు చూసిన తరువాత మీ అభిప్రాయం మీద మీరు రూలింగు ఇవ్వండి.

(అంతరాయం)

మధ్యలో ఎందుకు అంతరాయం కల్పించారని ప్రశ్నించాను. విప్‌ల విధుల గురించి నేను ప్రశ్నించలేదు.

చైర్మన్:- వెంకట్రావు గారూ ఆ రూల్సు ఉన్నాయి. నాకు తెలుసు. నేను అప్లయ్ చేస్తాను కదా. మీరు ఎందుకు కంగారు అవుతారు? ఆ రూలు చెప్పండి.

---

** As asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ కాగిత వెంకట్రావు:- అధ్యక్షా, రూలు 74 ప్రతి సభ్యునికి మాట్లాడే హక్కు ఉంది. రైట్ ఉంది. కాని అబ్జెక్షనబుల్ ఉన్నప్పుడు మాట్లాడే దానిలో, చెప్పే దానిలో ప్రతి సభ్యునికి చెప్పేదానికి ఉంది. విప్‌లను విమర్శించిన విషయాన్ని వారు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. కుతూహలమ్మ గారు చెప్పింది పూర్తిగా అబ్జెక్షనబుల్. ఈ విషయం మేము అందరమూ వ్యతిరేకిస్తున్నాము. దీనిని మీరు రికార్డుల నుంచి తొలగించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

డా. జి. కుతూహలమ్మ:- అధ్యక్షా, నేను అన్‌పార్లమెంటరీ పదాలు వాడలేదు. సబ్జెక్టుకు సంబంధం కాని విషయాన్ని నేను ఎక్కడా చెప్పలేదు. ఇది మా ఆవేదన. చిత్తూరు జిల్లా రైతుల తరపున మాట్లాడుతున్నాను.

ఛైర్మన్:- మీరు ఇప్పుడు అవన్ని చెబితే ఎఫెక్టివ్‌గా సబ్జెక్టు మాట్లాడలేరు. సబ్జెకు రండి.

డా. జి. కుతూహలమ్మ:- చిత్తూరు జిల్లా వాసి ముఖ్యమంత్రి గారు. గత ప్రభుత్వాలలో మంత్రిగా పని చేశారు. చిత్తూరు డైరీ మూసివేయకుండా చూడవలసిన గురుతరమైన బాధ్యత ఈ నాడు ముఖ్యమంత్రి గారి మీద ఉంది. ముఖ్యమంత్రి గారు మా జిల్లా వాస్తవ్యులు. ఆయన కూడా రైతు బిడ్డ. అందువల్ల గత చరిత్ర వారికి కూడా గుర్తు చేస్తున్నాను మీ ద్వారా.

అధ్యక్షా, ఇది 1969 సంవత్సరం గత చరిత్ర దానికి సంబంధించిన విషయాలు చెప్పాలని నా ఉద్దేశ్యం. ఎందుకంటే వైభవాన్ని కోల్పోతున్నది చిత్తూరు డైరీ. పతనావస్తలోకి వెళుతున్నది. దాని వైభవాన్ని పునరుద్ధరించవలసిన అవసరం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి, మా జిల్లా వాస్తవ్యులైన నారా చంద్రబాబు నాయుడు గారికి ఉంది. వారికి కూడా దీనిలో భాగస్వామ్యం ఉంది.

ఛైర్మన్:- అమ్మా, క్లారిఫికేషన్స్ అడగండి.

డా. జి. కుతూహలమ్మ:- ఒకసారి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

CHAIRMAN: Please don't deviate from the subject. Why do you go into the past? You please ask clarification.

డా. జి. కుతూహలమ్మ:- నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను. 1969 లో పూర్తి స్థాయిలో చిత్తూరు డైరీ అక్కడ ఏర్పాటు అయింది. 1979 లో అక్కడ పాలు బాగా వస్తున్నాయని, పాలపొడి బాగా వస్తున్నదని, మంచి పాలు సరఫరా అవుతున్నాయని పాలపొడి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి గారు అప్పుడు మంత్రిగా ఉన్నారు. మళ్లీ 1982 లో వారు మంత్రిగా ఉన్నారు. సహకార సంఘాలు --

ఛైర్మన్:- పాయింట్ చెప్పండి.

డా. జి. కుతూహలమ్మ:- మంచి మాట చెబుతన్నాను. పాలపొడి సంఘాలు డైరీకి సంబంధించి సహకార సంఘాలు ఏర్పడ్డాయి. మహిళా సహకార సంఘాలు ఏర్పడ్డాయి. పాల సహకార సంఘాలు, సమితులు అన్నీ ఏర్పడి మరీ చిత్తూరు డైరీగా రూపకల్పన వచ్చింది. అప్పటి నుంచి కూడా ప్రస్తుతం మంత్రి గారు చెప్పినట్లు లాభాల బాటలోనే పయనిస్తూ వచ్చింది ఈ చిత్తూరు డైరీ. 1989 లో ఎన్.టి. రామారావు గారి గవర్నమెంటు ఉన్నప్పుడు నామినేషన్ పద్ధతి మీద పి.ఎన్. నర్సింహులు,

రాజసింహులు గారిని చైర్మన్‌గా నామినేట్ చేశారు. అప్పుడు కూడా మొదటిలో కాబట్టి కొంచెం ఆరంభశూరత్వం చూపించారు. కొంచెం లాభాలు చూపించారు. తరువాత మళ్లీ వి. కృష్ణారెడ్డి గారు ఒక సంవత్సరం ఉన్నారు. తరువాత మళ్లీ ఎన్నికలు జరిగాయి. తరువాత మా గవర్నమెంటు వచ్చినా కూడా రాజసింహులు గారు చైర్మన్‌గా రావడం జరిగింది. వారు మూడు సంవత్సరాలు ఉన్నారు. 1988-89 లో రు.12.00 లక్షలు లాభం చూపించారు. 1989-90 లో రు.48.00 లక్షలు లాభం చూపించారు. 1990-91 లో రు.42 లక్షలు లాభం చూపించారు. మంచి పద్ధతిగానే నడుపుతున్నారు. ఆ డబ్బు కూడా రైతుల సంక్షేమం కొరకు, ఉద్యోగస్థులకు జీతభత్యాలు ఇస్తూ, బోనస్ కూడా ఇచ్చారు. 1991-92 తరువాత నుంచి దాని తిరోగమన స్థాయికి వస్తున్నది. ఎందువల్ల అని ఆలోచిస్తే అప్పుడు వస్తుంది ఈ ప్రైవేటు డైరీల ఆవిర్భావం. హెరిటేజ్ పేరు చెప్పినా, ఇంకో పేరు చెప్పినా అక్కడ ఉన్న కొన్ని పేర్లు చెప్పవలసిన సందర్భంలో చెప్పవలసి వచ్చింది. అయినా కూడా ప్రైవేటు డైరీలు ఏర్పడిన తరువాత ఏ కారణంగా అది ఎక్కడ లోపం ఉందీ అన్నది నిజ నిర్ధారణ కమిటీ వేయండి.

(అంతరాయం)

(శ్రీ కాగిత వెంకట్రావు గారిని ఉద్దేశించి ) మీరు కావాలంటే పర్మిషన్ తీసుకుని మాట్లాడండి. మాకు అభ్యంతరం లేదు. మధ్యలో రన్నింగ్ కామెంటరీ మంచిది కాదు. ఇందాకే నేను సూచించాను.

ఈ విధంగా ఉన్న పరిస్థితులలో పాలధర తగ్గిస్తున్నారు. ప్రైవేటు వారు రైతులను ఆకర్షించి ఎక్కువ ధరపెట్టి కొంటున్నారు.

మ.12.10

మనం డిఆర్‌డిఎ, యస్‌సి కార్పొరేషన్, బిసి కార్పొరేషన్, మహిళా కార్పొరేషన్ మొదలగు కార్పొరేషన్స్ ద్వారా మహిళలు కూడా పాల ఉత్పత్తులను చేయడం కోసం గేదెలను, ఆవులను, పశువులను రుణంగా యివ్వడం జరిగింది. ఆ రుణాలను పొందిన వారు ఆర్థికంగా చితికిపోయి , రుణాలను చెల్లించలేని పరిస్థితిలో వున్నారు. అటువంటి పరిస్థితిలో యన్‌డిడిబి వారు రావడం జరిగింది. వారు వచ్చి ప్రత్యేక ప్యాకేజ్‌ని తయారు చేసినట్లుగా చెబుతున్నారు. ఆయొక్క తయారు చేసిన ప్యాకేజ్‌కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక చర్చ జరిపింది. ఆ తరువాత మళ్లీ దాన్ని మూసిపెట్టింది. ఆప్యాకేజ్‌ని అటక ఎక్కించడం జరిగింది. యన్‌డిడిబి తమ వల్ల కాదని చేతులు ఎత్తింది. గత అసెంబ్లీలో కూడా రు. 12 కోట్ల దాకా వున్న బకాయిలను చెల్లించవలసిందిగా అడిగాము. ఆ రు. 12 కోట్లు యిప్పటికి రు. 50 కోట్లు అయింది. మంత్రిగారు మాట్లాడుతూ రు. 1,25,00,000 ఈ మధ్యనే సహాయం అందించామని చెబుతున్నారు. ఆ సహాయం ఎవరికి అందించారు? ఆ డబ్బు ఎక్కడ వుంది? ఇంతవరకు రైతులకు చేరలేదు అధ్యక్షా. గత సమావేశాల్లో శివప్రసాద్ గారు జిల్లా మంత్రిగా వున్నప్పుడు ఈ విషయం గురించి అడిగాము. వారు '' డబ్బు వస్తూ వుంది '' అన్నారు. ఎక్కడ వుందో తెలియడం లేదు.

// ఇంటరప్షన్స్ //

అధ్యక్షా, రు. 1 కోటీ 25 లక్షలు యిచ్చామని చెప్పారు. మంచిదే, యిచ్చినందుకు సంతోషం . మేము ఎప్రిషియేట్ చేస్తాము. ఆ డబ్బు ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గారి చేతికి అందాలి కదా. గత వారం కలెక్టరు గారి దగ్గరకు వెళ్లి అడుగుతే అందలేదని చెప్పారు. శాసనసభా సమావేశాల్లో ప్రస్తావిస్తాము సర్, సమాచారం చెప్పండి అని అడుగుతే డబ్బు రాలేదని చెప్పారు. 600 మంది ఉద్యోగస్థులు అక్కడ పని చేస్తున్నారు. ఇప్పుడు వచ్చే 12 వేల లీటర్స్, 15 వేల లీటర్స్ పాలకు 25 మంది, 30 మంది ఉద్యోగస్థులు వుంటే చాలు. కొన్నాళ్లు పోతే 30 మంది ఉద్యోగస్థులకు కూడా పని లేని పరిస్థితి వస్తుంది. అటువంటప్పుడు 550

మంది ఉద్యోగులను ఊరికే కూర్చోపెట్టి జీతాలు యివ్వవలసిన పరిస్థితి ఏర్పడింది. ఈ జీతాలు యివ్వడానికి కూడా ప్రభుత్వం ముందుకు రావడం లేదు. నేను రెండు, మూడు సూచనలు యిచ్చి ముగిస్తాను అధ్యక్షా.

// ఇంటరప్షన్స్ //

వాలంటరీ రిటైర్‌మెంట్‌కు సంబంధించి ఒక రిజొల్యూషన్ ఇటీవల పాస్ చేసి పంపించారు. అది యింకా చర్చల్లో వుందని మంత్రిగారు చెప్పారు. వాలంటరీ రిటైర్‌మెంట్‌కు సంబంధించిన రిజొల్యూషన్ కావాలని ఎవరు అడిగారు? ఎవరు రిజొల్యూషన్ పాస్ చేశారు? ఉద్యోగస్థుల కుటుంబాల వారు నాకు మెమోరాండం యిచ్చారు. నా దగ్గరకు వచ్చి చిత్తూరు డైరీని మూసివేస్తే ఉరి వేసుకొని చస్తాము అని వారు వ్రాతపూర్వకంగా యిచ్చారు. ఇంతవరకు చిత్తూరు జిల్లాలో అటువంటి చావులు లేవు. అటువంటి చావులు యికముందు కూడా రాకుండా అరికట్టవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి మీద వుంది. గౌరవసభ్యులు చెంగారెడ్డిగారు కూడా అడిగారు. ఒక నిపుణుల కమిటీని వేసి అందులో వున్న లోటుపాట్లను సరిదిద్ది , డైరీ మూసివేయకుండా పని చేసే విధంగా చేయాలని వారు సూచించడం జరిగింది. ఆ రకంగా నిపుణుల కమిటీని వేసి టైమ్ బౌండ్ ప్రోగ్రామ్‌ను ఫిక్స్ చేసి , ఆ డైరీ మూతపడకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుండి. ఆ రకమైన కమిటీ వేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము. బకాయిలను చెల్లించడం కోసం రు. 1 కోటి 25 లక్షలు మాత్రమే కాకుండా మరొక రు. 2 కోట్లో, రు. 3 కోట్లో కలిపి రు. 5 కోట్ల వరకు యిచ్చి డైరీని ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. యన్‌డిడిబి ఒక ప్యాకేజ్‌ని తయారు చేసి ప్రభుత్వానికి పంపుతే ప్రభుత్వం దాన్ని మూసిపెట్టింది. దాన్ని తెరిచి, అందులో వున్న విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దేశం మొత్తంలోనే రెండవ స్థానంలో వున్న ఆ డైరీని తిరిగి ఆ స్థానానికి తీసుకురావలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

శ్రీ యన్. శివప్రసాద్(సత్యవేడు): అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ కొరకు అవకాశం యిచ్చినందుకు కృతజ్ఞతలు.

చైర్మన్: బ్రీఫ్‌గా చెప్పండి.

శ్రీ యన్. శివప్రసాద్: కొంతమంది పరిస్థితి ఎలా వుందంటే '' దున్నపోతు ఈనిందంటే దూడను గాటికి కట్టేయండి '' అన్నట్లుగా వుంది. ఇది కలియుగం అయినా దున్నపోతు ఈనే పరిస్థితి వస్తుందని నేను అనుకోవడం లేదు. కుతూహలమ్మగారు సర్‌కాస్టిక్‌గా ' డబ్బు వస్తూ వుంది ' అని చెప్పారు. డబ్బు వచ్చిందో, లేదో అక్కడ ప్రజాప్రతినిధులుగా వున్నవారు కనుక్కోవాలి. కనుక్కోకుండా ఏమి చేస్తున్నారు? రైతులకు డబ్బు అందిందో, లేదో తెలుసుకోవలసిన అవసరం వుంది. డైరీ మూసివేసే పరిస్థితి రావడానికి వాస్తవ కారణాలు ఏమిటి? ఏ విధంగా అమ్ముకున్నాము? రైతులకు గిట్టుబాటు ధర యివ్వగలిగామా? డిఆర్‌డిఏ నుండి, యింకా ఎన్నో విధాలుగా సియం గారు ప్రయత్నం చేశారు. వారు ఆలోచించకుండా మాట్లాడుతున్నారు. ఒక సినిమా బాగా ఆడితే, మరొక సినిమా ఫెయిల్ అవుతుంది. ఆ సినిమా ఎందుకు ఫెయిల్ అయిందని అడుగుతే, మరొక సినిమా బాగా ఆడినందువల్ల అని అంటున్నారు. రైతుల కృషివల్ల ఆ పరిశ్రమ పైకి వచ్చింది.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, చంగారెడ్డిగారు, మైసూరారెడ్డిగారు, కుతూహలమ్మగారు ఈ అంశానికి సంబంధించి మాట్లాడారు. చెంగారెడ్డిగారు, కుతూహలమ్మగారు చిత్తూరు డైరీని కాపాడాలని కోరారు. క్లోజ్ చేయాలనే ఆలోచన మాకు ఏరోజు లేదు.

// ఇంటరప్షన్స్ //

నేను చెప్పేది పూర్తిగా వినండి. తరువాత మాట్లాడండి. అధ్యక్షా, అక్కడ. బోర్డ్ 1.10.01 తేదీన రిజొల్యూషన్ పాస్ చేసి యిక్కడకు పంపింది. " ఇక్కడున్న యూనిట్స్ అన్నింటిని రన్ చేసే పరిస్థితిలో లేము. ప్రొక్యూర్‌మెంట్ పడిపోయింది. ఉన్న ప్రొక్యూర్‌మెంట్‌తో యింతమందికి జీతాలు చెల్లించి రన్ చేసే పరిస్థితి లేదు. క్లోజ్ చేసి విఆర్‌యస్‌కు పంపించండి" అని పంపుతే దాన్ని పరిశీలిస్తున్నాము. టోటల్‌గా క్లోజ్ చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. అదేవిధంగా కుతూహలమ్మగారు మాట్లాడుతూ రైతులకు డబ్బు ఎప్పుడు యిచ్చారు అని అడిగారు. రైతులకు బాకీలు లేవు. ఎప్పటికప్పుడు సకాలంలో చెల్లించడం జరుగుతోంది. ఈమధ్య ప్రభుత్వం యిచ్చిన రు. 1 కోటీ 25 లక్షలు రైతులకు పంపిణీ చేయడం జరిగింది. రైతులకు బకాయిలు లేవు అని స్పష్టంగా తెలియజేస్తున్నాను. మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ బెంగుళూరులో గాని, చెన్నయ్‌లో గాని పాలు అమ్ముకోవడానికి ప్రభుత్వం నుండి ఎందుకు ఆర్డర్ యిచ్చారని అడిగారు. ప్రభుత్వం నుండి ఆర్డర్ యివ్వలేదు. ఫెడరేషన్ నుండి ఆర్డర్ యిచ్చారు. బకాయిలు ఎప్పుడయితే రాలేదో, అప్పుడు ఫెడరేషన్ పరిశీలించి ఫెడరేషన్ వారు ఆర్డర్ తీశారు, ప్రభుత్వం తీయలేదు అని తెలియజేస్తున్నాను.

డాక్టర్ జి. చిన్నారెడి: అధ్యక్షా, ఎక్స్‌పర్ట్ కమిటీ వేస్తారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: వాళ్లే తీర్మానం చేసి పంపించారు. మరలా ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం ఏమి వుంది? ఎక్స్‌పర్ట్ కమిటీ అవసరం లేదు. రివైవల్ ఆఫ్ ది డైరీకి సంబంధించి, ఉన్న డైరీని , ఎంతయితే పంపిణీ జరుగుతోందో, దాన్ని కంటిన్యూ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. రైతులకు స్వేచ్ఛ యిచ్చి ఎక్కడైనా అమ్ముకోవచ్చునని అవకాశం యిచ్చినప్పుడు, మన డైరీకి పాలు రానప్పుడు ఏవిధంగా కొనసాగించగలమో ఆలోచించాలి. ఎంతవరకైతే పాల సేకరణ జరుగుతోందో, అంతవరకు కంటిన్యూ చేయడానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, పాలపొడి విషయం చెప్పలేదు.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: చిత్తూరు డైరీ వారు సేకరించే మిల్క్‌ను పౌడర్‌గా కన్వర్ట్ చేయడానికి ప్రైవేటు వ్యక్తులు ముందుకు వస్తే యివ్వడానికి సిద్ధంగా వున్నాము. ఎటువంటి అభ్యంతరం లేదు.

డాక్టర్ యం . వి. మైసూరారెడ్డి: అధ్యక్షా, మామూలుగా కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలలో మిల్క్ పౌడర్ చేసుకోవచ్చు. చాలా మంది ప్రైవేట్ ఫ్యాక్టరీస్ వారు వున్నారు. శీతాకాలంలో పాలు ఎక్కువ వచ్చినప్పుడు పౌడర్ చేయవలసి వుంటుంది. ప్రైవేట్ యాజమాన్యంలో వున్న పాల ఫ్యాక్టరీల వారు చిత్తూరు కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలో పౌడర్ చేసుకోవడానికి అవకాశం లేకుండా ఒక జీవో యిచ్చారు. ఆ జీవోను విత్‌డ్రా చేస్తారా, లేదా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అటువంటి జీవో ఏదీ లేదు.

శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి: మిల్క్ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్ ఆర్డర్ గురించి నేను అడిగాను. కెపాసిటీ స్పెసిఫైడ్ ఫర్ ప్రైవేట్ డైరీస్ ఎంత? ఎంత కలెక్ట్ చేస్తున్నారు? మిల్క్ షెడ్ ఏరియా ఈ డైరీస్‌కు మీరు ఎంత యిచ్చారు? వారు ఎక్కడి నుండి కలెక్ట్ చేస్తున్నారు?

ఎక్సెస్ స్టాఫ్ వుందని చెప్పారు. తిరుపతి నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డ్‌కు స్టాఫ్‌ను యిచ్చేటప్పుడు ఈ స్టాఫ్‌ను అక్కడికి డైవర్ట్ చేసే విధంగా ఎందుకు కండిషన్స్ పెట్టుకోలేదు? ఇప్పుడే మంత్రిగారు చెప్పారు తనకులిక్విడేట్ చేసే వుద్దేశం లేదని.

Sir, here, I would like to quote from the letter written by the Secretary to Government, Animal Husbandry Department.

" Orders were issued stating that the employees of the Corporation have to be absorbed in other corporations of the State Government but not in the Government Departments."

Sir, I would like to quote another such thing. " The Government is not responsible to pay the Salaries of the staff of Chittoor District Dairy Union, as huge financial burden is involved and this may go as unhealthy precedent in future which is neither good in the public interest nor in the interest of the organisation or share-holders. Since the earlier opinion of the Government communicated vide reference second cited regarding other options including liquidation etc. "

Sir, what is this mean ?

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: అధ్యక్షా, ఇందులో యిద్దరి యింటరెస్ట్‌లు వున్నాయి. ఒకటి పాల ఉత్పత్తిదారులు, రెండవది ఉద్యోగస్థులు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: మూడవది హెరిటేజ్.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి: మొదటిదానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రైవేట్ డైరిలకు పర్మిషన్స్ రావడం జరిగింది. పాల ఉత్పత్తిదారుల సంఘాల సంగతి, ఎన్నికల సంగతి వారికి తెలుసు. అక్కడి రైతులకు ఈ డైరీ వారు రెండు నెలలకు, మూడు నెలలకు, నాలుగు నెలలకు కూడా డబ్బు యివ్వని పరిస్థితి వుంది. రైతులు మన దగ్గరకు వచ్చారు. వారు ఉత్పత్తి చేసిన పాలకు సంబంధించి మేతకు కూడా డబ్బు యిచ్చే పరిస్థితి లేనందున ఇతర రాష్ట్రాలకు పంపించి డబ్బు కలెక్ట్ చేసుకున్నారు. పాలు ఉత్పత్తి చేసే రైతులకు డబ్బు యిచ్చే పరిస్థితి లేదు. అందువల్ల ఆల్టర్‌నేటివ్‌గా ఒకటి రెండు రోజులకో, పది రోజులకో ఒకసారి డబ్బు యిచ్చే వారికి రైతులు పాలు సరఫరా చేస్తూ వచ్చారు. ఆ రకంగా క్రమేపీ ఈ డైరీలో పాల సేకరణ తగ్గుతూ వచ్చింది. ఈనాడు రివైవ్ చేయాలని అడుగుతున్నారు. ఆనాడు యన్‌డిడిబి రు. 18 కోట్లు తిరుపతిలో ఒక డైరీకి, వారి చేతికి యిస్తే వారు రోజుకు 50 వేల లీటర్స్ ప్రాసెస్ చేయవలసి వుండగా కనీసం 9 వేల లీటర్లు కూడా ప్రాసెస్ చేయలేకుండా వున్నారు. ఈనాడు చిత్తూరు డైరీని తీసుకుంటే యిది చాలా పెద్ద సంస్థ. దీన్ని కూడా వదులుకునే పరిస్థితిలో వున్నాము. మా వల్ల కాదని మాట్లాడారు. ఉద్యోగస్థులు నా దగ్గరకు వచ్చారు. పాల ఉత్పత్తిదారులు '' మేము పాలు అమ్మలేకుండా వున్నాము. చిత్తూరు డైరీని రివైవ్ చేయండి '' అనే పరిస్థితిలో లేరు. మేము ఉద్యోగస్థులతో మాట్లాడాము. వియార్‌యస్ యిస్తే సంతోషంగా పోతాము, త్వరగా యివ్వండి అని వారు అడిగారు. వారు రిజొల్యూషన్ వ్రాసి పంపించారు. వాస్తవాలు యిట్లా వుంటే '' మీరు రివైవ్ చేయండి. పథకాలు ఏమి వున్నాయి? కమిటీ వేయండి'' అని అడగడం, వీరు రాజకీయం చేస్తున్నారు అనే భావనతో వున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప: అధ్యక్షా, గౌరవసభ్యులకు తెలియజేసేది ఏమంటే , ఆ డైరీని క్లోజ్ చేయాలనేది ప్రభుత్వ నిర్ణయం కాదు. 1.10.01 నాడు అక్కడున్న బోర్డ్ విఆర్‌యస్‌కు సంబంధించి రిజొల్యూషన్ చేసి పంపించింది. విఆర్‌యస్ యిచ్చి క్లోజ్ చేయండి అని చెప్పిన తరువాత నిర్ణయం తీసుకున్నాము. ఇతరత్రా నిర్ణయాలు తీసుకోలేదు. ఆరోజు మిల్క్ అండ్ మిల్క్ ప్రొడక్ట్స్ యాక్ట్ ప్రకారం 10 వేల లీటర్స్ వరకు , ఎవరు డైరీ రన్ చేస్తారో వారు, ఎటువంటి పర్మిషన్ లేకుండా ఏర్పాటు చేసుకోవచ్చునని ఉత్తర్వులు యిచ్చారు. 10 వేల లీటర్స్ వరకు వుండే వారు నేరుగా ఏర్పాటు చేసుకున్నారు. 75 వేల లీటర్స్ వరకు ఎక్కడయితే ఏర్పాటు చేసుకుంటారో, అక్కడ పర్మిషన్ తీసుకోవాలి. అటువంటి చోట్ల పర్మిషన్ తీసుకొని రన్ చేస్తున్నారు. 75 వేల లీటర్స్ వరకు పర్మిషన్ తీసుకోకుండా రన్ చేస్తున్న విషయం మీ దృష్టికి వస్తే యాక్షన్ తీసుకోవడానికి తప్పకుండా ప్రయత్నం చేస్తాము. అదేవిధంగా మైసూరారెడ్డిగారు జీవో యిచ్చారా అని అడిగారు. జీవో యివ్వలేదు.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, another glaring monumantal example as to how the Government Properties can be just parted. There is a saying - " call the dog mad before you kill it. "అధ్యక్షా, 1969 సంవత్సరం నుండి దాదాపు 25 సంవత్సరాలు 12 వేల లీటర్ల కెపాసిటీ నుండి 6 లక్షల లీటర్ల కెపాసిటీ వరకు పెంచుకుంటూ, పెంచుకుంటూ వచ్చిన కోఆపరేటివ్ సంస్థ ఇది. ఇటువంటి సంస్థను ఎంత అన్యాయంగా నీరుకార్చారో గమనించవలసిందిగా కోరుతున్నాను. 1995 సంవత్సరం వరకు ఈ సంస్థ చాలా బాగా నడిచింది అధ్యక్షా. 1995 నుండి ఇది అన్యాయం అయిపోయింది. చిత్తూరు డైరీ విషయంలో యిదే పరిస్థితి. ఆర్‌టిసి విషయంలో ఇదే పరిస్థితి. విద్యుత్ బోర్డు విషయంలో ఇదే పరిస్థితి. 1995 నుండి ఈ రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ సంస్థలు కానీయండి, కోఆపరేటివ్ యిన్‌స్టిట్యూషన్స్ కానీయండి, ఇంత అన్యాయమైన పరిస్థితిలోకి పోవడానికి కారణం ఏమిటి? విశ్లేషించవలసిన అవసరం వుంది.

ఛైర్మన్: బడ్జెట్ డిమాండ్స్ సందర్భంగా మాట్లాడవచ్చు. త్వరగా ముగించండి.

డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి: నేను ఒక్క మాట కూడా సబ్జెక్ట్‌ను అతిక్రమించి మాట్లాడడం లేదు. ప్రభుత్వం చేస్తున్న నిర్వాకం వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు ఏమైపోతున్నాయనే విషయం తమ దృష్టికి, సభ దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాను. అంతేతప్ప మరొకటి కాదు. అధ్యక్షా ఒక సామెత వుంది. ''Call the dog mad, before you kill it" ఒక కుక్కను చంపాలంటే ముందుగా దాన్ని పిచ్చిది అనిపించాలి. ఒకరు పిచ్చిది అంటే మరొకరు కూడా పిచ్చిది అంటారు. సరిగా రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను ఈవిధంగా అన్యాయమైన పరిస్థితిలోకి ం తీసుకురావడం కోసం ఒక పద్ధతి ప్రకారం , పథకం ప్రకారం కుట్ర జరుగుతున్నదనేది నిర్వివాదాంశం . కేంద్రప్రభుత్వం రు. 16 కోట్లు ఉచితంగా యిస్తామని, ఈ సంస్థను తిరిగి పట్టాలపై పెట్టవలసిందిగా కోరితే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు. 1992 నుండే కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ డైరీలకు అనుమతి యిచ్చినట్లుగా మంత్రిగారు చెప్పారు. అధ్యక్షా, మంత్రిగారిని నేరుగా అడుగుతున్నాను. 1992 నుండి ఈ విధంగా ప్రైవేట్ డైరీస్‌కు పర్మిషన్ యిచ్చినట్లు చెబుతున్నారు. అక్కడ ఆల్‌రెడీ ఒక కోఆపరేటివ్ డైరీ పని చేస్తూ వుంటే, 10 వేల లీటర్స్‌కంటే ఎక్కువ కెపాసిటీ వున్న డైరీస్‌ను అక్కడ ఏర్పాటు చేసుకోవడానికి వీలులేదు.

మ.12.30

ఒకవేళ ఏర్పాటు చేసుకొంటే, వాటి కెపాసిటీ 10 వేల లీటర్ల లోపు ఉండాలనే ఒక నిబంధన ఉందా లేదా? అధ్యక్షా, ఒకసారి హెరిటేజ్ కంపెనీ చూస్తే, 1995-96, 1996-97 వ సంవత్సరంలో, నేను ఖచ్చితంగా చెపుతున్నాను, 10 వేల లీటర్ల కెపాసిటీ కూడ లేదు లైసెన్సు ప్రకారం . మీరు చెపుతున్నారు ఎం.ఎం.పి. యాక్ట్ ప్రకారం 10 నుండి 75 వేల లీటర్ల లోపు అయితే మిల్క్ కమీషనర్ పర్మిషన్ ఉండాలి. 75 వేల కంటే ఎక్కువ ప్రొడక్షన్ కెపాసిటీ ఉంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పర్మిషన్

ఉండాలి అని. మరి ఈ హెరిటేజ్ కంపెనీకి మిల్క్ కమీషనర్ పర్మిషన్ ఎప్పుడు వచ్చిందండీ? ఈవేళ రెండున్నర లక్షల లీటర్ల కెపాసిటీ ఉంది కదా, దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండి యా పర్మిషన్ ఎప్పుడు ఇచ్చిందో చెప్పగల్గుతారా? ......

CHAIRMAN: That is not the point under discussion now.

డా . వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :- యస్ ..దిస్ ఈజ్ ఏ పాయింట్ . రాష్ట్ర ప్రభుత్వ అధికారంలో ఉన్న ముఖ్యమంత్రిగారి భార్య మేనేజింగ్ డైరక్టరుగా ఉంటున్న ఈ సంస్థ, పర్మిషన్ లేకుండానే మిల్క్ కలెక్టు చేసిందనే విషయం యదార్థం . చిత్తూరు డెయిరీని నష్టపరిచింది అనేది యదార్థం . ఇదంతా అధికార దుర్వినియోగం తప్ప ఇంకొకటి కానే కాదు. అధికారం మీ చేతుల్లో ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్లు చట్టాన్ని ఉల్లంఘించిన విషయం నిర్వివాదాంశం . అందులో ఏ మాత్రం తేడా లేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిని ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ని నేను అని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మరి ఈ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ హెరిటేజ్ ఫుడ్స్ లో ఇంత పెద్ద ఎత్తున లాభాలు రావడానికి కారణం ఎట్లా అయ్యాడు, అదే ప్రభుత్వ సంస్థ అయిన , కోఆపరేటివ్ సంస్థ అయిన చిత్తూరు డెయిరీ ఇంత పెద్ద అన్యాయ పరిస్థితుల్లోకి దిగజార్చడానికి ఎందుకు కారణమయ్యాడు? మీ స్వంత హెరిటేజ్ కంపెనీకి అయితే నాలుగు సంవత్సరాల క్రితం రెండు కోట్ల రూ.లు లాభం వచ్చింది, మూడు సంవత్సరాల క్రితం నాలుగు కోట్లు లాభం వచ్చింది. రెండు సంవత్సరాల క్రితం 8 కోట్ల రూ.ల లాభం వచ్చింది. పోయిన సంవత్సరం 12 కోట్ల రూ.లు లాభం వచ్చింది. ఇంకా వచ్చే సంవత్సరం ఎంత వస్తుందో? మీరు చాల ఎఫిసియంట్ పీపుల్ కదా , ఆ ఎఫెసియన్సీలో కొంత భాగమైనా మీ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ సంస్థ పట్ల ఎందుకు చూపించలేకపోయారు? ...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అనసాగారు )

అధ్యక్షా, మీ సంస్థల్ని ఇంత గొప్పగా రన్ చేస్తున్నారు. మీ స్వంత సంస్థలను రన్ చేస్తున్న దాంట్లో 10 శాతం అయినా ప్రభుత్వ రంగ సంస్థలు, కోఆపరేటివ్ సంస్థలు కూడ రన్ అయ్యే ఏర్పాటు ఎందుకు చేయలేకపోయారు? అందులోని చిదంబర రహస్యం ఏమిటి? ఆ చిదంబర రహస్యం వాళ్లకు కూడ చెప్పి ఉండవచ్చు కదా ! మీ పార్టీకి సంబంధించిన వ్యక్తే దానికి ఛైర్మన్ కదా ! ఆయనకు ఎందుకు చెప్పలేకపోయారు ఆ చిదంబర రహస్యాన్ని. అధ్యక్షా, ఇంతకంటె దారుణమైన విషయం మరొకటి లేదు. ప్రభుత్వ రంగ సంస్థలను అడ్డగోలుగా ఎక్కడికక్కడ పనికి రాకుండా చేసి, వాటిని అమ్మే కార్యక్రమాలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టరేట్, గౌరవ బిరుదులు ఇప్పించాలి........

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు బల్లలు చరిచారు )

అధ్యక్షా, ఒక్కటి మనవి చేస్తున్నాను. ప్రతి విషయంలోనూ గ్లేరింగ్‌గా కనపడుతున్నది. హెరిటేజ్ కంపెనీని ఎంత గొప్పగా రన్ చేసుకొంటారో అంత గొప్పగా రన్ చేసుకోమనండి మాకేమి అభ్యంతరం లేదు. అయితే అవే పద్దతుల్ని రైతులకు సంబంధించిన సంస్థల్లో, ప్రజలకు సంబంధించిన సంస్థల్లో అవలంభించి వాటిని కూడ సరిగ్గా రన్ చేయమని అడుగుతున్నాం . జరుగుతున్నది ఏమిటంటే, ఈవేళ రైతాంగం చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంది.

ఛైర్మన్ : రాజశేఖర్‌రెడ్డిగారు ....... No.

డా. వై. ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- అధ్యక్షా, ఇది రైతాంగానికి సంబంధించిన సమస్య ఇది. రైతులకు సంబంధించిన ఈ మిల్క్ డెయిరీని మేలైన పద్ధతుల్లో పనిచేసేటట్లు ఏర్పాటు చేసి, దాని వల్ల రైతులకు ప్రయోజనం వచ్చేటట్లు చేస్తే మంచిది. అధ్యక్షా,

ఇప్పటికే చెరుకు రైతాంగం గిట్టుబాటు ధర లేక అల్లాడిపోతున్నది. టన్ను చెరుకుకు 600,700 రూ.లు కూడ రావడం లేదు. అదే విధంగా పాలను ఉత్పత్తి చేసే రైతుకు లీటరుకు కనీసం 7 రూ.లు కూడ రావడం లేదు. అదే లీటర్ మినరల్ వాటర్ బ్యాటిల్ 12 రూ.లు అమ్ముతున్నారు. ఇది నిజం కాదా అని అడుగుతున్నాను......

CHAIRMAN: Please conclude. We are not going into those details.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి :- ఒక లీటర్ మినరల్ వాటర్‌ను 12 రూ.లకు అమ్ముతుంటే, పాలు ఉత్పత్తి చేసే రైతుకు 7 రూలు కూడ గిట్టడం లేదు. ఆ విధంగా రైతుల ప్రయోజనాలు పరిరక్షించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మే కార్యక్రమాలు చేయవద్దండీ. నిన్ననే మనం డిసకస్ చేసుకున్నాం . రాష్ట్రానికి సంబంధించిన ప్రభుత్వ సంస్థలను, కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలను, కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులను, కోఆపరేటివ్ డెయిరీలను అప్పనంగా అమ్మేస్తున్నారు. అధ్యక్షా, కోట్లాది రూపాయాల విలువ చేసే ఆస్థులను తక్కువ రేటుకే అమ్మేస్తున్నారు. అధ్యక్షా, ఇటువంటి పనులు చేయవద్దని, ఇటువంటి పరిస్థితులు కల్పించవద్దని కోరుతున్నాను.

అధ్యక్షా, చిట్టచివరగా చిఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక్క మాట అడుగుతున్నాను, ఒక్క హామీ ఇవ్వమని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన, కోఆపరేటివ్ సంస్థలకు సంబంధించిన మొత్తం ఆస్తుల్ని అమ్మే కార్యక్రమాల్ని చేస్తున్నారు. 100 కోట్ల రూ.లు విలువ చేసే ఆస్థుల్ని 10, 15 కోట్ల రూ.లకు తెగనమ్ముతున్నారు. కనీసం ఈ రాష్ట్ర అసెంబ్లీని అయినా, సెక్రటేరియేట్‌ను అయినా అమ్మకుండా ఉంటామని చెప్పి ప్రభుత్వాన్ని ఒక్క హామీ ఇవ్వమని కోరుతున్నాను. దయచేసి చెప్పమనండి.....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్‌అన్నారు )

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా .......

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

అధ్యక్షా, నేను లేస్తేనే ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది నా మిత్రులకు. ఎందుకో నాకు తెలియదు. అధ్యక్షా, as rightly pointed out by my colleague, B. Gopalakrishna Reddy, the aim of this institution is three-fold, interests of the farmers, interests of the workers and political interests. I can understand some of them try to make an issue out of this - respected leader of the opposition for whom I have got the maximum respect. But, I cannot understand that an educated person like N. Kiran Kumar Reddy making allegations. International scenario, international economy came long back. In 1991 who has introduced liberalization in this country?ఎవరు సరళీకృత ఆర్థిక విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టారు అధ్యక్షా? మన్మోహన్‌సింగ్‌గారి గురించి పదే పదే డబ్బా కొట్టుకున్నది ఎవరు అధ్యక్షా? వారి సిద్ధాంతం ఏమిటి అధ్యక్షా? సరళీకృత విధానాన్ని, ప్రయివైటైజేషన్‌ను ప్రవేశపెట్టింది......

(అంతరాయం )

అధ్యక్షా, వాస్తవాలు చెప్పితే వారికి భయం . వాస్తవాల్ని వినే ధైర్యం లేదు వారికి. లక్ష్మయ్యగారికి ఎందుకండీ అంత భయం? వారు మాట్లాడుతుంటే ఓపిక్కగా విన్నాం . మేము చెప్పే దానిని కూడ వినడానికి రెండు నిమిషాలు ఓపిక లేకపోతే ఎట్లా?

ఈనాడు సరళీకృత ఆర్థిక విధానాన్ని ఈ దేశంలో ప్రవేశపెట్టింది ఆనాటి ప్రధాన మంత్రి పి.వి.నరసింహారావుగారు. దానిని ప్రోత్సహించింది మన్మోహన్‌సింగ్‌గారు. యావత్ భారతదేశం ఆ రోజున వారిని అభినందించింది. ఇక్కడ ఉన్న మిత్రులు కూడ బహుశా అభినందించి ఉంటారు. అయితే ఈనాడు రాజశేఖర్‌రెడ్డిగారు ఈ సరళీకృత విధానాన్ని, ఈ ప్రయివైటైజేషన్‌కు విరుద్ధంగా మాట్లాడటం అన్నది హాస్యాస్పదంగా ఉంది. ఈనాడు మీరే చెప్పారు చిత్తూరు డెయిరీ మూడు లక్షల లీటర్లను ప్రొక్యూర్ చేసే కెపాసిటీ ఉందని. దానిని విభేదించడం లేదు. ఆ రోజున మీరే ప్రయివైటైజేషన్‌కు అనుమంతించారు. మీకు తెలియదా? మీరు అధికారంలో ఉన్నప్పుడే ప్రయివేట్ డైరీస్‌కు అనుమతి ఇచ్చారు.

మ.12.40

ఈవేళ రాజశేఖరరెడ్డి గారు ఒక ప్రశ్న లేవనెత్తారు. 10 వేల లీటర్ల కంటే ఎక్కువ అనుమతి ప్రభుత్వం ఇచ్చిందని చక్కని ప్రశ్న వేశారు. కాని ఆనాడు 20 ప్రైవేటు డెయిరీస్‌కి అనుమతి ఎందుకిచ్చారు? పోటీ తత్వంతో రైతులకు మేలు జరుగుతుందని. పోటీ తత్వంతో అదనంగా ధర వస్తుందని ఆనాడు మీరు అనుమతి నిచ్చారు. ఆనాడు మంచి ఆలోచన చేశారు. ఈ నాడు యావత్ప్రపంచం ఇదే ఆలోచనతో ప్రయాణిస్తూవుంటే మీరు మళ్లీ వెనక్కు వెళ్లిపోయి, బురద చల్లడానికి ఆలోచించడం ఎంతవరకూ సమంజసం?

తర్వాత, రాజశేఖరరెడ్డి గారు వాస్తవాలు తెలుసుకోవాలి. అయ్యా, 1993లో కేంద్రంలో పరిపాలించింది ఎవరు? కాంగ్రెసు వారు. హెరిటేజ్ అనేదానికి అనుమతి ఇచ్చింది మీరు. మీరు అనుమతి ఇచ్చి, ఈవేళ దానిని ప్రశ్నిస్తే, ఎవరిచ్చారు అనుమతి అంటే, మీరు కొండను తవ్వి ఎలకను పట్టినట్టే. What is their interest? రైతుల ఇంట్రెస్టా? రైతుల పట్ల ఏమైనా అభిమానం, సానుభూతి ఉంటే ఈనాడు ఈ చర్చ ఎందుకు? ఈనాడు 3 లక్షల 50 వేల లీటర్సు చిత్తూరు ప్రైవేటు డైరీలన్నీ కలిపి ప్రొక్యూరు చేస్తున్నాయి. ఆనాడు చిత్తూరు కోఆపరేటివ్ డైరీ ఇచ్చిన దాని కంటే ఎక్కువ ధర ఇస్తోంది. ఈనాడు పేమెంట్సు రెగ్యులర్‌గా ఇస్తున్నాయి. రైతులు ప్రాంప్ట్ పేమెంటు ఆశిస్తున్నారు. లేకపోతే రాజకీయంగా కోఆపరేటివ్ సంస్థ పెట్టి, రైతుల ఆర్థిక పరిస్థితి కుప్ప కూల్చే ఉద్దేశమా? లేదా, కేవలం ఆ చిత్తూరు డైరీలో పనిచేసే 600 కార్మికుల గురించి ఆలోచిస్తున్నారా? ఈ ప్రభుత్వం కూడా చిత్తూరు డైరీ కార్మికులను నిర్లక్ష్యం చేయకూడదనే ఆలోచనతో, ఈనాడు వి‌ఆర్‌ఎస్ ద్వారా వారి జీవనాలను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వాళ్లకు ఒక ప్యాకేజీని ఇచ్చి పంపాలనే ఉద్దేశంతో ఉంది ఈ రాష్ట్ర ప్రభుత్వం .

రై తుల బాకీల గురించి కుతూహలమ్మ గారడిగేరు. కోటీ 25 లక్షల రూపాయలు బాకీలు చెల్లించాము. బాకీ గురించి మినిస్టరు గారు పదే పదే చెప్పారు. వాస్తవం కాదనుకుంటే మీరు ప్రివిలేజ్ మోషను తీసుకురండి. ఇంకా బాకీలేవైనా ఉంటే ప్రభుత్వం చెల్లించడానికి సిద్ధంగా ఉంది. ఇటువంటి దశలో The Chittoor Dairy is a classic example. The success of private sector and failure of public and co-operative sectors ... ప్రభుత్వం యొక్క బాధ్యత ఉల్లిపాయ వ్యాపారం ఎలా ఉందని కాదు. ఉప్పు, బియ్యం వ్యాపారంలో పాల్గొనే స్థితిలో ప్రభుత్వం లేదు. పరిపాలనా విధానం మారింది. ప్రభుత్వానికి కొన్ని బాధ్యత లున్నాయి. ప్రాథమిక విద్య, ఆరోగ్యం, కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వం యొక్క బాధ్యతగా స్వీకరించి, we would like to play our role of a facilitator where a private person is there and we are committed to the society and we are not running away from our responsibility. దయచేసి, నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మీకు నిజంగా రైతుల పట్ల ప్రేమ, అభిమానం ఉంటే రైతుల సంక్షేమం కోసం అందరం పని చేద్దాం. రైతుకు సరైన సహకారం ఇవ్వడానికి నిర్ణయాలు తీసుకుందాం. కపట ప్రేమ చూపి రైతులకు హాని కలిగించే విధంగా నిర్ణయాలు తీసుకుంటే అది మంచిది కాదు. ప్రజలు క్షమించరు. మీరు రాజకీయంగా బురద చల్లడానికి కార్యక్రమాలు పెట్టుకున్నారు. రైతుల ఉద్దేశం అది కాదని సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

CHAIRMAN: The Second Calling Attention is postponed.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, సరళీకృత ఆర్థిక విధానాల గురించి విద్యాధర రావు గారిచ్చిన సుదీర్ఘ ఉపన్యాసం విన్నాం. సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టింది అప్పటి ప్రధాని పి.వి. నరసింహారావు గారు. దానిని ఆచరణలోకి తెచ్చింది మన్మోహన్ సింగ్ గారు. కాంగ్రెసు పార్టీ పూర్తిగా మద్దతుగా నిలిచిందని సభాముఖంగా వారు చెప్పారు. సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టింది నూటికి నూరు పాళ్లు కాంగ్రెసు ప్రభుత్వమే. ప్రభుత్వరంగ సంస్థలు మటుకే ప్రజలకు మేలు చేయడానికి చాలడం లేదని, ప్రైవేటు రంగాన్ని కూడా తీసుకురావలసిన అవసరం ఉందని, ప్రైవేటు రంగానికి కావలసిన విధంగా ప్రజల సేవలో ముందుకు రావడానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టింది కాంగ్రెసు ప్రభుత్వం. కాదనడం లేదు. అంతేకాక కోఆపరేటివ్ మిల్క్ డైరీస్‌తో బాటు చిత్తూరు కోఆపరేటివ్ డైరీ ద్వారా రెండున్నర లక్షల లీటర్ల పాల ఉత్పత్తి అవుతూ వుంది. రిమోట్ పాకెట్స్‌లో దూర ప్రాంతాలలో చిన్న చిన్న డైరీలు ఏర్పాటు చేసుకుని అక్కడ 10 వేల లీటర్సు ఏర్పాటు చేసుకుంటే రైతులకు ఇంకా ఎక్కువ లాభాలు వస్తాయని, సరళీకృత ఆర్థిక విధానాలను చేపట్టాలని తీసుకువచ్చింది కాంగ్రెసు ప్రభుత్వం. కాని దురదృష్టం ఏమిటంటే, విద్యాధరరావు గారూ, సరళీకృత ఆర్థిక విధానాల పేరుతో ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా తెగనమ్మి, సొమ్ములు చేసుకునే కార్యక్రమం, ఆ సొమ్ముతో మీ జేబులు నింపుకునే కార్యక్రమం మీరు చేస్తున్నారు. దీనికి మాత్రం మేము వ్యతిరేకం అంటున్నాను.

(ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు. అంతరాయం)

★★ **ఆర్టీసీ నాశనం అయిపోయింది.

( అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, ★★ అని నేను ఈ శాసనసభ ప్రెస్టేజీని ప్రశ్నించి నేలరాయదలచుకోలేదు. ★★ ఈ శాసనసభ యొక్క పరపతిని కాలరాయదలచుకోలేదు. ఈవేళ చర్చ చిత్తూరు డైరీ గురించి. చిత్తూరు డైరీకి పరిమితమయింది. దానికి సమాధాం చెబుతాము. నోటీసు ఇవ్వండి ప్రైవెటైజేషను గురించి. సమాధానం చెబుతాము. సిద్ధంగా ఉన్నాం.

SRI P. LAKSHMAIAH: He only mentioned it.

శ్రీ కె. విద్యాధరరావు :- ★★కాని గౌరవ ప్రతిపక్షనాయకులంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కాని ఈ విధంగా వారు దిగజారి, వారి అమాయకత్వాన్ని రుజువు చేసుకుంటూ, చిత్తూరు డైరీ నుంచి వేరే సబ్జెక్టులోకి వెళ్లడం క్యాజువల్‌గా ఆరోపణ చేయడం, వారి స్థాయికి తగినది కాదు. ఇప్పటికైనా సరే, సవాలు విసురుతున్నాను ఈ సభాముఖంగా. You please give proper notice. You come in the proper form and we are prepared to discuss the character of both the political parties on the Floor of this House.

CHAIRMAN: The discussion under Rule 74 is closed. The second matter under Rule 74 is postponed.

(Interruptions)

No more discussion. No. I am not going to allow.
మ . 12 . 50

** Expunged as ordered by the Chair.

(Interruptions)

CHAIRMAN: Discussion on 74 is closed. Second 74 is postponed. No more discussion now... You have suitably replied. I am not going to conduct a forum between both of you. The subject is closed. గంటన్నర ఐపోయింది . He has already thrown a challenge. No, I am not allowing. Detailed discussion has taken place on the first 74. The House has thoroughly discussed. All the people who have given notice have also discussed. The Leader of the Opposition has also contributed to it. If there is any quarrel between both of you, I am not going to conduct it here.

( ఇంటరప్షన్స్ )

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః అధ్యక్షా, I was on my legs when Vidyadhara Rao Garu interrupted and I yielded for him. నేను పూర్తి చేయలేదు . నేను మాట్లాడుతున్నప్పుడు విద్యాధర రావుగారు ఇంటరప్ట్ చేశారు . దానికి జవాబు చెప్పాల్సిన అవసరం మాకు ఉంది .

CHAIRMAN: That will be expunged. Let us close it.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఒకె . అది కాదంటే అధ్యక్షా ..

CHAIRMAN: Political parties' bonafides are not going to be discussed here. If you want to challenge, you do it outside, but not on the Floor of the House. The House is not prepared for that.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః మాకు ఏమీ అభ్యంతరం లేదు . విద్యాధర రావుగారు చేసిన ఛాలెంజ్‌ని మారు తొలగిస్తాను అంటే మాకు అభ్యంతరం లేదు . అధ్యక్షా, విద్యాధర రావు గారు మాట్లాడుతూ ....

శ్రీ కె విద్యాధర రావు ః అధ్యక్షా, I have not made any blanket allegation. They have said జేబులు నింపుకున్నారు . 16 వేల కోట్లు అని వ్యక్తిగత ఆరోపణ చేయడంతో I said that we are prepared to discuss. If you come in a proper form I am prepared to answer about the character of the Congress members and the character of the Telugu Desam members. I have thrown a challenge. I will stand by that.

( ఇంటరప్షన్స్ )

అంతేకానీ వందమంది , మీ అనుమతి లేకుండా అన్‌పార్లమెంటరీ అన్నారంటే , ఉంటే ఆ మాట అనరు .

CHAIRMAN: Allegations not relating to the subject shall be expunged. Let us close it. దయచేసి కూర్చోండి . How long will you continue it? No, no. I will not allow challenges. That is expunged from the record.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి ః ఛాలెంజ్ మేము చేయలేదు . వినాలి . ఛాలెంజ్ చేసింది వారు . దానిపై మీరు రూలింగ్ ఇచ్చారు . ఆ రూలింగ్ ఇచ్చిన తరువాత మళ్లీ ఛాలెంజ్ అన్నారు .

CHAIRMAN: It is outside the House, not here. It is better you go outside and challenge.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఇప్పుడు కూడా అన్నారు . విద్యాధర రావుగారూ, ఛాలెంజ్‌కు వెనక్కు పోయే అలవాటు మాకు లేదు . ఇప్పటికీ మీ అనుమతితో చర్చ పెడితే చర్చించడానికి సిద్ధంగా వున్నాము అధ్యక్షా .

( ఇంటరప్షన్స్ )

ఇష్యూ డైల్యూట్ చేసే ప్రయత్నాలు దయచేసి చేయవద్దు . ఈ ఛాలెంజ్‌తో ఇష్యూ డైల్యూట్ చేయవద్దు . ఇప్పుడు ఉన్న సమస్య కేంద్రప్రభుత్వం రు 16 కోట్లు ఉచితంగా ఇస్తాము, ఈ డైరీని తిరిగి నిలబెట్టండి అంటుంది . నిలబెడదామా వద్దా ? విద్యాధర రావుగారు ఈ రాష్ట్రప్రభుత్వం మంచి ఫెసిలిటేట్‌గా ఉంటుంది అంటున్నారు . ఫెలిసిటేట్ అంటున్నారో, టెర్మినేట్ అంటున్నారో నాకు తెలియదు గానీ, విద్యాధర రావుగారు మాట్లాడుతూ, "Chittoor dairy is a glaring example of general failure of all cooperatives in the country....."

CHAIRMAN: All these matters are going to come during discussion on demands. Please cooperate. Now we are going to demands. ..

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఒక విషయం . కోపరేటివ్ సంస్థలు మహారాష్ట్రలో చాలా చక్కగా పనిచేస్తున్నాయి . గుజరాత్‌లో కోపరేటివ్ సెక్టారు కూడా ...

CHAIRMAN: It will not go on record. Nothing will go on record.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : నన్ను పూర్తి చేయనివ్వండి . మహారాష్ట్ర కోపరేటివ్స్ గానీ, గుజరాత్‌కు సంబంధించిన కోపరేటివ్స్ గానీ చాలా చక్కగా పనిచేస్తున్నాయి విద్యాధర రావుగారూ . మీకు తెలియకపోతే ఒకసారి ఆ రెండు రాష్ట్రాలు వెళ్లి చూచిరండి .

CHAIRMAN: I am not asking anybody to speak. Nothing shall go on record. You have challenged. This is not a forum to discuss it. You do it outside. Kindly cooperate with the Chair.

డా వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, విద్యాధర రావుగారు అన్నారు . 92 సంవత్సరంలో హెరిటేజ్‌కి 2 లక్షల లీటర్ల పాల సేకరణ కేంద్రప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చింది అన్నారు . అధికారం ఇచ్చినట్లు ఆర్డర్ ఉందా ? ఉంటే సభముందు ఉంచుతారా ? విద్యాధర రావుగారు మాట్లాడుతూ, అక్కడ పనిచేస్తున్న 6 వందల మంది సిబ్బంది కోసమై అన్ని రకాల మేలు చేయడానికి ఏర్పాటుచేస్తున్నామనీ, వి ఆర్ ఎస్ ఏర్పాటుచేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు . కోర్టు చెప్పినమేరకు పోయిన సంవత్సరం 1వ నెల నుండి ఇంతవరకు జీతాలు ఇవ్వకపోతే, కోర్టుకు వెళితే, కోర్టు జీతాలు ఇవ్వమని ఆదేశించినా, దానిని గవర్నమెంట్ ఇంప్లిమెంట్ చేయకపోతే 12 మాసాల తరువాత మూసివేసే పరిస్థితి వచ్చిందంటే ....

( ఇంటరప్షన్స్ )

CHAIRMAN: I have not called anybody to speak. It is not going on record.

( ఇంటరప్షన్స్ )

బడ్జెట్ మీద వారు మాట్లాడుతారు . అప్పుడు మాట్లాడండి . You are unnecessarily wasting time. Kindly cooperate with the Chair. It is already 1.00 p.m. If you want to challenge and counter-challenge, this is not the place to do it, I am telling you. You have discussed very thoroughly about Chittoor.

శ్రీ డి. శ్రీనివాస్ (నిజామాబాద్)ః అధ్యక్షా, ఒక అంశం గురించి చర్చ నడుస్తున్నది . చాలా కీలకమైన అంశం . అది ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ఫ్యాక్టరీ దీంట్లో ఇన్‌వాల్వ్ అయి వుంది .

( ఇంటరప్షన్స్ )

కూర్చోండి, ఎందుకు భయపడుతున్నారు . నేను అనేది ఇక్కడ నార్మల్‌గా ఒక డిస్కషన్.... I am not going to any controversies.

CHAIRMAN: Rule 74 contemplates only a discussion. It is not a debate on controversies.

శ్రీ డి శ్రీనివాస్ ః డిస్కషన్ జరిగేప్పుడు సాధారణంగా గవర్నమెంట్ పార్టీ ఏమి చేస్తారంటే, సాధ్యమయినంతవరకు డిస్కషన్ స్పీడ్‌గా ఫినిష్ కావాలని ప్రయత్నం చేస్తారు ఇక్కడ ఏమి జరిగిందంటే, while the Congress party was totally confined to the discussion, విద్యాధర రావుగారు ఎస్ ఓ ఎస్ మీద బయటకు వెళ్లి వచ్చి ఆవేశంతో పెద్ద ఉపన్యాసం, సిద్ధాంతాలు, ఛాలెంజిలు చేస్తూ, ఇవన్నీ మాట్లాడడం – నేను గర్వంగా చెప్పుకుంటున్నాను .

( ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, మేము చేసింది పాలసీలు లిబరలైజ్ చేసి ప్రైవేటు ఏరియాలలో, ప్రైవేటు రంగాన్ని ఎంకరేజ్ చేయాలని నిర్ణయం తీసుకుని కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం తీసుకుందని ధైర్యంగా చెబుతున్నాను . We have never said that కోపరేటివ్ సెక్టారును గానీ, పబ్లిక్ సెక్టారును గాని వీకెన్ చేసి, మిమ్ములను మూసివేయమని చెప్పలేదు . స్ట్రెంగ్తెన్ చేస్తూ, నూతన కార్యక్రమాలు చేయాలని మేము అన్నాము .

మ.1.00

దీనినంతా డైవర్ట్ చేసింది ఎవరు? విద్యాధర రావు గారు లిబరలైజేషన్ గురించి మాట్లాడి, మొత్తం సబ్జక్ట్‌ను డైవర్ట్ చేసి మా పైన ఆరోపణలు చేస్తే, దానిపై మా నాయకుడు కౌంటర్‌గా ఏమీ మాట్లాడకుండానే వారికి మళ్లీ మైకు ఇవ్వడం అనేది, ఇదేమీ బాగోలేదు. Let the Government side cooperate. పూర్తిగా డిస్కషన్ కంప్లీట్ చేసుకునే ప్రయత్నం చేయాలి. కాని ముఖ్యమంత్రిగారికి సంబంధించిన ఫాక్టరీ ఇష్యూ డిస్కషన్‌లోకి వస్తోంది కాబట్టి మీరు అనవసరంగా ముఖ్యమంత్రిగారిని సంతోష పెట్టడానికి – ఆయన టి.వి.లో చూస్తున్నారేమో – మీరు ఈ విధంగా చేస్తే, You are sending wrong signals.

(ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం)

గుమ్మడికాయల దొంగ అంటె భుజాలు తడుముకున్నట్లుగా మేము ఒకటి అడిగితే, ముఖ్యమంత్రి గారు చూడాలి, మేము చాలా యాక్టివ్‌గా వున్నాము, ఆయనను మేము ప్రొటెక్ట్ చేస్తున్నాము అనే వ్యవహారం ఏమీ బాగోలేదు. మా సభ్యులు అక్కడ జరిగిన విషయాలను సభ దృష్టికి తీసుకువస్తున్నారు. Let the Minister answer it. ఇక్కడేమో ఇంకొకటి జరుగుతున్నది. ఇక్కడ సంబంధిత మంత్రులు వున్నారు. Yes, it is the collective responsibility of the Cabinet, I

agree. సంబంధిత మంత్రులు చేతకాని వారు అయినట్లుగా ముందర కూర్చున్న సీనియర్ మంత్రులే ప్రతి దానికీ లేచి మాట్లాడడం, సబ్స్టిట్యూట్ చేయడమనేది మంచిది కాదు, దయచేసి గమనించవలసిన అవసరం వుంది.

శ్రీ కె.విద్యాధర రావు : అధ్యక్షా, శ్రీనివాస్ గారంటే నాకు ఎంతో గౌరవం వుండేది. విద్యాధర రావు డైవర్ట్ చేసారని అన్నారు. సబ్జక్ట్ ఎవరు డైవర్ట్ చేసారు? సిగ్నేటరీస్ అసమర్ధులు అన్నట్లుగా ప్రతిపక్ష నాయకులు లేచి మాట్లాడిన తరువాత నేను లేచాను. నేను అంతకు ముందు లేవలేదు. అది కూడా నేను ఎందుకు లేచి మాట్లాడానో గమనించండి. When the Hon'ble Leader of the Opposition was trying to mislead the House and trying to throw a blame on the Government which was perpetrated by the Congress Party themselves, when they were in power, to set right the record, I brought it to the notice of the House.

అధ్యక్షా, సరళీకృత విధానం అంటే బూతా? మీరే ఆ మంచి పని చేసారు మహా ప్రభో, మేము పాటిస్తున్నాము, ప్రపంచంలో అందరూ పాటిస్తున్నారు అని చెబితే అది తప్పుగా భావించారు. నేను సరళీకృత విధానమనే అన్నాను. మీరు ఏమైనా అవినీతికి పాల్పడ్డారని నేను ఆరోపణ చేసానా? మొత్తం రు.16.00 కోట్లకు అమ్మేసి జేబులు నింపుకునావ్నరని ఆరోపణ చేసింది ఎవరో శ్రీనివాస్ గారు పెరిఫై చేసుకుని, he should tender an apology to the House since he misled the House saying that I have made an allegation. ఎవరు ఎలిగేషన్ చేసారో ఒకసారి రికార్డ్స్ చూడమనండి. It once again exposes the hollowness of the Congress Party.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను డైరీ డవలప్మెంట్కు సంబంధించిన మంత్రిగారిని ఒక స్పష్టమైన విషయం అడగదలచుకున్నాను. రెండు గంటలు డిస్కస్ చేసినా, అసలు విషయం మాత్రం చెప్పలేదు. 2000-01 సంవత్సరంలో రు.100 లక్షలను కేటాయించారు, కాని ఒక్క పైసా అయినా ఖర్చు చేసారేమో చెప్పమనండి ఆ బుక్ మీద చెయ్యి పెట్టి. నేను అన్నీ చేస్తున్నాను అంటున్నారు. నేను అడుగుతున్నాను, సూటిగా చెప్పమనండి. నేను అడిగేది ఒక్కటే. మా దగ్గర కూడా హెరిటేజ్ ఇష్యూస్ వున్నాయి. హెరిటేజ్ ఫుడ్స్ను నల్గొండలో కూడా ఓపెన్ చేసారు. నేను ఆ విషయంలోకి పోవడం లేదు. కాని చిత్తూరు జిల్లాలో వున్న విషయం చెప్పారు. గౌరవ శాసన సభ్యులు వారు వున్న ప్రాంతంలో పడుతున్న ఇబ్బందులు, పాల రైతులకు వున్న ఇబ్బందులను చెప్పారు. దాని మీద ఏదో ఒక రకంగా ఇష్యూను డైవర్ట్ చేయడం కాదు.

CHAIRMAN: I have not asked you to speak on the subject. No, no.

శ్రీ నోముల నర్సింహయ్య : మంత్రిగారు ఈ విషయం చెప్పాలి కదా? దయచేసి ప్రభుత్వం వైపు నుంచి కూడా సహకరించమని చెప్పండి. వారు మాట్లాడినపుడు అటు వైపు నుంచి అలజడి వచ్చింది. అది రాకూడదు కదా? విద్యాధర రావు గారు ఒక యాంగిల్ నుంచి చెబుతున్నారు రైట్ ఫ్రం ది బెగినింగ్. అసలు 74 మీద చర్చ మొదలు పెడుతుండగానే అదేదో మాకు నష్టం వచ్చిందని మీరు అనుకుంటే ఎట్లా? If you are fair enough and if you are ready for the discussion-- అని ఒకసారి మీరు చెప్పి ఊరుకుంటే సరిపోయేది. మంత్రిగారు చెప్పే విషయంలో స్పష్టత లేదు. డైరీ డవలప్మెంట్కు సంబంధించినంత వరకూ తగిన విధంగా స్పష్టత లేదు. మేము నిన్ననే చెప్పాము. ఏదో ఒకటి చేసి మొత్తం ప్రైవేటు సెక్టార్కు అప్పగించాలి, పబ్లిక్ రంగంలో వున్నదంతా అమ్మేసే ఆలోచనలో వున్నారని చెబుతున్నాము. కాకపోతే అది కాదని చెప్పండి. అందుచేత, దయచేసి మీరు చెయిర్లో వున్నారు. ....

(మైక్ కనెక్షన్ తొలగించబడింది)

చైర్మన్ ః  అవర్స్ టుగెదర్ ఏమిటండీ ఇది?  ఇదేమైనా సరదాగా వుందా? No, I don't think the House should allow it to continue like this. Everybody is trying to waste time.  You have asked a question which you should not have asked.  You are not a signatory to it.   కాని మీరు అడిగారు, ఒప్పుకున్నాము.  Let the answer come from the Minister.

డా.  కె.లక్ష్మణ్ ః  అధ్యక్షా, ఈ కాలింగ్ అటెన్షన్ మీద దాదాపు ఉదయం 11 గంటల నుంచి 1.00 గంట వరకు చర్చ కొనసాగుతోంది.  చర్చలో భాగంగా వ్యక్తిగతమైన ఆరోపణలు, సవాళ్లకు ఈ అసెంబ్లీని ఇటు వైపు నుంచి కాని, అటు వైపు నుంచి కాని వేదికగా చేసుకోకుండా  వెంటనే చర్చను పూర్తి చేసుకుంటే, ఎడ్యుకేషన్ మీద, వెల్ఫేర్ మీద డిమాండ్లు వున్నాయి, వాటిలో మాట్లాడేందుకు మాకు అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్రమైన అంతరాయం)

చైర్మన్ ః  సబ్జెక్ట్ క్లోజ్ చేసేసాను.

(కాంగ్రెస్ సభ్యుల నుండి తీవ్రమైన అంతరాయం)

నో సర్.   కావాలంటే హౌజ్ ఎడ్జర్న్ చేసి వెళ్లిపోదాము. అంతే కాని, I will not give you.  I am not allowing any further discussion on this.  Hon'ble Minister, you move closure of the discussion.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః  గవర్నమెంట్ ఏమి ఆన్సర్ ఇచ్చింది?

CHAIRMAN: I want the decision of the House.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః సర్, మా డిమాండ్ అయినా చెప్పద్దా?

చైర్మన్ ః  ఏమీ లేదండీ.   I have to personally understand.    మీరు ఇంకా 3 గంటలు డిస్కస్ చేసినా, you will not move an inch from this.  Kindly understand me.  I have given you ample time.  Adequate discussion has taken place.

డా.  వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః  అధ్యక్షా, నేను డిమాండ్ చెబుతాను.

చైర్మన్ ః  మీరు అలిగేషన్స్ చేసే, so many of you are trying to stall the proceedings of the House. It is not good.  Kindly stop it.  I will not allow any allegations attached to it.  Let the subject be closed.

డా.  వై.ఎస్. రాజశేఖర రెడ్డి ః  అధ్యక్షా,   all that we are demanding is.....  కేంద్ర ప్రభుత్వం రు.16 కోట్లను ఉచితంగా ఇస్తానని అంటోంది.  దానిని సద్వినియోగం చేసుకుందాము.   దానికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను గురించి విచారణ చేయడానికి ఒక హౌజ్ కమిటీని వేయండి.  Let the House Committee submit a report in just two weeks' time before the middle of the next month.   ఇది నిజంగా చిత్తూరు డైరీ అనే సంస్థ నిలబడడానికి అవకాశం వుందా లేదా అనే విషయం చర్చించడానికి ఒక హౌజ్ కమిటీని వేస్తే, ఆ హౌజ్ కమిటీ వచ్చే నెల 15వ తారీఖు లోపల రిపోర్ట్ తీసుకుని, కేంద్ర

ప్రభుత్వం ఇస్తామంటున్న రు.16 కోట్లను తీసుకుని చిత్తూరు డైరీని నిలబెట్టడానికి ప్రయత్నం చేయమని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అధ్యక్షా, ఎన్.డి.డి.బి. 50:50 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడానికి ముందుకు వచ్చారు. మనం ఎంత ఇస్తే, వారు అంత ఇస్తారు. అయితే పాల సేకరణ రోజు రోజుకూ పడిపోయింది. డైరీలో కేవలం 6,000 లీటర్లు మాత్రమే సేకరణ జరుగుతోంది. పాల సేకరణ అధికంగా జరిగితే, ఈ డబ్బును మనం ఉపయోగించుకోడానికి అవకాశం వుంది. పాల సేకరణే లేకపోతే డబ్బును ఉపయోగించుకునే అవకాశం ఎక్కడుంది?

చైర్మన్ : (మంత్రి వైపు చూస్తూ) హౌజ్ కమిటీని వేస్తారా?

శ్రీ నిమ్మల క్రిష్టప్ప : అవసరమేముంది సార్? దీనికి హౌజ్ కమిటీ అవసరం లేదు. ఎన్.డి.డి.బి. అమౌంట్‌ను మనం ఉపయోగించుకోవాలంటే తప్పకుండా పాల సేకరణ పెరగాలి. పాల సేకరణ పెరిగితే తప్పకుండా ఆ అమౌంట్‌ను ఉపయోగించుకోవచ్చు.

CHAIRMAN: They are not going to have a House Committee.

మ. 1.10

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ప్రభుత్వమేమో, వారు డబ్బు ఇస్తామన్నా, మేము వాడుకోడానికి సిద్ధంగా లేమని, పాల సేకరణ లేదని, దీన్ని ఆల్‌రెడి మూసేశామని, తెరిపించడానికి ప్రయత్నం చేయమని, హెరిటేజ్ కంపెనీ బాగుపడాలంటే, ఇది మూత పడక తప్పదనే విధంగా ఆలోచన చేస్తోందే తప్ప వేరే కాదు. చివరగా ఊపిరి పోయడానికి ఏదైనా అవకాశం ఉందేమో అని చూడడానికి మేము ప్రయత్నిస్తున్నాము. హెరెటేజ్ కంపెనీని ముందుకు తీసుకువెళ్లడానికి, దీన్ని కృంగి, కృశించి, నశింపజేశారని అనడంలో అనుమానం లేదు. ఇంకేమైన బాగుచేసే అవకాశం ఉంటుందేమోనని, రూ.16 కోట్లను ఉచితముగా కేంద్ర ప్రభుత్వం ఇస్తామంటున్నారు. ఈ సొమ్ముని తీసుకువచ్చి, ఆ డెయిరీని నిలబెట్టడానికి ఒక హౌజ్ కమిటి వేయండి.

Chairman: No allegations. No allegations.

(INTERRUPTIONS)

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- అధ్యక్షా, రూల్ 74 క్రింద క్లియర్‌గా ఉంది. ""No member shall be allowed to make a speech while calling the attention of the Minister". మూడు గంటలపాటు చర్చ జరిగింది. ప్రభుత్వం పూర్తి వివరాలు చెప్పినా, అపోజిషన్ లీడరు ఆగరు అడిగిందే, అడుగుతున్నారు. సభని తప్పుద్రోవ పట్టిస్తున్నారు. ఈ రోజు 4 కోట్ల25 లక్షల రూపాయలు ఇచ్చిందని చెపుతున్నా, కేంద్ర ప్రభుత్వ నిధులు ఎందుకు వాడుకోలేదని అంటున్నారు. వారు చేసిన అలిగేషన్‌లో ముఖ్యమంత్రి గారి భార్య ఉంది. కాబట్టే ఈ కో-ఆపరేటీవ్ డెయిరీని మూసేయడానికి ప్రయత్నం చేస్తున్నారని చెపుతున్నారు. ఇది వాస్తవం కాదు. కేంద్రంలో, రాష్ట్రములో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పర్మిషన్ ఇచ్చారు. వారు ఎఫీషియెన్సీని ప్రూవ్ చేసుకొని, రైతులకు సేవ చేస్తున్నారు. నేడు ఇంప్రూవ్ చేశారు. అంతమాత్రముచేత, ఇది కేవలం,

అవినీతి అని అంటకట్టడం సరి కాదు. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు రూ.16 కోట్లను జేబుల్లో పెట్టుకొన్నారన్న విధంగా మాట్లాడుతున్నారు. పబ్లిక్ ఎంట్రప్రైజెస్‌ని క్లోజ్ చేశారని చెపుతున్నారు. రాజశేఖరరెడ్డి గారి మాదిరిగా మైనింగ్ కార్పోరేషన్ యొక్క మాన్యుమెంట్‌ని కొల్ల గొట్టలేదు. బెరైటీస్‌ని కొల్లగొట్టలేదు. ప్రభుత్వ ధనాన్ని, ఆస్థులను దోచుకోలేదు. ప్రయివేటు రంగంలో అఫీషియల్‌గా పర్మిషన్ తీసుకొని.......

( మైక్ కనెక్షన్ తొలగించబడింది.)

CHAIRMAN: Please cooperate with the Chair. I will expunge your comments.

( అంతరాయం )

శ్రీ ఎస్. చంద్రమోహన్ రెడ్డి :- అధ్యక్షా, అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారు. వారేమైనా అంటే మేము ఓర్చుకోవాలా? మేము తిరిగి సమాధానము చెపితే ఘోరంగా ప్రవర్తిస్తున్నారు. రాజశేఖరరెడ్డి గారు అనవసరమైన అవినీతి ఆరోపణలు చేశారు.

( మైక్ కనెక్షన్ తొలగించబడింది.)

( అంతరాయం )

ఛైర్మన్ :- ఆనిమల్ హస్బెండరీ మినిస్టర్ గారు మీరు ఏమైనా సమాధానం చెపుతారా? ఒకరికొకరు తిట్టుకొంటుంటే ఇక్కడ నేమ చూస్తూ ఊరుకోనా? What is this ?

( అంతరాయం )

( కాంగ్రెస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు )

( అంతరాయం )

శ్రీ నిమ్మల కిష్టప్ప :- అధ్యక్షా, ఎ.డి.డి.బి. వారు బాలాజీ డెయిరీని చిత్తూరు జిల్లాలో మెయింటేన్ చేయడం జరుగుతోంది. అక్కడకి కేవలం 9వేల లీటర్లు మాత్రమే వస్తోంది. నేడు చిత్తూరు డెయిరీ ఆరు వేల లీటర్లను మాత్రమే ప్రొక్యూర్ చేయడం జరుగుతోంది. మనకున్న కెపాసిటీకి అది సరిపోవడం లేదు. మన టోటల్ కెపాసిటీకి సరిపడ పాలు లేనప్పుడు, అదనముగా డబ్బు తెచ్చుకోవాలి.

( అంతరాయం )

ఛైర్మన్ :- దయచేసి కూర్చోండి. నేను ఎక్స్‌పంజ్ చేస్తాను.

( అంతరాయం )

శ్రీ ఎ.రామనారాయణరెడ్డి :- మీరు ఎక్స్ పంజ్ చేయాలి. మంత్రి గారు (శ్రీ ఎస్.చంద్రమోహనరెడ్డి )అపాలజీ చెప్పాలి. ఆనిమనల్ హస్బెండరీ మంత్రి గారు సమాధానం చెప్పాలి.

ఛైర్మన్ :- దయచేసి కూర్చొండి. నేను ఎక్స్‌పంజ్ చేస్తాను. ఆయన చేసిన అలిగేషన్స్ అన్ని తీసివేస్తాను. దయచేసి కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు(కడియం) :- సంబంధిత మంత్రి గారు అంత అసమర్ధుడా, ఆయన సమాధానం చెప్పలేడా? మొత్తం మంత్రి వర్గమంతా మాట్లాడాలా.

ఛైర్మన్:- నా మాట వినండి. దయచేసి అందరూ కూర్చోండి. He is also a Member of the Cabinet and Cabinet holds collective responsibility. Therefore, he can participate in the debate.

శ్రీ ఆనం రామనారాయణరెడ్డి (రాపూరు):- సంబంధిత జిల్లా వారు మాట్లాడతానంటే మీరు అవకాశం ఇవ్వలేదు. వారందరికి మాట్లాడడానికి ఎట్లా అవకాశం ఇస్తున్నారు. అలిగేషన్స్ చేయడానికి మంత్రి గార్కి అవకాశం ఇస్తారా?

( అంతరాయం )

ఛైర్మన్ :- రాజశేఖరరెడ్డి గార్కి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. నా మాట వినిపించుకోండి. అపోజిషన్ లీడర్ గార్కి మాట్లాడడానికి అవకాశం ఇచ్చాను. ఆయన మాట్లాడారు. ఆయన '' జేబూలు నిపుకొన్నారని '' అలిగేషన్ చేశారు. అప్పుడు విద్యాధరరావు గారు లేచి దానికి సమాధానం చెప్పారు. తరువాత హౌస్ కమిటి వేస్తారా అని ఆయన (వై.ఎస్. రాజశేఖరరెడ్డి) అడిగారు. మంత్రి గార్ని సమాధానం చెప్పమని నేను అడుగుతున్నాను.

( అంతరాయం )

**మ. 1.20**

( స్పీకర్ పోడియంలోకి వెళ్లిన కాంగ్రెసు పార్టీకి చెందిన సభ్యులు'' పిఎమ్‌ఇ పై లోనును అమ్ముకున్న మంత్రి డౌన్‌డౌన్ '', '' పేదపిల్లల క్రికెట్ కిట్స్‌ను అమ్ముకున్న మంత్రి డౌన్ డౌన్ '', ''కార్గిల్ వార్ మీకుకలసి వచ్చింది. మీ ప్రభుత్వం ఇంకో ఆరు నెలలు మాత్రమే '' అని నినాదాలు చేశారు.)

**CHAIRMAN : The Discussion on Chittoor Milk Dairy has been closed. The allegations and counter allegations in this discussion are expunged from the record.**

Now, the House is adjourned to meet again at 8-30 AM tomorrow.

( The House then adjourned at 1-23 PM to meet again at 8-30 AM on Friday, the 22nd of March 2002 )